FOR ADS.......
ఆకాంక్ష
CONTACT : 8333818121

TGTEL/25/A1964
తొలి ఆకాంక్ష
తెలుగు సంచలన దిన పత్రిక

విలేకరులు కావలెను
ప్రజా సమస్యల పరిష్కార మార్గాలనే లక్ష్యంగా ఉన్నత ఆశయంతో ముందుకు పోతున్న తొలి ఆకాంక్ష దినపత్రికలో
భువనగిరి, జయశంకర్ భూపాలపల్లి, పెద్దపల్లి, జగిత్యాల, జనగాం, మహబూబ్ నగర్, నల్గొండ, ఖమ్మం, ఆదిలాబాద్, కామారెడ్డి, యాదాద్రి మేడ్చల్ మల్కాజిగిరి, వరంగల్, జోగులాంబ గద్వాల్ , సూర్యాపేట,
జిల్లా కేంద్రాలకు స్టాఫ్ రిపోర్టర్స్‌తో పాటు ...
అన్ని జిల్లాలోని నియోజక వర్గ కేంద్రాలకు విలేకరులు కావలెను ..
సంప్రదించండి...
8333818121
ఎడిటర్ పెనగొండ సతీష్
తొలి ఆకాంక్ష

ప్రచురణ : తెలంగాణ సంపుటి : 01 సంచిక :135 ఎడిటర్ : పెనగొండ సతీష్ పేజీలు : 08, వెల. 5రూ/ గురువారం- 15 -జనవరి - 2025

### అంతర్జాతీయ పండుగగా

# 'పొంగల్' పండుగ

- ప్రధానమంత్రి నరేంద్రమోదీ
- తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో నేనూ ఒకడిని
- తమిళనాడు సాంస్కృతిక వారసత్వాన్ని ప్రశంసించిన మోదీ
- తమిళ సంస్కృతి యావత్ దేశ ఉమ్మడి సంస్కృతి
- సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన మోదీ
- కేంద్ర మంత్రి నివాసంలో పొంగల్ వండిన ప్రధాని నరేంద్ర మోదీ



ఢిల్లీ : ఇప్పుడు 'పొంగల్' అంతర్జాతీయ పండుగగా మారిందని ప్రధానమంత్రి నరేంద్రమోదీ అన్నారు. తమిళులతో పాటు యావత్ ప్రపంచంలో తమిళ సంస్కృతిని ప్రేమించే వారు ఆనందోత్సాహాలతో పొంగల్ వేడుకను జరుపుకుంటారని ఆయన పేర్కొన్నారు. తమిళ సంస్కృతిని ప్రేమించే వారిలో తాను కూడా ఒకడినని మోదీ తెలిపారు. అందరితో కలిసి పొంగల్ వేడుకలలో భాగం కావడాన్ని తాను ప్రత్యేక గౌరవంగా భావిస్తున్నానని చెప్పారు. బుధవారం దేశ రాజధాని దిల్లీలో కేంద్ర మంత్రి ఎల్ మురుగన్ నివాసంలో జరిగిన పొంగల్ వేడుకల్లో ప్రధాని ప్రసంగించారు. ఈ కార్యక్రమంలో పలువురు కేంద్ర మంత్రులు, బ్యూరోక్రాట్లు, పలువురు ప్రముఖులు పాల్గొన్నారు.పొంగల్ పండుగ మన జీవితానికి ఆనందకర అనుభవాన్ని ప్రసాదిస్తుందని మోదీ అన్నారు. అన్నదాతల శ్రమను గుర్తిస్తూ, ప్రకృతి మాతకు, పుడమి తల్లికి, సూర్య భగవానుడికి కృతజ్ఞతలు తెలుపుకునే అపురూప సందర్భం పొంగల్ అని ఆయన కొనియాడారు. ప్రకృతి, కుటుంబం, సమాజం మధ్య సమతూకాన్ని పాటించే బాటను ఈ పండుగ చూపిస్తుందన్నారు. - మిగతా 2 లో

### తక్షణమే

# ఇరాన్‌ను వీడండి




- భారతీయులకు రాయబార కార్యాలయం కీలక సూచనలు
- ఇరాన్‌లో తీవ్ర ఉద్రిక్తంగా మారిన పరిస్థితులు
- కీలక ఆదేశాలు జారీ చేసిన భారత రాయబార కార్యాలయం
- అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచన
- తదుపరి నోటీసు వచ్చే వరకు ఆ దేశానికి ప్రయాణం చేయవద్దని భారత విదేశాంగ శాఖ కూడా సూచన
- విదేశాంగ శాఖ ఇంతకుముందు కూడా ఇలాంటి నోటీసు జారీ




రైలుపై భారీ క్రేన్ పడి

# 22 మంది మృతి

మరో 30 మందికి గాయాలు
థాయ్‌లాండ్‌లో కదులుతున్న రైలుపై
క్రేన్ జారిపడి పెను ప్రమాదం
భారీ క్రేన్ మీద పడటంతో
పట్టాలు తప్పిన ప్యాసింజర్
ప్రమాదం జరిగిన వెంటనే రైలులో
చెలరేగిన మంటలు
ప్రమాద సమయంలో రైలులో
195 మంది ప్రయాణికులు




ములుగు జిల్లాను తొలగిస్తారనే

## ప్రచారాన్ని విశ్వసించవద్దు

ములుగు జిల్లాను
తొలగిస్తున్నారని ప్రచారం
స్పందించిన మంత్రి సీతక్క
ములుగు జిల్లాను తొలగిస్తారనే
ప్రచారాన్ని విశ్వసించవద్దన్న మంత్రి
పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా
జిల్లాపై తప్పుడు ప్రచారాలు
జరుగుతున్నాయని విమర్శ
జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన
అవసరం లేదని స్పష్టీకరణ

### కేసీఆర్‌ను విమర్శించడానికి

# మేం అవసరం లేదు.. ఆమె చాలు

- కేసీఆర్‌ను విమర్శించడానికి కల్వకుంట్ల కవిత సరిపోతాంతన్న మంత్రి కోమటిరెడ్డి
- రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి
- పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పులమయం చేశారని ఆరోపణ
- కేసీఆర్ చేసిన అప్పులను తీరుస్తున్నామన్న మంత్రి
- మున్సిపల్ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని విజ్ఞప్తి
- కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోంది
- అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరిక



హైదరాబాద్ : బీఆర్ఎస్ పార్టీని, ఆ పార్టీ అధినేత కేసీఆర్‌ను విమర్శించేందుకు తాము అవసరం లేదని, ఆయన కుమార్తె, తెలంగాణ జాగృతి అధ్యక్షురాలు కల్వకుంట్ల కవిత సరిపోతారని రాష్ట్ర మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి అన్నారు. బీఆర్ఎస్ పదేళ్లు అధికారంలో ఉండి రాష్ట్రాన్ని అప్పుల ఊబిలోకి నెట్టిందని ఆరోపించారు. మహబూబ్ నగర్ జిల్లాలోని దేవరకద్ర నియోజకవర్గంలో పలు అభివృద్ధి కార్యక్రమాలలో ఆయన పాల్గొన్నారు. ఈ సందర్భంగా మంత్రి మాట్లాడుతూ, కేసీఆర్ రూ.7 లక్షల కోట్ల అప్పులు చేస్తే, వాటిని తమ ప్రభుత్వం తీర్చే ప్రయత్నం చేస్తోందని అన్నారు.అప్పులు తీరుస్తూనే రాష్ట్ర అభివృద్ధి కోసం తమ ప్రభుత్వం నిరంతరం కృషి చేస్తోందని స్పష్టం చేశారు. కేసీఆర్ వల్ల పాలమూరుకు తీవ్ర అన్యాయం జరిగిందని ఆరోపించారు. పాలమూరు-రంగారెడ్డి ప్రాజెక్టుకు రూ.80 వేల కోట్ల రూపాయలు ఖర్చు చేయాల్సి ఉండగా, - మిగతా 2 లో

### ఇంత

# దౌర్జన్యం అవసరమా?



- నోటీసులు ఇస్తే సరిపోతుంది కదా
- బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్
- తెలంగాణలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు కిడ్నాప్ చేశారన్న కేటీఆర్
- రాజ్యాంగ హక్కులను రేవంత్ సర్కార్ కాలరాస్తోందని తీవ్ర ఆరోపణ
- ఇదేనా మీ 'మొహబ్బత్ కీ దుకాన్' అంటూ రాహుల్ గాంధీకి ప్రశ్న
- మీడియాపై దాడులు రేవంత్ పాలనకు నిదర్శనమని విమర్శ
- బెయిల్ వచ్చే సెక్షన్లకే ఇంత దౌర్జన్యమా అని నిలదీత

హైదరాబాద్ : తెలంగాణలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ తీవ్రస్థాయిలో విరుచుకుపడ్డారు. రాష్ట్రంలో ముగ్గురు జర్నలిస్టులను పోలీసులు - మిగతా 2 లో






## మంత్రి లోకేశ్
## 81వ రోజు ప్రజాదర్బార్




- పెద్దఎత్తున తరలివచ్చి వినతులు సమర్పించిన ప్రజలు
- అందిన వినతులను పరిశీలించి, పరిష్కారానికి కృషి చేస్తానని హామీ
- భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, టీటీడీ విధానాలపై పలు విజ్ఞప్తులు
- ప్రతి ఒక్కరినీ పలకరించి, సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపిన లోకేశ్

# సంపాదకీయం

## మమత వీరంగం

పశ్చిమబెంగాల్ ముఖ్యమంత్రి మమతా బెనర్జీ, ఆ రాష్ట్ర పోలీసు ఉన్నతాధికారులు చౌర్యానికి పాల్పడ్డారని, వారి దుశ్చర్యలకు సీబీఐ విచారణతో అడ్డుకట్టవేయాలని ఎన్‌ఫోర్స్‌మెంట్ డైరక్టరేట్ (ఈడీ) సోమవారం సుప్రీంకోర్టును అభ్యర్థించింది. ఐప్యాక్ సంస్థ డైరెక్టర్ ప్రతీక్ జైన్ నివాసం మీద ఈడీ దాడి చేయగానే, మమత పరుగుపరుగున వచ్చి, కొన్ని ఫైళ్ళను లాక్కుపోయిన పరిణామాల మీద సీబీఐ విచారణ జరపాలని న్యాయస్థానాలను ఈడీ డిమాండ్ చేస్తోంది. కోల్‌కతా హైకోర్టులో శుక్రవారం ఈడీ పిటిషన్ విచారణకు రాకుండా తృణమూల్ పార్టీ కోర్టులో తీవ్ర గందరగోళం సృష్టించి కుట్రచేసిందని కూడా సుప్రీంకోర్టుకు ఆ సంస్థ ఫిర్యాదుచేసింది. ఉద్రిక్తత, గందరగోళం మధ్యన పిటిషన్ల విచారణ సాధ్యం కాని స్థితిలో కోల్‌కతా హైకోర్టు దానిని 14వ తేదీకి వాయిదావేయడంతో సుప్రీంకోర్టును ఈడీ శరణుజొచ్చింది. వద్దువద్దని వారించినా, మా పనిలో జోక్యం మీకు తగదనీ, అది తప్పనీ హితవుచెప్పినా ప్రతీక్‌జైన్ ఇంట్లోకి మమత చొరబడ్డారని, తమ బృందానికి నాయకత్వం వహిస్తున్న అసిస్టెంట్ డైరెక్టర్ స్థాయి అధికారినుంచి కొన్ని ఎలక్ట్రానిక్ పరికరాలు, కీలక డాక్యుమెంట్లు ఆమె లాక్కుపోయారని ఈడీ ఆరోపణ. తాము సోదాలు జరిపిన ప్రాంగణం నుంచి ఆమె ఎత్తుకెళ్ళిన అన్ని రికార్డులను, ఆధారాలను వెంటనే సీజ్ చేయించి, ఫోరెన్సిక్ ప్రిజర్వేషన్‌కు ఆదేశించాలని సుప్రీంకోర్టును ఈడీ కోరింది.ఎన్నికలు దగ్గరపడుతున్న పశ్చిమబెంగాల్‌లో రాబోయేరోజుల్లో ఇటువంటి దృశ్యాలు, ఇంతకంటే నాటుగా ఉండబోయేవి కూడా అనేకం చూడబోతున్నాం. బొగ్గుకుంభకోణంలో మనీలాండరింగ్ కేసుమరింత లోతైన దర్యాప్తు పేరిట పశ్చిమబెంగాల్లో, అదీ తన పార్టీ రాజకీయవ్యూహాలను తయారుచేసే కన్సెల్టెన్సీలో ఈడీ కాలూనితే వీధిపోరాటాలకు మారుపేరైన మమత వీరంగం వేయకుండా ఉంటారా? పార్టీ కార్యకర్తలను, పోలీసు బలగాలను వెంటబెట్టుకొనిపోయి సోదాలు జరుగుతున్న ప్రదేశంలోకి స్వయంగా చొరబడి ఈడీ అధికారుల నుంచి ఫైళ్ళు లాక్కోవడం ఆమెకు తప్పు అనిపించలేదు. తృణమూల్ రాజకీయ భవిష్యత్తును నిర్ణయించే సమాచారాన్నీ, రేపటి ఎన్నికల వ్యూహాలూ విజయ రహస్యాలనూ ఎత్తుకుపోవడమే ఈ దాడి అసలు లక్ష్యం కనుక, ఆ పార్టీ అధినేతగా ఈడీ దొంగిలించిన సమాచారాన్ని రక్షించుకోవడం, తిరిగి స్వాధీనం చేసుకోవడం తప్పెలా అవుతుందని ఆమె ప్రశ్న. పోరు నష్టం కాదు, రాజకీయంగా లాభమేనన్న ఆమె నమ్మకానికి నిదర్శనం.శారదా చిట్‌ఫండ్స్ కుంభకోణాన్ని దర్యాప్తు చేసిన ఒక ఉన్నతస్థాయి పోలీసు అధికారిని కాపాడుకోవడం కోసం 2019లో మమత ఏకంగా రోడ్డుమీద నిరసనకు కూర్చున్న దృశ్యాలు ఇప్పుడు చాలామందికి గుర్తుకొస్తున్నాయి. కోల్‌కతా పోలీసు చీఫ్ రాజీవ్‌కుమార్‌ను అరెస్టు చేయడానికి నలభైమంది సీబీఐ అధికారులు వస్తే, స్థానిక సీబీఐ కార్యాలయాన్ని రాష్ట్ర పోలీసులు చుట్టుముట్టి సోదాలు చేయడం, ప్రతిగా కేంద్ర బలగాలు అక్కడకు చేరుకోవడం వంటి దృశ్యాలు అంతవరకూ ఎవరూ చూడనివి, ఊహకు సైతం అందనివి. కోర్టు ఆదేశాలు లేకున్నా సీబీఐని మోదీ ప్రయోగించడం సరైనదే అయితే, వాటి నుంచి తాము లబ్ధిపొందడం ముఖ్యమైపోవడంతో ఇటువంటి దృశ్యాలు చూడవలసి వస్తున్నది.అనేక ఏళ్ళనాటి ఈ కేసులో సరిగ్గా ఎన్నికల ముందు కేంద్రం దాడులు, అరెస్టులకు ఉపక్రమించడం తప్పుడు సందేశాన్ని ఇస్తుంది. పదిహేనేళ్ళుగా అధికారం కోసం అర్రులు చాస్తూ, ఒక్కోమెట్టూ ఎక్కుతూ వచ్చిన బీజేపీ ఈమారు రాష్ట్రాన్ని గెలిచితీరాలన్న పట్టుదలతో పోరాడుతోంది. సదరు కన్సల్టెన్సీ సంస్థ నుంచి తృణమూల్ ఎన్నికల వ్యూహాలను తాము తస్కరించలేదన్న ఈడీ వాదన నిజమే అనుకున్నా, సోదాలు జరపడానికి అది ఎంచుకున్న సమయం వల్ల సామాన్యుడికి నమ్మకం కలగదు. ఇక, ఈ తరహా కేసులేవీ తీర్పులవరకూ, శిక్షలవరకూ రాకుండా కేవలం రాజకీయానికి ఉపకరించడమే చూస్తున్నాం. రాజకీయవైరాల మధ్య దేశ అత్యున్నత దర్యాప్తు సంస్థలకూ, రాష్ట్ర పోలీసు యంత్రాంగాలకూ మధ్య ఘర్షణలు రేగడం సముచితం కాదు.

# సాంకేతికత కొత్త పుంతలు తొక్కుతున్న వేళ గ్రంథాలయాలకు కొత్త రూపు



**మొదటిపేజీ తరువాయి** - యువత ఉద్యోగాలు సాధించేలా మంత్రి లోకేష్ ప్రత్యేక దృష్టి సారించారు. విద్యార్థులు, యువత కోసం స్థానిక గ్రంథాలయానికి ఆధునిక హంగులు కల్పించారు. మారుతున్న అవసరాలకు తగ్గట్లుగా సంప్రదాయ లైబ్రరీ భవనాన్ని పూర్తిగా రీమోడలింగ్ చేసి, డిజిటల్ నాలెడ్జ్ కేంద్రంగా లైబ్రరీని మార్చారు. ఇటీవలే లోకేష్ మంగళగిరిలో ఈ లైబ్రరీని ప్రారంభించారు. కేవలం గ్రంథాలయమే కాకుండా వ్యక్తిత్వ వికాసం, కెరీర్ నిర్మాణం, ఉద్యోగ పరీక్షలకు సిద్ధం చేసేలా ఈ లైబ్రరీని తీర్చిదిద్దారు. విద్యార్థులు, ఉద్యోగార్థుల కోసం మొదటి అంతస్తులో హాల్‌తో పాటు రీడింగ్ రూమ్స్ ఏర్పాటు చేశారు. పోటీ పరీక్షల పుస్తకాల విభాగంలో బ్యాంకింగ్, రైల్వేతో పాటు ఇతర ప్రభుత్వ ఉద్యోగాల పరీక్షలకు సంబంధించిన సమాచారం, మెటీరియల్‌ను, పుస్తకాలను అందుబాటులోకి తీసుకొచ్చారు. ఇక్కడే డిజిటల్ లైబ్రరీని కూడా అందుబాటులోకి తెచ్చారు. లైబ్రరీలో కిడ్స్ లెర్నింగ్ విభాగం : అన్ని వయసుల వారికి అనువైన విధంగా లైబ్రరీలో సీటింగ్ ఏర్పాటు చేశారు. తెలుగు, ఇంగ్లీష్ పత్రికలతో పాటు జాతీయ పత్రికలు కూడా ఈ లైబ్రరీలో అందుబాటులో ఉంచారు. పిల్లల కోసం ప్రత్యేకంగా లైబ్రరీలో కిడ్స్ లెర్నింగ్ విభాగం ఏర్పాటు చేశారు. చిన్న వయసులోనే చదువు మీద ఆసక్తి పెంచటంతో పాటు మొబైల్స్ నుంచి దారి మళ్లించి ఆటల ద్వారా మేధస్సు వికాసం పెంచేలా ఈ లైబ్రరీని తీర్చిదిద్దారు. లైబ్రరీలో కల్పించిన సౌకర్యాలపై యువత, విద్యార్థులు, ఉద్యోగార్థుల సంతోషం వ్యక్తం చేస్తోంది. ప్రశాంత వాతావరణం ఉండేలా సౌండ్ ప్రూఫ్ వ్యవస్థను ఏర్పాటు చేశారు. అంతేకాకుండా ఎక్కువసేపు చదవుకోవటానికి అనుకూలంగా లైటింగ్, గాలి సరిగా ప్రసరించేలా డిజిటల్ లైబ్రరీలో చర్యలు చేపట్టారు. లైబ్రరీకి వచ్చే వారికి తాగునీటి కోసం ప్రత్యేక ప్లాంట్‌ను కూడా ఏర్పాటు చేశారు.

**మీకు తెలుసా? :**

పుస్తకాలు చదివితే జ్ఞానంతో పాటు అదనంగా మరెన్నో లాభాలున్నాయంటున్నాయి పలు అధ్యయనాలు.

మనకి ఇష్టమైన రంగానికి సంబంధించిన పుస్తకాలను రోజుకు ఓ గంటపాటు చదివితే ఐదేళ్లలో ఆ రంగంలో అంతర్జాతీయస్థాయి నైపుణ్యాన్ని అందిపుచ్చుకోవచ్చట.

సగటు పాఠకుడు ఏడాదికి సుమారు 33 పుస్తకాలు చదవగలడనీ, కాస్త వేగంగా చదివేవారు 55 వరకు చదువుతారనీ గణాంకాలు చెబుతున్నాయి.

మిస్టరీ, చరిత్ర, జీవితచరిత్రలు ఎక్కువగా చదువుతున్నారు. పాపులర్ సైన్స్, సైన్స్ ఫిక్షన్ చదివేవాళ్లు తక్కువే.

ప్రస్తుతం పురుషులకన్నా మహిళలే ఎక్కువ చదువుతున్నారు.

ప్రపంచంలో ఉన్న సంపన్నులు రోజూ అరగంటైనా వ్యక్తిగత అభివృద్ధికి సంబంధించిన పుస్తకాలు చదువుతారట.

చిన్న పిల్లలచేత కథల పుస్తకాల్లాంటివి రోజూ కనీసం ఆరు నిమిషాలు చదివిస్తే చాలట, అది వాళ్ల జీవితంమీద గొప్ప ప్రభావాన్ని చూపుతుందట.

ఒత్తిడిని జయించడంలో పుస్తక పఠనం సంగీతంకన్నా 70శాతం ఎక్కువగా, వీడియో గేమ్స్ కన్నా ఆరు రెట్లు, టీకన్నా రెండింతలు బాగా పనిచేస్తుందట. ఆరునిమిషాల పాటు ఒక మంచి పుస్తకం చదివితే

# మంత్రి లోకేశ్ 81వ రోజు ప్రజాదర్బార్

**మొదటిపేజీ తరువాయి** - రాష్ట్ర ఐటీ, విద్య, మానవ వనరుల శాఖ మంత్రి నారా లోకేశ్ నిర్వహిస్తున్న ప్రజాదర్బార్ కార్యక్రమం 81వ రోజుకు చేరుకుంది. తిరుపతి జిల్లా చంద్రగిరి మండలం నారావారిపల్లెలోని తన నివాసంలో భోగి పండుగ రోజున (బుధవారం) ఆయన ప్రజాదర్బార్ నిర్వహించారు. పండుగ పూట ముఖ్యమంత్రి చంద్రబాబు, మంత్రి లోకేశ్ ను కలిసేందుకు చుట్టుపక్కల గ్రామాల నుంచి ప్రజలు, తెలుగుదేశం పార్టీ కార్యకర్తలు భారీ సంఖ్యలో తరలివచ్చారు. ఈ సందర్భంగా ప్రతి ఒక్కరినీ ఆప్యాయంగా పలకరించిన లోకేశ్, వారికి సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం ప్రజల నుంచి వినతులు స్వీకరించి వారి సమస్యలను సావధానంగా విన్నారు. ప్రజాదర్బార్‌లో ప్రధానంగా భూ వివాదాలు, ఉద్యోగ సమస్యలు, స్థానిక అవసరాలపై వినతులు వెల్లువెత్తాయి. అన్నమయ్య జిల్లా మదనపల్లి మండలం బసినికొండ గ్రామానికి చెందిన పత్తి శివకుమార్, తమకు వారసత్వంగా సంక్రమించిన 1.83 ఎకరాల భూమిని కొందరు అక్రమంగా కబ్జా చేశారని మంత్రి దృష్టికి తీసుకెళ్లారు. దీనిపై విచారణ జరిపి న్యాయం చేయాలని కోరారు. అలాగే, రామసముద్రం మండలం బలిజపల్లికి చెందిన కె. పార్వతి, తమ రెండెకరాల భూమిని ఆన్‌లైన్‌లో నమోదు చేసి హక్కులు కల్పించాలని విజ్ఞప్తి చేశారు.మరోవైపు, తిరుమల తిరుపతి దేవస్థానం (టీటీడీ)కు సంబంధించిన పలు అంశాలపై కూడా మంత్రికి విజ్ఞప్తులు అందాయి. తిరుమలలో అంగప్రదక్షిణ కోసం ప్రస్తుతం ఉన్న ఆన్‌లైన్ విధానాన్ని రద్దు చేసి, భక్తుల సౌలభ్యం కోసం గతంలో మాదిరిగా ఆఫ్‌లైన్ టోకెన్లు జారీ చేయాలని 'తిరుమలలో అంగప్రదక్షిణ భక్తబృందం' ప్రతినిధులు కోరారు. అదేవిధంగా, టీటీడీలో సొసైటీ విధానంలో పనిచేస్తున్న డేటా ఎంట్రీ ఆపరేటర్లకు ఇతర ఉద్యోగులతో సమానంగా వైద్య సదుపాయం, శ్రీవారి దర్శనం కల్పించాలని సిబ్బంది విన్నవించుకున్నారు. గత వైసీపీ ప్రభుత్వ హయాంలో ఉద్యోగాలు కోల్పోయిన వారు సైతం తమ గోడును మంత్రి లోకేశ్ ముందు వెళ్లబోసుకున్నారు. డైరెక్టరేట్ ఆఫ్ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ విభాగంలో తొలగించిన 160 మంది కాంట్రాక్ట్, పార్ట్‌టైమ్ సూపర్‌వైజర్లకు తిరిగి ఉద్యోగావకాశం కల్పించాలని ఏపీ ఎకనామిక్స్ అండ్ స్టాటిస్టిక్స్ కాంట్రాక్ట్ సూపర్‌వైజర్స్ అసోసియేషన్ ప్రతినిధులు



కోరారు.తిరుపతి పరిసర ప్రాంతాల్లో చిరు వ్యాపారాలు చేసుకుంటున్న 150 ఎస్టీ ఎరుకల కుటుంబాలకు ఒకేచోట ఇళ్ల స్థలాలు కేటాయించాలని శ్రీ వేంకటేశ్వర ఎస్టీ ఎరుకల సంఘం విజ్ఞప్తి చేసింది. చిత్తూరు జిల్లా నింద్ర మండలం కచ్చరావేడు గ్రామంలో దళితులకు ఇళ్ల స్థలాలు మంజూరు చేయడంతో పాటు, డ్రైనేజీ వ్యవస్థను మెరుగుపరచాలని స్థానికులు కోరారు.అందిన ప్రతి వినతిని ఓపికగా

# తక్షణమే ఇరాన్‌ను వీడండి

**మొదటిపేజీ తరువాయి** - ఇరాన్‌లో పరిస్థితులు ఉద్రిక్తంగా మారాయి. గత కొన్ని రోజులుగా కొనసాగుతోన్న ఆందోళనల కారణంగా అక్కడ మారణహోమం చోటు చేసుకున్నట్లు తెలుస్తోంది. వేలాది మంది మృతి చెందగా, అందులో ఆందోళనకారులు 1,850 మంది, భద్రతా దళాల సిబ్బంది 135 మంది ఉన్నారు. ఆందోళనలతో సంబంధం లేని వారు కూడా పదుల సంఖ్యలో మరణించారు. ఆ దేశంలో ఎస్ఎంఎస్‌లు, ఇంటర్నెట్ సేవలు నిలిచిపోయాయి.ఇరాన్‌లో ఆందోళనలు తీవ్ర హింసాత్మకంగా మారుతున్న నేపథ్యంలో ఆ దేశంలో నివసిస్తున్న భారతీయులను అక్కడి భారత రాయబార కార్యాలయం అప్రమత్తం చేసింది. అందుబాటులో ఉన్న రవాణా మార్గాల ద్వారా ఇరాన్‌ను వీడాలని సూచించింది. "ఇరాన్‌లోని భారత పౌరులు (విద్యార్థులు, పర్యాటకులు, వ్యాపారవేత్తలు) అందుబాటులో ఉన్న విమానాల ద్వారా వీలైనంత త్వరగా దేశం విడిచి వెళ్లిపోవాలి" అని పేర్కొంది.తీవ్రమవుతున్న ప్రభుత్వ వ్యతిరేక ప్రదర్శనల కారణంగా టెహ్రాన్‌తో సహా ఇరాన్‌లోని పలు నగరాల్లో పరిస్థితి మరింత దిగజారిందని రాయబార కార్యాలయం హెచ్చరించింది. నిరసన ప్రదేశాలకు దూరంగా ఉండాలని, జాగ్రత్తగా ఉండాలని సూచించింది. రాయబార కార్యాలయ అధికారులతో సంప్రదించాలని భారతీయ పౌరులు, భారత సంతతికి చెందిన వ్యక్తులకు తెలిపింది.ఆకస్మిక తరలింపు లేదా అత్యవసర ప్రయాణానికి సిద్ధంగా ఉండాలని తెలిపింది. తక్షణ సహాయం కోసం రాయబార కార్యాలయం అత్యవసర సంప్రదింపు ఫోన్ నెంబర్లను, అధికారిక ఈ-మెయిల్ ఐడీని పంచుకుంది. హెల్ప్‌లైన్ నెంబర్లు 98-9128109115, 98-9128109109, 98-9128109102, 98-9932179359 కాగా, ఈ-మెయిల్ ఐడీ ఎశీఅర్.వప్త్రతీఖఅఏఎఘ.స్త్రశీజ.ఱఅ లను పంచుకుంది.తదుపరి నోటీసు వచ్చే వరకు ఆ దేశానికి ప్రయాణం చేయవద్దని భారత విదేశాంగ శాఖ కూడా సూచించింది. విదేశాంగ శాఖ ఇంతకుముందు కూడా ఇలాంటి నోటీసు జారీ చేసింది.

### కేసీఆర్‌ను విమర్శించడానికి
# మేం అవసరం లేదు.. ఆమె చాలు

**మొదటిపేజీ తరువాయి** - రూ.27 వేల కోట్లు మాత్రమే ఖర్చు చేస్తే 90 శాతం పనులు ఎలా పూర్తవుతాయో చెప్పాలని ఆయన ప్రశ్నించారు. అబద్ధాలు చెప్పి మోసాలు చేయాలని చూస్తే, ప్రజలు ఇచ్చిన తీర్పును గుర్తుంచుకోవాలని హెచ్చరించారు.ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఒక్కరోజు కూడా సెలవు తీసుకోకుండా రాష్ట్ర అభివృద్ధి కోసం పనిచేస్తున్నారని ఆయన ప్రశంసించారు. కేసీఆర్ మాత్రం ఏదో ఒకరోజు మాత్రమే పనుల కోసం సమయం కేటాయించారని విమర్శించారు. అందుకే అసెంబ్లీ, లోక్ సభ ఎన్నికల్లో ప్రజలు వారికి తగిన గుణపాఠం చెప్పారని వ్యాఖ్యానించారు. వివిధ పథకాల కోసం కాంగ్రెస్ ప్రభుత్వం వేల కోట్ల రూపాయలు ఖర్చు చేసిందని తెలిపారు.మరో ఇరవై రోజుల్లో మున్సిపల్ ఎన్నికలు జరగనున్నాయని, ఆ ఎన్నికల్లో ముఖ్యమంత్రి, మంత్రులు, ఎంపీలు, ఎమ్మెల్యేలు లేని పార్టీలకు ఓటు వేయడం వల్ల ఎలాంటి ఉపయోగం లేదని ఆయన అన్నారు. పని చేస్తున్న కాంగ్రెస్ పార్టీ అభ్యర్థులను గెలిపించాలని కోరారు. 40 శాతం సర్పంచ్ స్థానాలను గెలిచామని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ చెబుతున్నారని, పార్టీ గుర్తుతో జరిగే మున్సిపల్ ఎన్నికల్లో గెలవాలని ఆయన సవాల్ విసిరారు.ం

# ములుగు జిల్లాను తొలగిస్తారనే ప్రచారాన్ని విశ్వసించవద్దు

**మొదటిపేజీ తరువాయి** - ములుగు జిల్లాను తొలగిస్తున్నారంటూ జరుగుతోన్న ప్రచారంపై మంత్రి సీతక్క స్పందించారు. తెలంగాణలో ఇటీవల జిల్లాల పునర్వ్యవస్థీకరణ అంశం చర్చకు దారి తీసింది. వివిధ జిల్లాలు రద్దవుతున్నాయంటూ ఆయా జిల్లాల పేర్లు ప్రచారంలోకి వచ్చాయి. అయితే, ఈ ప్రచారాన్ని ఆయా జిల్లాలకు సంబంధించిన అధికార పార్టీ నాయకులు ఎప్పటికప్పుడు ఖండిస్తున్నారు. జనగామ జిల్లా రద్దవుతోందంటూ రెండు రోజుల క్రితం ప్రచారం జరగగా, ఎంపీ చామల కిరణ్ కుమార్ రెడ్డి ఖండించారు. తాజాగా ములుగు జిల్లాపై అలాంటి ప్రచారం సాగుతోంది.ములుగు జిల్లాను తొలగిస్తున్నారని జరుగుతోన్న ప్రచారాన్ని విశ్వసించవద్దని మంత్రి సీతక్క అన్నారు. పలు యూట్యూబ్ ఛానళ్ల ద్వారా జిల్లాపై తప్పుడు ప్రచారాలు జరుగుతున్నాయని ఆవేదన వ్యక్తం చేశారు. ప్రభుత్వంపై, కాంగ్రెస్ పార్టీపై బురద జల్లేందుకే ఈ విధంగా ప్రచారాలు చేస్తున్నారని ఆగ్రహం వ్యక్తం చేశారు. జిల్లా ప్రజలు ఆందోళన చెందాల్సిన అవసరం లేదని స్పష్టం చేశారు.గత బీఆర్ఎస్ ప్రభుత్వం హయాంలో జిల్లాల పునర్విభజన శాస్త్రీయంగా జరగలేదని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారని గుర్తు చేశారు. అందుకే మరోసారి జిల్లాల పునర్విభజన గురించి ముఖ్యమంత్రి మాట్లాడారని తెలిపారు. ములుగు జిల్లా అభివృద్ధిపై ఎలాంటి అనుమానాలు అవసరం లేదని ఆమె తెలిపారు. ఎందరో పోరాటాలు, త్యాగాల వల్ల ములుగు జిల్లా ఏర్పడిందని అన్నారు.

# ఇంత దౌర్జన్యం అవసరమా?

**మొదటిపేజీ తరువాయి** - అపహరించారని ఆరోపిస్తూ, ముఖ్యమంత్రి రేవంత్ పాలనలో మీడియాపై దమనకాండ కొనసాగుతోందని ధ్వజమెత్తారు. ఈ వ్యవహారంపై కాంగ్రెస్ అగ్రనేత రాహుల్ గాంధీని ఉద్దేశించి ఆయన ఘాటుగా స్పందించారు."రాహుల్ గాంధీ గారూ.. మీరు నడుపుతున్న 'మొహబ్బత్ కీ దుకాన్' తెలంగాణ శాఖ, పౌరుల రాజ్యాంగ హక్కులను ఎలా కాలరాస్తోందో గమనిస్తు న్నారని ఆశిస్తున్నా" అని కేటీఆర్ ఎక్స్ వేదికగా విమర్శించారు. రాష్ట్ర పోలీసులు ముగ్గురు జర్నలిస్టులను అపహరించారని, ఒకరి ఇంటి తలుపులు బద్దలుకొట్టి మరీ లోపలికి ప్రవేశిం చారని ఆరోపించారు. కేవలం బెయిల్ ఇవ్వదగిన సెక్షన్లు ఉన్న కేసులో, బీఎన్ఎస్ సెక్షన్ 35 ప్రకారం నోటీసు లు ఇస్తే సరిపోయేదానికి ఇంత దౌర్జన్యం అవసరమా అని ఆయన ప్రశ్నించారు. మీడియా, డిజిటల్ మీడియాపై ఈ తరహా అణచివేత ధోరణి ఇప్పుడు రేవంత్ రెడ్డి పాలనకు ఒక నమూనాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఈ ఘటన ప్రభుత్వ నిరంకుశ వైఖరికి నిదర్శనమని ఆయన పేర్కొన్నారు.

# 'పొంగల్' అంతర్జాతీయ పండుగగా మారింది

**మొదటిపేజీ తరువాయి** - నేల సారాన్ని కాపాడటం, జల పరిరక్షణ, భవిష్యత్ తరాల కోసం వనరుల సద్వినియోగం అవసరమని మోదీ తెలిపారు. ఈ విలువలను కాపాడేందుకే 'మిషన్ లైఫ్', 'ఏక్ పేడ్ మా కే నామ్', 'అమృత్ సరోవర్' లాంటి కార్యక్రమాలను అమలు చేస్తున్నట్లు వెల్లడించారు. పొంగల్ లాంటి పండుగల వల్లే 'ఏక్ భారత్ శ్రేష్ఠ భారత్' స్ఫూర్తికి మరింత బలం చేకూరుతోందన్నారు.

**తమిళ సంస్కృతి యావత్ దేశ ఉమ్మడి సంస్కృతి**

'తమిళ సంస్కృతి కేవలం తమిళనాడుకు పరిమితం కాదు. ఇది యావత్ భారతదేశ ఉమ్మడి సంస్కృతి. ఇతర ప్రపంచ దేశాల్లోనూ దాని ఉనికి ఉంది. ప్రపంచ మానవత్వ వారసత్వంతోనూ తమిళ సంస్కృతికి అవినాభావ సంబంధం ఉంది. గతేడాది కూడా తమిళ సంస్కృతితో ముడిపడిన వివిధ కార్యక్రమాల్లో పాల్గొనే గొప్ప అవకాశం నాకు లభించింది. తమిళనాడులోని 1000 సంవత్సరాల ప్రాచీన గంగైకొండ చోళపురం ఆలయంలో నేను పూజలు నిర్వహించాను. ఉత్తరప్రదేశ్‌లోని వారణాసిలో నిర్వహించిన 'కాశీ తమిళ సంగమం' కార్యక్రమంలోనూ నేను భాగమయ్యాను. దేశ సాంస్కృతిక ఐకమత్యాన్ని బలోపేతం చేసేందుకు ఆ కార్యక్రమాన్ని నిర్వహించారు. పంబన్ వంతెనను ప్రారంభించడానికి రామేశ్వరానికి వెళ్లినప్పుడు మరోసారి నేను తమిళ చరిత్ర ఘనతకు సాక్షిగా నిలిచాను' అని ప్రధాని మోదీ పేర్కొన్నారు.

'దేశంలోని వివిధ ప్రాంతాల ప్రజలు పొంగల్‌తో పాటు లోహ్రీ, మకర సంక్రాంతి, మాఘ్ బిహు వంటి పండుగలను ఉత్సాహంగా జరుపుకుంటున్నారు. భారత్‌లోని, విదేశాల్లో ఉన్న తమిళ సోదరులు, సోదరీమణులకు నా తరఫున హృదయపూర్వక పొంగల్ శుభాకాంక్షలు. ఇదొక కుటుంబపరమైన పండుగ. వికాసం, కృతజ్ఞత, ఐకమత్యం అనే భావనలను కుటుంబాలు సంతోషంగా వ్యక్తపర్చడానికి పొంగల్ వేడుక సరైన సందర్భం' అని ప్రధాని మోదీ తెలిపారు.

**ఏపీ, తెలంగాణ, కర్ణాటక ప్రజలకు సంక్రాంతి శుభాకాంక్షలు**

ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక రాష్ట్రాల ప్రజలకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలుపుతూ ఎక్స్ వేదికగా ప్రధాని మోదీ ఓ ట్వీట్ చేశారు. పంట చేతికొచ్చే సమయంలో జరిగే ఈ పండుగ భారతదేశ సాంస్కృతిక సుసంపన్నతను అద్దం పడుతుందన్నారు. దేశంలోని వివిధ ప్రాంతాల్లో విభిన్న రకాలుగా స్థానిక సంప్రదాయాలకు అనుగుణంగా సంక్రాంతి వేడుకలు జరుగుతాయని పేర్కొన్నారు. ప్రతి ఒక్కరికీ సంతోషం, వికాసం, ఆరోగ్యాలను ప్రసాదించాలని ఈసందర్భంగా సూర్య భగవానుడిని తాను ప్రార్థిస్తున్నట్లు మోదీ తెలిపారు. ఉత్తరాయణ పుణ్య కాలం వేళ జరిగే సంక్రాంతి వేడుక అందరిలో సామాజిక ఐక్యతా భావాన్ని పెంచాలని, వికాసానికి బాటలు వేయాలని ఆకాంక్షిస్తున్నట్లు చెప్పారు. భవిష్యత్తును సానుకూల దృక్పథం, ఆశావాదం, ఆత్మవిశ్వాసంతో చూడాలనే గొప్ప సందేశాన్ని సంక్రాంతి ఇస్తుందన్నారు. కాగా, ఆంధ్రప్రదేశ్, తెలంగాణ, కర్ణాటక, తమిళనాడు రాష్ట్రాల ప్రజలకు స్థానిక భాషల్లో పొంగల్/సంక్రాంతి శుభాకాంక్షలను తెలుపుతూ ప్రత్యేక లేఖలను ప్రధాని మోదీ రాశారు. చాలామంది జీమెయిల్ ఖాతాలకు ఈ లేఖలు అందాయి. పొంగల్ పండుగను తమిళనాడులో ఘనంగా జరుపుకుంటారు. ఈసందర్భంగా రాష్ట్రంలోని ప్రజలందరికీ పొంగల్ గిఫ్ట్ ప్యాక్‌లను డీఎంకే సర్కారు పంపిణీ చేస్తోంది. ఈ ప్యాక్‌లో 1 కేజీ ముడి బియ్యం, 1 కేజీ చక్కెర, 1 చెరకు గడ ఉంటాయి. దీంతోపాటు మదురై జిల్లాలోని అవనియాపురం, పాలమేడు, అలంగనల్లూర్‌లలో రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో జల్లికట్టు పోటీలను నిర్వహిస్తారు. జనవరి 15 నుంచి జనవరి 17 వరకు ఈ పోటీలు జరుగుతాయి.

# రైలుపై భారీ క్రేన్ పడి 22 మంది మృతి

**మొదటిపేజీ తరువాయి** - థాయ్‌లాండ్‌లో ఘోర ప్రమాదం జరిగింది. థాయ్‌లాండ్‌లో కదులుతున్న రైలుపై క్రేన్ జారిపడి పెను ప్రమాదం జరిగింది. నిర్మాణ పనులకు వినియోగించే క్రేన్ పడడంతో రైలు పట్టాలు తప్పింది. ఈ ఘటనలో 22 మంది మృతిచెందగా, మరో 80 మంది గాయపడ్డారు. బ్యాంకాక్‌కు 230 కిలోమీటర్ల దూరంలో ఉన్న సిఖియో జిల్లాలో ఈ ప్రమాదం చోటుచేసుకుంది. ప్రమాద సమయంలో రైలులో 195 మంది ప్రయాణికులు ఉన్నట్లు అధికారులు తెలిపారు. ఘటనపై విచారణకు ఆదేశించినట్లు వెల్లడించారు.హైస్పీడ్ రైలు ప్రాజెక్ట్ కోసం క్రేన్ సాయంతో నిర్మాణ పనులు జరుగుతున్నాయి. బ్యాంకాక్ నుంచి ఉబాన్ రచతాని రాష్ట్రానికి వెళ్తున్న రైలుపై నిర్మాణ పనుల్లో ఉపయోగించే క్రేన్ పడింది. ఆ తీవ్రతకు బోగీలు పట్టాలు తప్పాయి. ప్రమాదం జరిగిన వెంటనే కొన్ని బోగీల నుంచి దట్టమైన పొగ, మంటలు వ్యాపించడంతో ప్రయాణికులు భయాందోళనలకు గురయ్యారు. ఇందుకు సంబంధించిన దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్‌గా మారాయి. పోలీసులు, సహాయ సిబ్బంది ఘటన స్థలానికి చేరుకుని సహాయక చర్యలు చేపట్టారు. తీవ్రంగా శ్రమించి మంటలు అదుపులోకి తీసుకువచ్చారు. బోగీల కింద చిక్కుకున్న వారిని కాపాడేందుకు రెస్క్యూ అధికారులు శ్రమిస్తున్నారు. ప్రమాదంలో గాయపడ్డ వారిని సమీప ఆసుపత్రులకు తరలించి చికిత్స అందిస్తున్నారు.

**ప్రమాద సమయంలో రైలులో 195 మంది ప్రయాణికులు**

రైలు ప్రమాదానికి గురైన సమయంలో 195 మంది ఉన్నారని థాయిలాండ్ రవాణ మంత్రి ఫిఫాట్ రాట్చకిత్‌ప్రకర్న్ తెలిపారు. ప్రస్తుతానికి బాధితులను గుర్తించే పనిలో ఉన్నామని, క్షతగాత్రులను ఆస్పత్రికి తరలించి చికిత్స అందిస్తున్నట్లు చెప్పారు. గాయపడిన వారిలో పలువురి పరిస్థితి విషమంగా ఉందని వివరించారు. "సుమారు 9 గంటల సమయంలో పైనుంచి ఏదో కింద పడి పేలినట్లుగా భారీ శబ్దం వచ్చింది. దీంతో వెంటనే అక్కడికి వెళ్లి ఏం జరిగిందని చూశాను. ప్యాసింజర్ రైలులోని మూడు బోగీలపై భారీ క్రేన్ పడిపోయి కనిపించింది. ముఖ్యంగా రెండో బోగీ మధ్యలో క్రేన్ చొచ్చుకుపోయింది." అని స్థానికులు తెలిపారు.

**చైనా సాయంతో చేపట్టిన ప్రాజెక్ట్‌లో ప్రమాదం**

థాయిలాండ్ ప్రతిష్ఠాత్మకంగా చేపట్టిన హై-స్పీడ్ రైల్ ప్రాజెక్టులో జరుగుతున్న పనుల్లో ఈ ప్రమాదం జరిగింది. 5.4 బిలియన్ డాలర్లతో చైనా సహకారంతో ఈ ప్రాజెక్ట్ నడుస్తోంది. చైనా 'బెల్ట్ అండ్ రోడ్ ఇనిషియేటివ్'లో భాగంగా బ్యాంకాక్‌ను చైనాలోని కున్మింగ్‌తో కలిపేలా

# ఏపీకి కేంద్రం నిధులు విడుదల

**15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఏపీకి నిధులు విడుదల చేసిన కేంద్రం**

**ఏపీలో ఆరోగ్య రంగానికి రూ. 567 కోట్లు విడుదల చేసిన కేంద్రం**

**నిధుల వినియోగం పెరగడం పట్ల కేంద్రం సంతృప్తిని వ్యక్తం చేసిందన్న సత్యకుమార్**

**మిగులు నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో చర్చలు ప్రారంభించాలని అధికారులకు ఆదేశం**

ఏపీలోని ఎన్డీయే ప్రభుత్వానికి కేంద్ర ప్రభుత్వం గుడ్ న్యూస్ చెప్పింది. ఆరోగ్య రంగానికి సంబంధించి 15వ ఆర్థిక సంఘం సిఫారసుల మేరకు ఆఖరి విడతగా రూ. 567 కోట్ల గ్రాంటును కేంద్రం విడుదల చేసింది. ఈ విషయాన్ని ఏపీ ఆరోగ్య శాఖ మంత్రి సత్యకుమార్ యాదవ్ వెల్లడించారు. ఈ సందర్భంగా సత్యకుమార్ మాట్లాడుతూ... గత 19 నెలల కాలంలో 15వ ఆర్థిక సంఘం నిధుల్లో 48 శాతం మేర నిధులను వినియోగించడం జరిగిందని తెలిపారు. ఏపీలోని కూటమి ప్రభుత్వంలో నిధుల వినియోగం



పెరగడం పట్ల కేంద్ర ప్రభుత్వం సంతృప్తిని వ్యక్తం చేసిందని చెప్పారు.

ఇది, ఏపీ ప్రభుత్వానికి కేంద్రం గుర్తింపును ఇచ్చినట్టేనని వ్యాఖ్యానించారు.రాష్ట్ర ఆరోగ్య రంగం మరింత బలోపేతం కావడానికి ఈ నిధులు ఉపయోగపడతాయని మంత్రి చెప్పారు. రాష్ట్రానికి రావాల్సిన మిగుల నిధుల కోసం కేంద్ర ఆర్థిక శాఖతో వెంటనే చర్చలు ప్రారంభించాలని అధికారులను ఆదేశించారు. కేంద్రం నుంచి అన్ని రకాలుగా, పూర్తి స్థాయిలో ఆర్థిక సాయాన్ని సాధించేలా చర్యలు తీసుకోవాలని సూచించారు. ఆసుపత్రుల బలోపేతం, ఆరోగ్య మౌలిక వసతుల అభివృద్ధి, ప్రజలకు మెరుగైన వైద్య సేవలను అందించడమే కూటమి ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని అన్నారు. 15వ ఆర్థిక సంఘం నిధులను పూర్తిగా పొందిన మూడవ రాష్ట్రంగా ఏపీ అవతరించిందని చెప్పారు.

# సంపాదకీయం

## గ్రీన్‌లాండ్‌పై సైనిక చర్యకూ వెనుకాడబోం

గ్రీన్‌లాండ్‌ను పొందే విషయంలో వెనక్కి తగ్గని అమెరికా - ఐరోపా దేశాలు వ్యతిరేకించినా ఆ ద్వీపం తమకు కావాలంటున్న యూఎస్ - అవసరమైతే సైనిక చర్య చేపడుతామని స్పష్టం డెన్మార్క్ ఆధీనంలో ఉన్న గ్రీన్‌లాండ్ దక్కించుకోవడానికి అమెరికా అన్ని రకాల మార్గాలను అన్వేషిస్తోంది. ఈ క్రమంలో బుధవారం వైట్‌హౌస్ ప్రెస్ సెక్రటరీ కరోలిన్ లీవిట్ చేసిన వ్యాఖ్యలు ఇప్పుడు సంచలనంగా మారాయి. అమెరికా జాతీయ భద్రతా ప్రయోజనాల దృష్ట్యా గ్రీన్‌లాండ్‌ను స్వాధీనం చేసుకోవడం తమకు అత్యంత అవసరమని పేర్కొన్నారు. అవసరమైతే సైనిక చర్యకు కూడా వెనకాడబోమని ఆమె స్పష్టం చేశారు. గ్రీన్‌లాండ్‌అబశ్రీశ్రీ అంశం అమెరికా భద్రత విషయంలో చాలా కీలకమని అధ్యక్షుడు డొనాల్డ్ ట్రంప్ భావిస్తున్నారని చెప్పారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా వంటి ప్రత్యర్థులను నిరోధించడానికి ఇది అత్యంత కీలకమన్నారు. కమాండర్ ఇన్ చీఫ్‌గా అధ్యక్షుడికి అందుబాటులో ఉన్న అన్ని మార్గాల్లో సైనిక చర్య కూడా కూడా ఉంటుందని ఆమె పేర్కొన్నారు. ఆర్కటిక్ ప్రాంతంలో రష్యా, చైనా తమ సైనిక, వాణిజ్య ఉనికిని వేగంగా పెంచుకుంటున్నాయి. ఈ నేపథ్యంలో గ్రీన్‌లాండ్ వ్యూహాత్మకంగా అత్యంత కీలకమైన ప్రాంతంగా మారిందని అధ్యక్షుడు ట్రంప్ పలుమార్లు వ్యాఖ్యానించారు. ఆర్కటిక్‌లో భద్రతను బలోపేతం చేయడానికి గ్రీన్‌లాండ్‌పై నియంత్రణ అవసరమని అమెరికా భావిస్తోంది. "గ్రీన్‌లాండ్‌ను దక్కించుకోవడం అమెరికా జాతీయ భద్రతకు అత్యంత ప్రాధాన్యత కలిగిన అంశమని ప్రెసిడెంట్ ట్రంప్ ఇప్పటికే స్పష్టం చేశారు. ఆర్కిటిక్ ప్రాంతంలో శత్రువులను నిరోధించడానికి ఇది ఎంతో కీలకం. ఈ విదేశీ విధాన లక్ష్యన్ని చేరుకోవడానికి అధ్యక్షుడు, ఆయన బృందం చర్చిస్తున్నారు. ఈ క్రమంలో, కమాండర్ ఇన్ చీఫ్ (అధ్యక్షుడు) అధికార పరిధిలో అమెరికా సైనిక బలగాలను ఉపయోగించే ఆప్షన్ ఆయనకు ఉంది" గ్రీన్‌లాండ్ స్వాధీనం చేసుకుంటామని అమెరికా పదే పదే చేస్తున్న వ్యాఖ్యలపై యూరోపియన్ నేతలు తీవ్ర అభ్యంతరం వ్యక్తం చేస్తున్నారు. ఈ మేరకు మంగళవారం యూరోప్ దేశాల నేతలు సంయుక్త ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంత భద్రతను ఒక దేశం నిర్ణయించలేదని, నాటో మిత్రదేశాల సహకారంతో, ఐక్యరాజ్యసమితి ఛార్టర్ సూత్రాలకు అనుగుణంగా సమిష్టిగా పరిష్కరించాల్సిందేనని స్పష్టం చేశారు. అంతేకాకుండా, గ్రీన్‌లాండ్ అనేది అక్కడి ప్రజలదని తేల్చి చెప్పారు. 'గ్రీన్‌లాండ్ అక్కడి ప్రజలది. డెన్మార్క్, గ్రీన్లాండ్‌కు సంబంధించిన అంశాలపై నిర్ణయం తీసుకునే హక్కు వారికే మాత్రమే ఉంది" - యురోపియన్ నేతలు వెనిజువెలా ప్రెసిడెంట్ నికోలాస్ మదురోను అరెస్టు చేసిన తర్వాత అమెరికా అధ్యక్షుడు ట్రంప్ గ్రీన్‌లాండ్ స్వాధీనంపై వ్యాఖ్యలు చేయడం అంతర్జాతీయంగా చర్చకు దారితీసింది. అంతకుముందు కూడా ట్రంప్ పలు సందర్భాల్లో గ్రీన్‌లాండ్ అమెరికాకు కావాలని బహిరంగంగానే ప్రకటించారు. ఇటీవల కూడా ఎయిర్ ఫోర్స్ వన్ విమానంలో ప్రయాణిస్తున్న సమయంలో మీడియాతో మాట్లాడిన ట్రంప్ ఈ అంశాన్ని ప్రస్తావించారు. 'మాకు గ్రీన్‌లాండ్ అవసరం. ప్రస్తుతం అది అత్యంత వ్యూహాత్మక ప్రాంతం. అక్కడ రష్యా, చైనా నౌకలు విస్తృతంగా ఉన్నాయి. జాతీయ భద్రత కోణంలో గ్రీన్‌లాండ్ చాలా ముఖ్యం. డెన్మార్క్ ఒంటరిగా దీనిని నిర్వహించలేరు' అని వ్యాఖ్యానించారు. ఈ విషయంలో యూరప్ దేశాలు కూడా తనకు మద్దతు ఇస్తున్నాయని ట్రంప్ పేర్కొనడం గమనార్హం. ట్రంప్ కామెంట్స్ తర్వాత యూరోపియన్ నేతలు స్పందించారు. ట్రంప్ మాటలకు బిన్నంగా ప్రకటన విడుదల చేశారు. ఆర్కటిక్ ప్రాంతం సైనిక, ఆర్థిక, వ్యూహాత్మకంగా ప్రాధాన్యత పెరిగిన నేపథ్యంలో గ్రీన్‌లాండ్‌పై అమెరికా వ్యాఖ్యలు అంతర్జాతీయ రాజకీయాల్లో కొత్త ఉద్రిక్తతలకు దారితీస్తున్నాయి. ఇదిలా ఉండగా, ఒకవైపు అమెరికా 'సైనిక చర్య' అని హెచ్చరిస్తుండగా, మరోవైపు ఐరోపా దేశాలు 'అంతర్జాతీయ చట్టాలను' ప్రస్తావిస్తున్నాయి. ఈ వివాదం అమెరికా-ఐరోపా మధ్య ఉన్న మిత్ర బంధాన్ని బలహీనపరుస్తుందా? అన్న అనుమానాలు వ్యక్తమవుతున్నాయి.

# సంక్షమం... అభివృద్ధి... జోడెద్దులైతేనే పురోగతి!



ప్రపంచంలో నాలుగో అతిపెద్ద ఆర్థిక వ్యవస్థగా అవతరించిన భారత్- సమీప భవిష్యత్తులోనే మూడో స్థానాన్ని అందుకోనుంది. ప్రస్తుతం మన దేశం అధిక వృద్ధి, అల్ప ద్రవ్యోల్బణంతో కూడిన అనుకూల పరిస్థితుల గుండా పయనిస్తోంది. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అధిక పెట్టుబడి వ్యయం చేస్తున్నందున ఈ బంగారు కాలం కొనసాగుతుంది. కాబట్టి, ఇండియా తన ఆర్థిక ప్రస్థానాన్ని సింహావలోకనం చేసుకుని 'వికసిత్ భారత్' సాధనకు ఉన్న అవకాశాలను పరిశీలించడానికి ఇదే సరైన సమయం క్రీ.శ. 1700లో ప్రపంచ జీడీపీలో 25శాతం వాటాతో భారత్ అగ్రస్థానంలో నిలవగా, 22.5శాతంతో చైనా రెండో స్థానంలో ఉండేది. అప్పట్లో బ్రిటన్, అమెరికా, జపాన్, జర్మనీల వాటా అయిదు శాతం లోపే. స్వతంత్ర భారతం సామ్యవాద సిద్ధాంతాలకు పెద్దపీట వేసి భారీ పరిశ్రమలకు అగ్ర ప్రాధాన్యమిచ్చింది. కార్మికుల అవసరం ఎక్కువగా ఉండే చిన్న పరిశ్రమలను నిర్లక్ష్యం చేసింది. విద్యావైద్యాల పట్లా అదే వైఖరిని ప్రదర్శించింది. స్వాతంత్ర్యం వచ్చిన తరవాత మూడున్నర దశాబ్దాల వరకు ఇండియా జీడీపీ కేవలం 3.5శాతం వృద్ధి రేటునే నమోదు చేసింది. 1970దశకంలో తూర్పు ఆసియా, ఆగ్నేయాసియా దేశాలు ఆర్థిక సరళీకరణ విధానాలను చేపట్టి ముందుకు దూసుకుపోయాయి. భారత్ మాత్రం చాలా ఆలస్యంగా 1991లో అటువంటి విధానాలను చేపట్టింది. ఇక అక్కడి నుంచి భారత్ వృద్ధిరేటు 6-6.5శాతానికి పెరిగింది. 2008నాటి ఆర్థిక సంక్షభంలోనూ, ఇటీవలి కొవిడ్ సంక్షభంలోనూ భారత్ తన వృద్ధిరేటును నిలబెట్టుకుంది. ప్రస్తుత ఆర్థిక సంవత్సరంలో భారతదేశ జీడీపీ 7.3 నుంచి 7.5శాతం వరకు ఉండవచ్చు. ద్రవ్యోల్బణం రెండు శాతానికి పడిపోవచ్చు. కృత్రిమ మేధలో భారీ పెట్టుబడుల వల్ల అమెరికా ఆర్థిక వ్యవస్థ కూడా అధిక వృద్ధిని అందుకోనుంది. ఏఐ మూలంగా ప్రపంచ సరకు వాణిజ్యం 0.9శాతం నుంచి 2.4శాతం వరకు వృద్ధిని సాధించనుంది. మన దేశంలోనూ ఆదాయపన్ను, జీఎస్టీ రేట్లలో సంస్కరణల వల్ల వస్తుసేవల వినియోగం పెరగనుంది. రిజర్వు బ్యాంకు వడ్డీరేట్లను తగ్గించి, అనేక విధానపరమైన మార్పులు చేపట్టడమూ జీడీపీ బలోపేతానికి ఊతమిస్తుంది.

ప్రైవేటు పెట్టుబడులూ ముఖ్యమే...

అమెరికా అధిక వాణిజ్య సుంకాలను విధించడంతో భారత్ తన వాణిజ్యాన్ని వైవిధ్యీకరించింది. ఇతర దేశాలతో స్వేచ్ఛా వాణిజ్య ఒప్పందాలను కుదుర్చుకోవడాన్ని ముమ్మరం చేసింది. రకరకాల సరకులు, సేవలను వేర్వేరు దేశాలకు పెద్దయెత్తున ఎగుమతి చేస్తోంది. అందుకే వాణిజ్య లోటు అదుపులో ఉంది. 2026-27లో భారత్‌లో విదేశీ ప్రత్యక్ష పెట్టుబడులు(ఎఫ్‌డీఐలు), భారతీయ స్టాక్ మార్కెట్‌లో విదేశీ సంస్థాగత పెట్టుబడులు(ఎఫ్ఐఐ) పెరగనున్నాయి. ఫలితంగా రూపాయి విలువ స్థిరపడుతుంది. ఇలా అధిక పెట్టుబడులు, అధిక వినియోగం వల్ల 2027లో జీడీపీ వృద్ధిరేటు 6.5శాతం నుంచి 7శాతం వరకు ఉంటుందని అంచనా. ద్రవ్యోల్బణం 4 నుంచి 4.5 శాతంగానే ఉండవచ్చు. 2047నాటికి దేశాన్ని సుసంపన్నంగా నిలపాలని ప్రభుత్వం ఆశిస్తోంది. ఆ 'వికసిత్ భారత్' స్వప్నం సాకారమవ్వాలంటే జీడీపీ వృద్ధిరేటు 7-8 శాతాన్ని అందుకోవాలి. ప్రస్తుతం 30-31 శాతంగా ఉన్న పెట్టుబడుల రేటు 34-35 శాతానికి పెరగాలి. పొదుపు, మదుపును ఇతోధికం చేసుకోవాలి. దేశంలో స్థూల పెట్టుబడులు పెరగడానికి ప్రైవేటురంగ మదుపూ ముఖ్యమే. ప్రస్తుతం అనేక ప్రైవేటు కంపెనీలు రుణ భారం వదిలించుకుని, చేతిలోని నగదును బాగా పెంచుకున్నాయి. కాబట్టి, వాటి పెట్టుబడులు పెరిగే అవకాశముంది. నిరుడు ఏప్రిల్-డిసెంబరు కాలంలో ప్రైవేటు రంగం చేసిన పెట్టుబడి ప్రతిపాదనలు గడచిన దశాబ్దంలోనే అత్యధికంగా రూ.26.6లక్షల కోట్లకు చేరుకున్నాయని 'సీఎంఐఈ' వెల్లడించింది. అందులో 25శాతం వాటాను ఆంధ్రప్రదేశ్ దక్కించుకుంది. ఆ తదుపరి స్థానాల్లో ఒడిశా(13.1శాతం), మహారాష్ట్ర(12.8), తెలంగాణ(10శాతం) నిలిచాయి. కేంద్ర ప్రభుత్వం ఆదాయపన్ను, జీఎస్టీ సంస్కరణలతోపాటు కార్మిక కోడ్‌లను, నాణ్యతా ప్రమాణాలను తీసుకొచ్చింది. బీమా రంగంలో నూరు శాతం ఎఫ్‌డీఐలనూ, అణుశక్తి రంగంలో ప్రైవేటు పెట్టుబడులనూ అనుమతించింది. వ్యాపార సౌలభ్యాన్ని పెంచింది. సెబీలోనూ సంస్కరణలు తీసుకొచ్చింది. ఇవన్నీ ప్రైవేటు పెట్టుబడులు పెరగడానికి ఊతమిచ్చేవే. అందుకే భారత్‌లో గూగుల్, అమెజాన్, మైక్రోసాఫ్ట్ వంటి దిగ్గజ సంస్థలు భారీగా పెట్టుబడులు పెడుతున్నాయి.

రాష్ట్రాలపై సమ బాధ్యత...

కేంద్ర ప్రభుత్వం పరిశోధన, అభివృద్ధి, నవీకరణలను ప్రోత్సహించడానికి లక్ష రూపాయల నిధిని ఏర్పాటుచేసింది. దీనివల్ల కృత్రిమ మేధ(ఏఐ), బయోటెక్, డీప్‌టెక్ రంగాల్లో ప్రైవేటు పెట్టుబడులకు ఊతం లభిస్తుంది. నగరాలూ పట్టణాల్లో రహదారులు ఫ్లైఓవర్లు వంటి మౌలిక వసతుల నిర్మాణం జీడీపీ వృద్ధికి ఊతమిస్తుంది. మహిళా భాగస్వామ్యమూ దేశార్థికానికి తోడవుతుంది. మేకిన్ ఇండియా, పీఎల్ఐ పథకాలు దేశార్థికంలో సేద్యరంగం వాటాను తగ్గించి, పరిశ్రమల వాటా పెరగడానికి తోడ్పడతాయి. ప్రస్తుతం జీడీపీలో 17శాతంగా ఉన్న పారిశ్రామిక రంగం వాటాను 25శాతానికి పెంచడానికి ఆత్మనిర్భర్, స్వదేశీ విధానాలు ప్రాధాన్యమిస్తున్నాయి. ఈ క్రమంలో 2045 నాటికి ప్రపంచ జీడీపీలో భారత్ వాటా 25శాతానికి చేరుతుందన్న అంచనాలు వినవస్తున్నాయి. చాలా రాష్ట్రాలు కూడా తమ జీడీపీనీ, ప్రజల తలసరి ఆదాయాలనూ పెంచడానికి కంకణం కట్టుకోవడం శుభ పరిణామం. అయితే, కొన్ని రాష్ట్రాలు ఉచితాలకు పెద్దపీట వేసి... విద్య, వైద్యం, మౌలిక వసతుల కల్పన వంటి రంగాలను అలక్ష్యం చేస్తున్నాయి. సంక్షమానికీ, అభివృద్ధికీ సమ ప్రాధాన్యమివ్వాలని ఈ రాష్ట్రాలు గుర్తించాలి. జీడీపీ పెంపునకు కేంద్రం చేపట్టిన విధానాలు ఫలించాలంటే, రాష్ట్రాలు సైతం సమ బాధ్యత తీసుకోవాలి.

# భారత క్రీడా రంగానికి 'క్రైట్ణ గ్రహణం



భారత క్రీడా రంగానికి 'క్రిట్ణ గ్రహణం పట్టుకున్నది. ఈ ఒక్క ఆటకు ఉన్న క్రేజ్.. దేశంలో ఇతర క్రీడల అస్తిత్వాన్నే ప్రశ్నార్థకంగా మారుస్తున్నది. పత్రికలు, న్యూస్ టీవీ చానల్స్, ప్రత్యేకంగా ఏర్పాటు చేసిన స్పోర్ట్స్ చానల్స్.. సోషల్ మీడియా.. దశాబ్దాల కాలంగా ఏ వేదిక చూసినా.. క్రిట్ జపమే తప్పా.. ఇతర ఆటలకు కనీస స్థానం దక్కడం లేదు. కార్పొరేట్ మార్కెటింగ్ మాయాజాలం వల్ల భారతదేశ 140 కోట్ల జనాభాలో అధిక శాతం ఉన్న యూత్ లో క్రిట్ కే క్రేజ్ ఎక్కువగా ఉంటున్నది. బ్యాడ్మింటన్, టెన్నిస్, చెస్, ఫుట్ బాల్ వంటి క్రీడలకు ఇప్పుడిప్పుడే దేశంలో కాస్త ఆదరణ దక్కుతున్నా.. ప్రపంచవ్యాప్తంగా ఆ ఆటలకు ఉన్న ఆదరణతో పోల్చుకుంటే చాలా తక్కువ. ఈ స్థితి నుంచి బయట పడాలంటే ఇంకో అర శతాబ్దం పట్టేలా ఉన్నది.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

### డజను దేశాలకే ఐసీసీ పూర్తిస్థాయి సభ్యత్వం

దేశానికి స్వాతంత్ర్యం వచ్చాక భారత్ లో హాకీ, ఫుట్ బాల్ కు కూడా కాస్త ఆదరణ ఉండేది. అయితే 1983లో కపిల్ దేవ్ సారథ్యంలోని భారత జట్టు వరల్డ్ కప్ గెలిచాక.. ఇక్కడ క్రీడారంగం పరిస్థితి పూర్తిగా మారిపోయింది. క్రిట్ కు ఫుల్ క్రేజ్ ఏర్పడి క్రిటర్లు 'దేవుళ్లు'గా మారిపోయారు. మార్కెటింగ్ మాయాజాలంలోని వెలుగు జిలుగుల వెనక.. ఇతర క్రీడలు చీకట్లో ఉండిపోయాయి. అసలు ప్రపంచవ్యాప్తంగా క్రిట్ ఆడే దేశాల సంఖ్య చాలా తక్కువ. ప్రపంచవ్యాప్తంగా 200కు పైగా దేశాలు ఉంటే.. ఐసీసీలో పూర్తిస్థాయి సభ్యత్వం కలిగినవి డజను దేశాలు మాత్రమే. అంటే ఇతర దేశాల్లో క్రిట్ కు ఏ మేరకు ఆదరణ ఉన్నదో అర్థం చేసుకోవచ్చు.

### గ్రూప్-2 తీర్పు చరిత్రాత్మకం..

### ఇతర క్రీడలకు ప్రోత్సాహం కరువు..

క్రిట్ మోజులో ఇతర క్రీడలకు లభించాల్సినంత ప్రోత్సాహం లభించడం లేదు. ఫుట్ బాల్ అసోసియేషన్ అయిన ఫిఫాలో 211 దేశాలకు సభ్యత్వముండగా.. అందులో భారత ర్యాంక్ 142. ఇప్పటికీ ప్రపంచకప్ నకు అర్హత సాధించలేకపోతున్నది. మరోవైపు ప్రతి నాలుగేళ్లకోసారి వచ్చే ఒలింపిక్స్ లో చైనా, అమెరికాలు పతకాల పంట పండిస్తే.. ఒకటీ, రెండు మెడల్స్ తోనే ఇండియా సరిపెట్టుకోవాల్సి వస్తున్నది. ఏ క్రీడాకారుడైనా వ్యక్తిగత కృషితో పతకం తెస్తే.. దేశమంతా పండుగ చేసుకోవాల్సిన పరిస్థితి ఉన్నది. టెన్నిస్, షటిల్, బ్యాడ్మింటన్ వంటి ఆటల్లో సైనా నెహ్వాల్, పీవీ సింధు, సానియా మిర్జా, పుల్లెల గోపీ చంద్ వంటి వారు అంతర్జాతీయ స్థాయిలో మెరిసినా.. అవి వ్యక్తిగత విజయాలే తప్పా.. వ్యవస్థాగత విజయాలు కావనేది అందరికీ తెలిసిందే. క్రిట్ ఉన్న మీడియా కవరేజీలో కనీసం పది శాతం కూడా ఇతర క్రీడలకు దక్కడం లేదు. ఈక్రిట్ మేనియాలో జాతీయ క్రీడగా చెప్పుకుంటూ.. ఎన్నో స్వర్ణ పతకాలు సాధించిన హాకీ సైతం ప్రస్తుతం ఉనికి కోసం పోరాడాల్సిన పరిస్థితి నెలకొన్నది.

### అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్పొరేట్ స్పాన్సర్... ప్రధాన కారణం

భారతదేశంలో ఇతర క్రీడల వెనకబాటుకు ప్రధాన కారణం కార్పొరేట్ స్పాన్సర్స్ షిప్స్ అనేది విశ్లేషకుల అభిప్రాయం. క్రిట్ మ్యాచ్ జరుగుతుంటే టీవీల్లో వచ్చే రేటింగ్స్, యాడ్స్ ద్వారా వచ్చే పబ్లిసిటీ కార్పొరేట్ సంస్థలను ఆకర్షిస్తుంది. దీంతో కంపెనీలు తమ ప్రధాన ప్రచార వనరుగా క్రిట్, క్రిటర్లనే ఎంచుకుంటున్నాయి. దీంతో ఇతర క్రీడలకు నిధుల కొరత ఏర్పడుతున్నది. ఆర్చరీ, బాక్సింగ్, రెజ్లింగ్, వెయిట్ లిఫ్టింగ్ వంటి క్రీడల్లో గ్రామీణ క్రీడాకారులకు అపారమైన ప్రతిభ ఉన్నా.. సరైన శిక్షణ, పౌష్టికాహారం లేక.. వారు అంతర్జాతీయస్థాయికి ఎదగలేక మరుగునపడిపోతున్నారు.

### ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### కచ్చితంగా మారాల్సిందే..

క్రిట్ ను ఆదరించడం తప్పు కాదు. అయితే క్రిట్ మాత్రమే ఆట అనుకోవడం తప్పిదమే అవుతుంది. భారత్ నిజంగా క్రీడా శక్తిగా మారాలంటే విధానపరమైన మార్పులు అవసరం. పాఠశాల స్థాయి నుంచే అన్ని క్రీడలకు సమ ప్రాధాన్యమివ్వాలి. స్థానికస్థాయిలో మౌలిక వసతులు కల్పించాలి. క్రీడాకారులకు ఆర్థిక భద్రత కల్పించాలి. మీడియా సైతం బాధ్యతాయుత పాత్ర నిర్వహించాలి. ఇవన్నీ కలిస్తేనే భారత క్రీడా రంగంలో మార్పు వస్తుంది. క్రిట్ తోపాటు హాకీ, ఫుట్ బాల్, అథ్లెటిక్స్, ఇతర క్రీడలు కూడా తమ స్థానాన్ని సంపాదించుకోగలుగుతాయి. అప్పుడే భారత్ క్రిట్ కింగ్ గా మాత్రమే కాకుండా నిజమైన క్రీడాదేశంగా ఎదుగుతుంది.

# హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు.

హక్కుల అణచివేతపై.. ప్రశ్నిస్తున్న గొంతులు - రాఘవ

రాజ్యాంగం కల్పించిన కనీస ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ప్రశ్నించిన వారిని నిరంకుశ చట్టాల కింద అరెస్టు చేస్తున్నారు. ప్రజలహక్కుల కోసం పోరాడే వారిని జైళ్లలో నిర్బంధిస్తున్నారు. ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఎన్నికల సంఘాన్ని కేంద్రప్రభుత్వం తన గుప్పెట్లో పెట్టుకుని, 'స్పెషల్ ఇంటెన్సివ్ రివిజన్ణ(ఎస్ ఐ ఆర్) పేరుతో తమకు ఇష్టం లేని వారి ఓటు హక్కును తొలగించేస్తోంది. 'మహాత్మా గాంధీ గ్రామీణ ఉపాధిహామీ పథకం' పేరులో గాంధీజీ పేరును తొలగించేశారు. జాతిపితని చంపిన గాడ్సేను దేశభక్తుడిగా కేంద్రంలోని పాలకపార్టీ సోదర సంస్థ భజరంగ్ నేతలు కొనియాడుతున్నారు. దేశంలో రాజ్యాంగాన్ని అనుసరించి కాకుండా, ఆర్ ఎస్ ఎష్ ఆలోచనకు అనుగుణంగా పరిపాలన సాగిస్తున్నారు.

### వేలాదిగా విచారణకు నోచుకోకుండా..

వివిధ రాష్ట్రాల్లో అనేక మంది ఖైదీలు విచారణకు నోచుకోకుండా, కనీసం బెయిల్ దొరక్కుండా, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్నారు. పార్కిన్ సన్ తో బాధపడుతూ, స్ట్రా గ్లాసుక్కూ డా నోచుకోని స్టాన్ స్వామి జైల్లోనే మరణించాడు. బీమా కోరే గాన్ కేసులో అరెస్టయిన ప్రజాన్యాయవాది సురేంద్ర గాడ్లింగ్ పోలీసు కస్టడీలో ఉండగానే గుండెపోటుకు గురయినా, బెయిల్ ఇవ్వకుండా ఏడేళ్ళకు పైగా జైల్లోనే నిర్బంధించారు. తొంభైశాతం వికలాంగుడైన ప్రొఫెసర్ సాయిబాబాను అయిదు సంవత్సరాలకు పైగా జైల్లో నిర్బంధించారు. నిర్దోషిగా విడుదలైనప్పటికీ, జైల్లో పెట్టిన బాధల వల్ల ఆరు నెలలకే ఆయన మృతి చెందారు. జేఎన్ యూ విద్యార్థి నాయకుడు ఉమర్ ఖలీద్ కూడా అయిదు సంవత్సరాలుగా బెయిల్ దొరకకుండా జైల్లోనే ఉన్నాడు. ప్రభుత్వ వాదనలను మాత్రమే పరిగణనలోకి తీసుకుని, ఏళ్ల తరబడి జైళ్లలో మగ్గుతున్న అనేక మంది ఖైదీలకు బెయిల్ ఇవ్వడానికి న్యాయస్థానాలు నిరాకరిస్తున్నాయి.




అటు మౌనం.. ఇటు దూకుడు.. రెండూ ప్రమాదమే!

### కార్టూన్‌లు వేస్తే అరెస్టు

ఉత్తర్ ప్రదేశ్ లోని ఉన్నవ్ గ్రామంలో పదిహేడేళ్ల బాలికను కిడ్నాప్ చేసి, అత్యాచారం చేసిన బీజేపీ ఎమ్మెల్యే కులదీప్ సింగ్ సెగార్ కు ట్రయల్ కోర్టు యావజ్జీవ కారాగార శిక్ష విధించింది. ఇతనికి మాత్రం ఢిల్లీ హైకోర్టు బెయిల్ మంజూరు చేసింది. న్యాయ వ్యవస్థ పరువు నిలబెట్టు కోవడానికి సుప్రీం కోర్టు అతని బెయిల్ ను రద్దు చేసింది. ప్రధాన మంత్రిపైన వ్యంగ్య చిత్రం వేసిన ఒక కార్టూనిస్ట్‌ను కూడా అరెస్టు చేసి, బెయిల్ ఇవ్వకుండా జైల్లో పెట్టారు. న్యాయస్థానాలు ఎంత స్వతంత్రంగా వ్యవహరిస్తున్నాయో వీటిని బట్టి అర్థమవుతోంది. అడవుల నుంచి ఆదివాసీలను తరిమేస్తున్న కేంద్ర ప్రభుత్వం, దేశంలోని అడవులు, కొండలు, గనులు వంటి సహజ వనరులను కార్పొరేట్ శక్తులకు అప్పగించేస్తోంది. మైనింగ్ జరుపుతున్న కార్పొరేట్ శక్తులకు వ్యతిరేకంగా ఉద్యమిస్తున్న ఆదివాసీలపై పోలీసు బలగాలతో విరుచుకుపడుతోంది. ఈ దుర్మార్గాన్ని వ్యతిరేకిస్తున్న మావోయిస్టుల తలలకు వెలకడుతూ, 'కగార్ణ పేరుతో వారిని చంపేస్తోంది. మావోయిస్టులతో చర్చలు జరపండని పౌర, ప్రజాస్వామిక వాదులు చేసిన విజ్ఞప్తులను పెడచెవిన పెడుతోంది. ఇప్పటికే వందలాది మందిని చంపేసిన కేంద్ర ప్రభుత్వం, జనవరి చివరి కల్లా మావోయిస్టులను తుడిచివేస్తామని డెడ్ లైన్ కూడా పెట్టింది.

ఆరావళి పర్వత శ్రేణులు.. మన అంతరాత్మకు పరీక్ష

### ప్రభుత్వాలే రియల్ ఎస్టేట్‌గా మారితే..

ఆంధ్రప్రదేశ్ లో పరిస్థితుల ఇందుకు ఏమాత్రం భిన్నంగా లేవు. ప్రభుత్వ భూములను కార్పొరేట్ కంపెనీలకు కారు చౌకగా అప్పగించేస్తున్నారు. అమరావతిలో వ్యవసాయ భూములనే కాకుండా, ఇళ్లను కూడా స్వాధీనం చేసుకుని, రాష్ట్ర ప్రభుత్వమే స్వయంగా రియల్ ఎస్టేట్ వ్యాపారానికి ఒడిగట్టింది. దీంతో భూములు కోల్పోయిన అన్నదాతలు గుండెపగిలి చచ్చిపోతున్నారు. ఈ నేపథ్యంలో, ప్రభుత్వాలపై ప్రజల్లో అసంతృప్తి రోజురోజుకూ పెరిగిపోతోంది. ఈ అసమ్మతిని అణచివేయడానికి దేశంలో ఉన్న హక్కుల కార్యకర్తలను, మేధావులను, రచయితలను, జర్నలిస్టులను, కళాకారులను ఏళ్ల తరబడి నిర్బంధిస్తోంది. 'ఉపా' చట్టానికి మరింత పదును పెట్టి ప్రయోగిస్తోంది. రాజకీయ ప్రత్యర్థులపైన ఎన్ ఐ ఏ, సీబీఐ, ఈడి వంటి దర్యాప్తు సంస్థలను ప్రయోగిస్తోంది.

### గొంతెత్తవలసిన సమయం

ప్రజలు పోరాడి సాధించుకున్న ప్రాథమిక హక్కులకు ఇలా భంగం వాటిల్లుతోంది. ఈ దేశాన్ని లౌకిక, ప్రజాతంత్ర రాజ్యంగా నిర్మించి, పరిరక్షించుకోవాలంటే, ప్రజాతంత్ర వాదులంతా పౌర, ప్రజాస్వామిక హక్కుల అణచివేతకు వ్యతిరేకంగా గొంతెత్త వలసిన సమయం ఆసన్నమైంది. ఈ నేపథ్యంలో తిరుపతిలోని గంధమనేని శివయ్య భవన్ లో ఆంధ్రప్రదేశ్ పౌరహక్కుల సంఘం రాష్ట్ర మహాసభలకు సన్నద్ధమవుతున్నారు. ఈ సభల్లో రిటైర్డ్ హైకోర్టు న్యాయమూర్తి జస్టిస్ చంద్ర కుమార్, పౌరహక్కుల నాయకులు ప్రొఫెసర్ హరగోపాల్ , సామాజిక ఉద్యమకారిణి బేలాబాటియా, ప్రముఖ గాంధేయవాది హిమాంశుకుమార్ తదితరులు పాల్గొననున్నారు.

## మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!



ఈ ఏడాది వెండి అద్భుతమైన రాబడిని ఇచ్చి, పెట్టుబడిదారులను ఆకర్షించింది. వెండిలో పెట్టుబడి పెట్టేవారు దాని గత పనితీరును, భవిష్యత్ అవకాశాలను అర్థం చేసుకోవడం ముఖ్యం. డిజిటల్ వెండి, సిల్వర్ ETFల ద్వారా ఎలా పెట్టుబడి పెట్టాలో తెలుసుకోండి. బంగారం, వెండి మన సంప్రదాయంలోనూ, పెట్టుబడికి మంచి మార్గాలుగానూ ఉన్నాయి.

**మీ కష్టార్జితాన్ని వెండిలో పెట్టుబడి పెడుతున్నారా? ముందు ఈ విషయాలు తెలుసుకోండి!**

మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలని ఆలోచిస్తుంటే ముందుగా ఈ విషయాలు తెలుసుకోవాలి. ఈ సంవత్సరం వెండి తన పెట్టుబడిదారులకు చాలా మంచి, ఆకర్షణీయమైన రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద మొత్తంలో పెట్టుబడి పెడుతున్నారు. మన దేశంలో ప్రజలు బంగారం, వెండి రెండింటినీ కొనడం శుభప్రదంగా భావిస్తారు, ప్రతి పండుగ లేదా పెళ్లి సమయంలో బంగారం, వెండిని కొనుగోలు చేస్తారు. అలాగే డబ్బును పెట్టుబడి పెట్టడానికి బంగారం, వెండిని మంచి మార్గంగా భావిస్తారు.ముఖ్యంగా వెండి గురించి మాట్లాడుకుంటే.. ఈ సంవత్సరం వెండి పెట్టుబడిదారులకు చాలా మంచి రాబడిని ఇచ్చింది. అటువంటి పరిస్థితిలో ప్రజలు ఇప్పుడు వెండిలో పెద్ద ఎత్తున పెట్టుబడి పెడుతున్నారు. గత 9 నెలల్లో వెండి ఎలా అయితే అద్భుతమైన రాబడి ఇచ్చిందో.. అదే కంటిన్యూ అవుతుందా లేదా అనేది తెలుసుకోవడం ముఖ్యం.2011లో వెండి ధర కిలోకు రూ.50,000 ఉండేది. ఈ ధర రెట్టింపు కావడానికి దాదాపు 14 సంవత్సరాలు పట్టింది, అంటే మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్షకు చేరుకుంది. అలాంటి పరిస్థితిలో వెండి ధర మొదటిసారి రెట్టింపు కావడానికి 14 సంవత్సరాలు పట్టింది. మార్చి 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.1 లక్ష ఉండేది. డిసెంబర్ 2025లో వెండి ధర కిలోకు దాదాపు రూ.2 లక్షలు పెరిగింది, అంటే వెండి ధర దాదాపు 9 నెలల్లో రెట్టింపు అయింది. మీరు 9 నెలల క్రితం వెండిలో రూ.1 లక్ష పెట్టుబడి పెట్టి ఉంటే, మీ డబ్బు ఈరోజు రూ.2 లక్షలు అయ్యేది.మీరు వెండిలో పెట్టుబడి పెట్టాలనుకుంటే, మీరు డిజిటల్ వెండి, వెండి %జుఖీ%ల ద్వారా వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. సిల్వర్ %జుఖీ% అనేది స్వచ్ఛమైన వెండిలో అంటే 99.9 శాతం స్వచ్ఛత లేదా వెండి సంబంధిత సాధనాలలో పెట్టుబడి పెట్టే ఒక రకమైన మ్యూచువల్ ఫండ్. అటువంటి పరిస్థితిలో, మీరు ఇక్కడ వెండిలో పెట్టుబడి పెట్టవచ్చు. అదే సమయంలో డిజిటల్ వెండిలో, మీరు డిజిటల్‌గా వెండిని కొనుగోలు చేసి, మీ అవసరాలకు అనుగుణంగా అమ్మవచ్చు. మీరు ఫిన్‌టెక్ యాప్‌ని ఉపయోగించి డిజిటల్ వెండిని సులభంగా కొనుగోలు చేయవచ్చు, అమ్మవచ్చు

## రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!



వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు..

**రూ.1 లక్ష పెట్టుబడితో రూ. 3 లక్షల సంపాదన.. ఎప్పటికీ డిమాండ్ తగ్గని వ్యాపారం!**

వ్యవసాయం, పశుపోషణలో నిమగ్నమైన రైతులు సాధారణంగా పాల ఉత్పత్తిని తమ ప్రధాన ఆదాయ వనరుగా భావిస్తారు. అయితే పాల ఉత్పత్తి వాతావరణం, జంతువు ఆరోగ్యం, దాని వయస్సుపై ఆధారపడి ఉంటుంది. కొన్నిసార్లు, పాల ఉత్పత్తి తగ్గుతుంది లేదా పూర్తిగా ఆగిపోతుంది. దీనివల్ల రైతులు ఆర్థిక సంక్షోభాన్ని ఎదుర్కొంటారు. కానీ తరచుగా పనికిరానిదిగా పరిగణించే ఆవు పేడ రైతులకు లక్షలాది ఆదాయాన్ని ఆర్జిస్తుందని మీకు తెలుసా? ఈ వ్యాపారం గురించి తెలుసుకుందాం.జంతు శాస్త్రవేత్త డాక్టర్ రాంపాల్ మాట్లాడుతూ, ఆవు పేడ లభ్యత ఏడాది పొడవునా దాదాపు ఒకే విధంగా ఉంటుందని అన్నారు. ఆవు పేడను పొలాలకు నేరుగా వేయడం వల్ల నేలకు హాని కలుగుతుంది. అయితే మార్కెట్లో సేంద్రియ ఎరువుల ధర నిరంతరం పెరుగుతోంది. అటువంటి పరిస్థితిలో రైతులు ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేయడం ద్వారా రెట్టింపు ప్రయోజనాలను పొందవచ్చు. దానిని వారి స్వంత వ్యవసాయానికి ఉపయోగించడం, మార్కెట్లో అమ్మడం

**వ్యాపార ఆలోచనను అర్థం చేసుకోండి:**

వ్యవసాయ నిపుణుల అభిప్రాయం ప్రకారం.. 100 మంది రైతులు ఈ నమూనాకు అనుసంధానించబడి, వారి వద్ద ఉన్న ఆవు పేడ నుండి వర్మీకంపోస్ట్ తయారు చేస్తే, ఈ యూనిట్‌ను సుమారు లక్ష రూపాయల ప్రారంభ పెట్టుబడితో ప్రారంభించవచ్చు. నలుగురు నుండి ఐదుగురు కార్మికులను నియమించడం ద్వారా మొత్తం వ్యవస్థను సులభంగా నిర్వహించవచ్చు. అలాగే ఒక కార్మికుడికి 10,000 రూపాయల చొప్పున నలుగురికి 40,000 రూపాయలు శ్రమకు ఖర్చు చేయవచ్చు. 100 ఆవుల నుండి ఉత్పత్తి చేయబడిన వర్మీకంపోస్ట్ వార్షికంగా సుమారు 3 లక్షల రూపాయల టర్నోవర్‌ను ఉత్పత్తి చేస్తుంది.ఈ వ్యాపార ఆలోచన గురించి నేర్చుకుంటున్న డాక్టర్ వికాస్ కుమార్, ఎవరైనా రైతుల సమూహాన్ని ఏర్పాటు చేస్తే లేదా మోడల్ కింద పనిచేస్తే, నెలకు 250,000 నుండి 300,000 రూపాయల వరకు సంపాదించడం సాధ్యమవుతుందని వివరిస్తున్నారు. వర్మీకంపోస్ట్‌కు డిమాండ్ చాలా ఎక్కువగా ఉంది, మార్కెట్ సరఫరా దానిని తీర్చలేకపోతుంది. సేంద్రీయ వ్యవసాయం పెరుగుతున్న కొద్దీ, భవిష్యత్తులో దీనికి డిమాండ్ పెరుగుతుంది.

## పాత స్ప్లెండర్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోండి.. కిట్ కేవలం రూ.35,000కే.. రేంజ్ ఎంతో తెలుసా?



పాత హీరో స్ప్లెండర్ బైక్ యజమానులకు శుభవార్త! కిట్ కేవలం రూ.35,000కే మీ బైక్‌ను ఎలక్ట్రిక్‌గా మార్చుకోవచ్చు. గోగో ఏ1 సంస్థ ఆర్టీవో ఆమోదిత కన్వర్షన్ కిట్‌ను రూపొందించింది. ఇది ఒకసారి ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణిస్తుంది. పెట్రోల్ ఖర్చుల నుండి ఉపశమనం పొందడానికి ఇది ఆర్థికంగా, పర్యావరణపరంగా మంచి ఎంపిక. భారతదేశంలో దశాబ్దాలుగా అనేక కుటుంబాలకు హీరో స్ప్లెండర్ బైక్ నమ్మకమైన వాహనంగా ఉంది. ఇప్పుడు ఆర్టీవో ఇచ్చిన కొత్త అనుమతితో, పాత స్ప్లెండర్ బైకులను ఎలక్ట్రిక్‌గా మార్చుకునే అవకాశం వచ్చింది. గోగో ఏ1 అనే సంస్థ స్ప్లెండర్ మోడల్స్ కోసం ప్రత్యేకంగా ఎలక్ట్రిక్ కన్వర్షన్ కిట్‌ను అభివృద్ధి చేసింది. ఈ ఆర్టీవో ఆమోదిత కిట్ సహాయంతో మీ పెట్రోల్ బైక్‌ను కిట్ ధర కేవలం రూ.35,000కే పూర్తిస్థాయి ఎలక్ట్రిక్ వాహనంగా మార్చుకోవచ్చు. అయితే మీ పాత బైక్ లో ఈ కిట్ ను అమర్చిన తర్వాత బైక్ ధర ఇంకా ఎక్కువగా ఉంటుందని గుర్తించుకోండి. ఈ ధర కేవలం కిట్ ధర మాత్రమే. ఈ కిట్ ఒక్కసారి పూర్తిగా ఛార్జ్ చేస్తే 151 కిలోమీటర్ల దూరం ప్రయాణించగలదు. ఇది రోజువారీ ప్రయాణాలకు, ఎక్కువ దూరాలకు కూడా అనుకూలంగా ఉంటుంది కొత్త ఎలక్ట్రిక్ బైక్ కొనడానికి లక్ష రూపాయలకు పైగా ఖర్చు చేయాల్సిన అవసరం లేకుండా, తక్కువ ఖర్చుతో మీ పాత బైక్‌ను అప్‌గ్రేడ్ చేసుకోవచ్చు. ఈ మార్పిడి పెట్రోల్ ఖర్చులను తగ్గించడమే కాకుండా, పర్యావరణ కాలుష్యాన్ని కూడా తగ్గిస్తుంది. గోగో ఏ1 దేశవ్యాప్తంగా 50కి పైగా ఫ్రాంచైజీలను ఏర్పాటు చేసి ఇన్‌స్టాలేషన్, సర్వీసింగ్ వంటి సేవలను అందిస్తోంది. అయితే భారతదేశంలో అత్యధికంగా అమ్ముడైన ద్విచక్ర వాహనాల్లో హీరో స్ప్లెండర్, స్ప్లెండర్ ప్లస్ బైకులు అగ్రస్థానంలో నిలుస్తాయి. దశాబ్దాలుగా లక్షలాది కుటుంబాలకు ఇవి నమ్మకమైన ప్రయాణ సాధనాలుగా ఉన్నాయి, వాటి మన్నిక, మైలేజ్ కారణంగా ప్రజల విశ్వాసాన్ని చూరగొన్నాయి. అయితే పెరుగుతున్న పెట్రోల్ ధరలు, ఈ పాత బైక్ యజమానులకు ఒక శుభవార్త అందింది.

## డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..



డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..కొత్త సంవత్సరం కొద్ది రోజుల్లో వచ్చేస్తోంది. దీంతో ఈ సంవత్సరంలో ఆర్థికంగా పూర్తి చేయాల్సిన పెండింగ్ పనులు చాలానే ఉన్నాయి. అందులో ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్ ఫైలింగ్ ఒకటి. డిసెంబర్ 31లోపు మీరు దాఖలు చేయకపోతే భారీగా నష్టపోవాల్సి ఉంటుంది. పూర్తి వివరాలు..

**డిసెంబర్ 31 లాస్ట్ డేట్.. ఆలోపు ఈ ఒక్క పని చేయకపోతే మీరు డబ్బులు పోగొట్టుకునే ఛాన్స్..**

డిసెంబర్ 31 వచ్చేస్తోంది. ఇంకో వారం రోజుల్లో ఈ ఏడాది ముగియనుంది. ఏడాది ముగిసేలోపు మన ఆర్థిక వ్యవహారాలకు సంబంధించి కొన్నింటికి గడువు ముగుస్తోంది. ఈ లోపు మీరు ఆ పనులు చేయకపోతే చాలా నష్టపోవాల్సి ఉంటుంది. మీకు రావాల్సిన డబ్బులను మీరు చేతులారా పోగొట్టుకున్నవారు అవుతారు. ఈ ఏడాది ముగియడానికి ఇంకా 8 రోజులు మాత్రమే మిగిలి ఉంది. మీరు ఉద్యోగులు లేదా వ్యాపారులు అయితే ఈ ఒక్క పని తప్పనిసరిగా చేయాల్సిందే. లేకపోతే కేంద్ర ప్రభుత్వం నుంచి మీకు రావాల్సిన డబ్బులు ఎప్పటికీ రావు. అదేంటంటే.. ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్.

**డిసెంబర్ 31తో గడువు ముగింపు**

ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ ఫైల్ చేయడానికి డిసెంబర్ 31 వరకు మాత్రమే గడువు ఉంది. ఆలస్య రుసుం చెల్లించి మీరు ఆ గడువులోగా ఫైల్ చేయాల్సి ఉంటుంది. ఒకవేళ ఆ తర్వాత మీరు ఫైల్ చేసినా కేంద్ర ప్రభుత్వం నుంచి వాపసు పొందలేరు. మీకు రావాల్సిన డబ్బులు ప్రభుత్వానికే వెళ్తాయి. 2024-25 ఆర్థిక సంవత్సరానికి సంబంధించిన రిటర్న్స్ ఇంకా ఫైల్ చేయకపోతే వెంటనే ఆ పని చేయండి. దీని వల్ల మీరు కట్టిన ట్యాక్స్ మనీ తిరిగి పొందుతారు. లేకపోతే మీకు నష్టమే.

**సెప్టెంబర్‌తో ముగిసిన గడువు**

ఎలాంటి ఛార్జీలు లేకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్(%ఖ=%) దాఖలు చేయడానికి సెప్టెంబర్ 16 వరకు కేంద్ర ప్రభుత్వం గడువు ఇచ్చింది. ఆ తర్వాత డిసెంబర్ 31 వరకు లేట్ ఛార్జీలు చెల్లించి ఐటీఆర్ దాఖలు చేసుకోవచ్చు. ఈ గడువు తర్వాత మీరు ఇక ట్యాక్స్ అమౌంట్‌ను క్లెయిమ్ చేసుకోరు. రూ.5 లక్షల కంటే తక్కువ ఆదాయం ఉన్నవారు రూ.వెయ్యి ఆలస్య రుసుం చెల్లించి దాఖలు చేయాలి. ఇక అంతకంటే ఎక్కువ ఇన్‌కమ్ ఉన్నవారు రూ.5 వేలు లేట్ ఫీజు చెల్లించాలి.

**వీటిని రెడీ చేసుకోండి**

ఐటీఆర్ దాఖలు చేయడానికి ముందుగా ఫారం 16, 26%AS ఫారంలను సిద్ధం చేసుకోవాలి. ఇక బ్యాంక్ స్టేట్మెంట్స్, ఎల్ఐసీ, పీపీఎఫ్ లాంటి పెట్టుబడి ఆధారాలు, ఇంటి రెంట్, లోన్ రసీదులు, బ్యాంక్ వడ్డీ సర్టిఫికేట్స్ వంటివి రెడీగా ఉంచుకోవాలి. ఇన్‌కమ్ ట్యాక్స్ వెబ్‌సైట్ incometax.govవెళ్లి ఈఫైలింగ్‌పై క్లి చేసి పాన్ వివరాలు ఇవ్వాలి. మీ ఆదాయానికి తగ్గట్లు అప్లికేషన్ ఫారంను పూర్తి చేసి సబ్మిట్ చేయాలి. రిటర్న్స్ దాఖలు చేసి 30 రోజుల్లోపే ఆధార్ ఓటీపీ, నెట్ బ్యాంకింగ్, డీ అకౌంట్ల వాటిని వెరిఫికేషన్ చేయాల్సి ఉంటుంది. ఈ ప్రక్రియ పూర్తి చేస్తేనే మీరు రిటర్న్స్ పొందగలిగే అవకాశం ఉంటుంది.

## షాకింగ్ న్యూస్.. ఒకేసారి రూ.2 వేలకుపైగా పెరిగిన బంగారం ధర.. ఇక కొనడం కష్టమే








బంగారం, వెండి ధరలు మంగళవారం భారీగా పెరిగాయి. తులం బంగారం లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. ఇక వెండి ధర రికార్డు స్థాయిలో పెరుగుతోంది. సోమవారం నుంచి బంగారం ధరలకు బ్రేకులు పడటం లేదు. భారీ స్థాయిలో పెరుగుతూ షాక్ ఇస్తున్నాయి.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.బంగారం ధరలు సోమవారం నుంచి భారీగా పెరుగుతున్నాయి. ఎవరూ ఊహించని స్థాయిలో మార్పులు చోటుచేసుకుంటున్నాయి. ఏకంగా వేలకు వేలు పెరుగతూ కొనుగోలు చేసేవారికి షాక్ ఇస్తున్నాయి. సోమవారం రూ.వెయ్యి వరకు పెరిగిన గోల్డ్ రేటు.. మంగళవారం ఏకంగా రూ.2400 పెరిగింది. తులం బంగారం రూ.లక్షా 40 వేల మార్క్‌కు చేరుకుంది. తెలుగు రాష్ట్రాల్లో మంగళవారం గోల్డ్ రేట్లు ఎలా ఉన్నాయో చూద్దాం.

హైదరాబాద్‌లో ఇవాళ 10 గ్రాముల 24 క్యారెట్ల ప్యూర్ గోల్డ్ రూ.1,38,550గా ఉంది. నిన్న ఈ ధర రూ.1,36,150గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2400 పెరిగింది. ఇక 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000గా వద్ద కొనసాగుతోంది. నిన్న ఈ ధర రూ.1,24,800గా ఉంది. నిన్నటితో పోలిస్తే ఏకంగా రూ.2200 పెరిగింది.విజయవాడలో 24 క్యారెట్ల తులం బంగారం రూ.1,38,550గా ఉంది. సోమవారం రూ.1,36,150 వద్ద ఉండగా.. నిన్నటితో పోలిస్తే రూ.2,400 పెరిగింది. 22 క్యారెట్ల గోల్డ్ రూ.1,27,000 వద్ద కొనసాగుతోంది. ఇక విశాఖపట్నంలో కూడా ఈ ధరలే కొనసాగుతున్నాయి.

## డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు..




2025వ సంవత్సరం ముగుస్తుండటంతో అందరీ నోట ఒకేమాట. కొత్త ఏడాదిని ఎలా సెలబ్రేట్ చేసుకోవాలి? అనే మాటలే వినిపిస్తున్నాయి. కానీ ప్రభుత్వాలు విధించిన డెడ్ లైన్ ప్రకారం మీరు కొన్ని పనులు చేయకపోతే కొత్త ఏడాదిలో ఇబ్బందులు ఎదుర్కొవాల్సి ఉంటుంది. అదేంటో ఇప్పుడు చూద్దాం.

**డిసెంబర్ 31 వరకే డెడ్‌లైన్.. ఇది చేయకపోతే కొత్త ఏడాదిలో బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు.. ఒకసారి చెక్ చేస్కోండి**

ఇండియాలో ఏ ఆర్థిక కార్యకలాపాలు నిర్వహించాలన్నా పాన్ కార్డు అనేది అవసరం. ఇది లేకుండా మనం ఎలాంటి ఆర్థిక లావాదేవీలు చేయలేము. అంతేకాకుండా అలాంటి సేవలు కూడా పొందలేము. దేశంలో ఆర్థిక వ్యవహారాలకు పాన్ కార్డు అనేది తప్పనిసరి. బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయడం దగ్గర నుంచి జీతం అందుకునే వరకు ఇలా పాన్ కార్డు అనేది ప్రతీదానికి ఉపయోగపడుతుంది. చిన్నపిల్లల నుంచి పెద్దవారి వరకు అందరికీ పాన్ కార్డు అవసరమే. ఆర్థిక విషయాలకే కూడా ఇది ప్రభుత్వ పథకాలు, ఇతర సేవలు పొందేందుకు ఓ గుర్తింపు పత్రంగా కూడా ఉపయోగపడుతుంది.పాన్ కార్డులను దుర్వినియోగం చేయకుండా ఉండేందుకు ఆధార్ కార్డుతో లింక్ చేసుకోవడాన్ని కేంద్ర ప్రభుత్వం తప్పనిసరి చేసింది. ఇందుకోసం డిసెంబర్ 31 వరకు డెడ్ లైన్ విధించింది. ఆలోపు ఆధార్‌తో పాన్‌ను లింక్ చేసుకోనివారు చాలా ఇబ్బందులు ఎదుర్కోవాల్సి ఉంటుంది. ఇప్పటివరకు ఇందుకు కేంద్రం అనేకసార్లు గడువు పొడిగించింది. ఈ సారి డెడ్ లైన్ పొడిగించే అవకాశం లేదని వార్తలు వినిపిస్తున్నాయి. అప్పటికీ చేసుకోవారిపై కఠిన చర్యలకు ఇన్‌కమ్ ట్యాక్స్ డిపార్ట్‌మెంట్స్ రెడీ అవుతోంది. పాన్ కార్డును రద్దు చేయడం లేదా ఇనాక్టివ్ చేయడం లాంటివి చేయనుందని తెలుస్తోంది.

**బ్యాంక్ అకౌంట్ ఓపెన్ చేయలేరు**

ఒకవేళ మీరు ఆధార్‌తో లింక్ చేయకపోతే పాన్ కార్డు రద్దవుతుంది. దీని వల్ల మీరు బ్యాంకింగ్ సేవలు ఉపయోగించుకోలేరు. కొత్త బ్యాంక్ అకౌంట్ తీసుకోవాలన్నా మీకు కుదరదు. డెబిట్, క్రెడిట్ కార్డులు, డీ మ్యాట్ అకౌంట్, లోన్లు, ఫిక్స్‌డ్ డిపాజిట్లు చేయడం, బీమా ప్రీమియం చెల్లింపులు వంటి సేవలు పొందలేరు,. అలాగే మీరు ఏదైనా కంపెనీలో ఉద్యోగం చేస్తుంటే జీతం పొందటంలో ఇబ్బందులు ఎదురుకావొచ్చు. ఇదే కాకుండా ఇన్‌కమ్ ట్యాక్స్ రిటర్న్స్ దాఖలు చేయలేరు. ఒకవేళ ముందే మీరు ఐటీఆర్ దాఖలు చేసి ఉన్నా.. ఇప్పుడు ఆ డబ్బులు పొందలేరు. రూ.50 వేల కంటే ఎక్కువ నగదు ట్రాన్సక్షన్లు చేయలేరు. ఇక స్టాక్ మార్కెట్లలో పెట్టుబడి పెట్టలేరు. అలాగే విదేశీ పర్యటన సమయంలో హోటళ్లు, రెస్టారెంట్లలో బిల్లు చెల్లింపులు చేయలేరు. మీ పాన్ కార్డు రద్దయితే ఒకరకంగా మీరు ఆర్థికంగా ఎలాంటి కార్యకలాపాలు నిర్వహించలేరు.

## బంగారం ధర రూ.3 లక్షల మార్కును దాటుతుందా? అమెరికన్ ఆర్థికవేత్త షాకింగ్ కామెంట్స్!




అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్..అమెరికన్ ఆర్థికవేత్త, అనుభవజ్ఞుడైన మార్కెట్ వ్యూహకర్త ఎడ్ యార్డేని బంగారం ధరల గురించి పెద్ద ప్రకటన చేశారు. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధరలు గణనీయంగా పెరుగుతాయని యార్డేని అంచనా వేశారు. సీఎన్‌బీసీ టీవీ నివేదిక ప్రకారం.. 2029 నాటికి అంతర్జాతీయ మార్కెట్లో బంగారం ధరలు ఔన్సుకు 10,000కి చేరుకోవచ్చని యార్డేని రీసెర్చ్ అధ్యక్షుడు ఎడ్ యార్డేని అన్నారు. అమెరికన్ స్టాక్ మార్కెట్‌లో ప్రముఖ సూచిక అయిన ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ కూడా ఆల్ టైమ్ గరిష్ట స్థాయికి చేరుకుంటుందని అంచనా వేస్తున్నారు. ప్రస్తుతం న్యూయార్క్‌లోని కామెక్స్‌లో అంతర్జాతీయ మార్కెట్ బంగారం ధర ఔన్సుకు 4400గా ఉంది. డిసెంబర్ 22న బంగారం ధరలు గరిష్ట స్థాయికి చేరుకున్నాయి. అదే 23న భారీగా పెరిగింది. ఈ పెరుగుదలకు కారణం యూఎస్ ఫెడరల్ రిజర్వ్ సమీప భవిష్యత్తులో వడ్డీ రేటును తగ్గిస్తుందనే అంచనా. బంగారాన్ని సురక్షితమైన పెట్టుబడి ఎంపికగా పరిగణిస్తారు. డాలర్ బలహీనపడటం కూడా బంగారం ధరలు పెరగడానికి ఒక కారణమని భావిస్తారు. 2025లో బంగారం ధరలు 67 శాతం పెరిగాయి.

**బంగారం రూ.3 లక్షలకు చేరుతుందా?**

అంతర్జాతీయంగా బంగారం ధర ఔన్సుకు %వి%4410. ఈ దశాబ్దం చివరి నాటికి బంగారం ధర ఔన్సుకు 10,000కి చేరుకుంటే, బంగారం ధర 127 శాతం పెరగవచ్చు. అంటే బంగారం ధర రెండున్నర రెట్లు పెరగవచ్చు. భారత మార్కెట్‌ను పరిగణనలోకి తీసుకుంటే, %వీజశ%లో బంగారం రేటు రూ. 135890. 2029 నాటికి ఇది 127 శాతం పెరిగితే, రేటు రూ. 3.08 లక్షలు అవుతుంది. యార్డేని ప్రకారం.. బంగారంలో పెట్టుబడి పెట్టడం చాలా ముఖ్యం. ఎందుకంటే బంగారం ధరలు పెరిగినప్పుడల్లా బంగారం పెట్టుబడిదారులకు ఆశించిన దానికంటే ఎక్కువ రాబడిని ఇచ్చింది. యార్డేనికి స్టాక్ మార్కెట్‌కు కూడా సానుకూల అంచనా ఉంది. ఎస్‌అండ్‌పి 500 ఇండెక్స్ 7700కి చేరుకోవచ్చని ఆయన అంచనా వేశారు.

**ఈరోజు బంగారం ధరలు:**

బులియన్ మార్కెట్లో బంగారం, వెండి ధరలు భారీగా పెరిగాయి. మంగళవారం వెండిపై ఏకంగా రూ. 4000 పెరిగి ప్రస్తుతం కిలో వెండి ధర రూ.2,23,000 వద్ద కొనసాగుతోంది. ఇక బంగారం ధర రూ.2400 పెరిగి తులం ధర రూ.1,38,550 వద్దకు చేరుకుంది.

ఆకాంక్ష
TGTEL/25/A1964
బుధవారం- 14 -జనవరి - 2026

## మే నెలలో పుట్టిన అమ్మాయిలు చాలా అట్రాక్టివ్ ఉంటారు..! రహస్యమేంటో బయటపెట్టిన నిపుణులు!!

21 నుంచి 23 సంవత్సరాలలోపు వయసుగల 5, 294 మహిళలపై జరిగిన ఒక అధ్యయనం.. మే నెలలో పుట్టిన వారు అట్రాక్టివ్ ఉంటారని వెల్లడించింది.



మే నెలలో పుట్టిన అమ్మాయిలు చాలా అట్రాక్టివ్ ఉంటారు..! రహస్యమేంటో బయటపెట్టిన నిపుణులు!!

ఫలానా అమ్మాయి ఎందుకో చాలా అట్రాక్ట్‌గా ఉందని మీరెప్పుడైనా భావించారా? మిగతా వారికంటే ఫలానా మహిళలో ఏదో ఆకర్షణ ఉందబ్బా అని ఎవరైనా పొగడటం విన్నారా? అయితే వారు దాదాపు మే నెలలో జన్మించిన వారై ఉంటారు! ఎందుకంటే ఈ నెలలో జన్మించిన మహిళలు వారి కలర్ నలుపైనా, తెలుపైనా హైట్ అండ్ వెయిట ఎలా ఉన్నా చూడ్డానికి మాత్రం.. మిగతా మహిళలతో పోల్చినప్పుడు ఆకర్షణీయంగా అనిపిస్తారని పోలండ్‌లోని యూనివర్సిటీ ఆఫ్ వ్రోక్లా నిర్వహించిన ఒక అధ్యయనం వెల్లడించింది. అందుకు గల కారణాలేమిటో ఇప్పుడు చూద్దాం.

### అధ్యయనం జరిగిందిలా..

బోర్న్ టు బీ బ్యూటిఫుల్ల అనే స్టడీలో భాగంగా రీసెర్చర్స్ అత్యధికమంది ప్రజలు ఏ విధమైన మహిళల్ని అట్రాక్టివ్ గలవారిగా భావిస్తారో తెలుసుకునేందుకు ప్రయత్నించారు. ఇందులో భాగంగా 21 నుంచి 23 సంవత్సరాలలోపు వయసుగల 5, 294 మహిళల సోషల్ మీడియా ఫొటోలను సైతం అంచనా వేశారు. ప్రత్యక్షంగా, ఆన్‌లైన్ వేదికగా పరిశీలనలు జరిపారు. ఈ సందర్భంగా తేలిందేమిటంటే.. మిగతా వారితో పోలిస్తే.. వసంతకాలం(మే నెల)లో పుట్టిన మహిళలు, శరదృతువులో (సెప్టెంబర్, నవంబర్) పుట్టినవారికంటే చాలా ఆకర్షణీయంగా ఉన్నట్లు రేటింగ్ పొందారు. ఇది ఆకర్షణను కొలిచే స్కేల్‌లో స్పష్టంగా కనిపించింది. మేలో పుట్టినవారి స్కోర్ 10.22గా ఉండగా, సెప్టెంబర్, అలాగే నవంబర్‌లో పుట్టినవారి అట్రాక్టివ్ రేటింగ్ 10.15 అండ్ 10.14గా ఉంది. అంటే మే నెలలో పుట్టినవారు అత్యంతక ఆకర్షణీయంగా ఉంటున్నారు.

### ఎందుకని అలా..

మే నెలలో పుట్టిన మహిళలు/అమ్మాయిలు సెప్టెంబర్, నవంబర్ నెలల్లో పుట్టినవారికంటే ఎక్కుక ఆకర్షణీయంగా అనిపించడానికి ముఖ్య కారణం.. వారి పుట్టిన సీజన్‌తో ముడిపడిన ఆరోగ్య ప్రయోజనాలేనని అధ్యయనం పేర్కొన్నది. రీసెర్చర్స్ చెప్పినట్లుగా.. వసంతకాలం(మే)లో పుట్టినవారు సహజంగానే పోషకాహారం, చలి, వేడి, డీహైడ్రేషన్ వంటివి సీజనల్ కారకాల వల్ల మెరుగైన ఆరోగ్యాన్ని కలిగి ఉంటారు. ముఖ్యంగా ఫిబ్రవరి నుంచి మే మధ్య పుట్టిన శిశువులు జన్మించిన తర్వాత రెండు నెలల వరకు బాలింతల్లో ఇమ్యూనోగ్లోబులిన్స్ (ఇమ్యూనిటీ ప్రోటీన్లు) వల్ల రోగనిరోధకత బలంగా ఉంటుంది. ఇది శిశువుల్లో డిసీజ్ రిస్క్‌ను తగ్గిస్తుంది. దీని వల్ల వారు పెరిగే కొద్దీ కూడా దీర్ఘకాలంలో శారీరక ఆకర్షణ పెరుగుతుంది. సెప్టెంబర్, అక్టోబర్, నవంబర్ వంటి నెలల్లో పుట్టినవారి కంటే కూడా మే నెలలో పుట్టిన వీరు చాలా తక్కువ హెల్త్ ప్రాబ్లమ్స్‌ను ఎదుర్కొంటారు. అమెరికన్ మెడికల్ ఇన్ఫర్మాటిక్స్ అసోసియేషన్ 2015 స్టడీ కూడా మే నెల పుట్టినవారిలో 55 రకాల డిసీజ్‌ల రిస్క్ తక్కువగా ఉంటుందని నిర్ధారించింది. మొత్తానికి ఈ థియరీల వెనుక శాస్త్రీయ కారణాలు ఉన్నట్లు అనిపించినప్పటికీ పూర్తిగా యూనివర్సల్ మాత్రం కాదు. ఎందుకంటే ఆకర్షణ జన్యువులు, లైఫ్‌స్టైల్ వంటి ఇతర కారకాలపై కూడా ఆధారపడి ఉంటుంది. పైగా సదరు అధ్యయనాలు ముఖ్యంగా పోలిష్ మహిళల( ౹ాశీశ్రీఅంష్త్ర ఔశీఎవఅ)పై ఆధారపడినవి. ఇటీవల తరచుగా వైరల్ అవుతున్నాయి.

## సెంచరీతో రెచ్చిపోయిన కేఎల్ రాహుల్..
## న్యూజిలాండ్ టార్గెట్ ఎంతంటే..?

భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డేలో కేఎస్ రాహుల్ అద్భుతమైన సెంచరితో రెచ్చిపోయాడు.

సెంచరీతో రెచ్చిపోయిన కేఎల్ రాహుల్.. న్యూజిలాండ్ టార్గెట్ ఎంతంటే..?



భారత్ న్యూజిలాండ్ జట్ల మధ్య జరుగుతున్న రెండో వన్డే కేఎల్ రాహుల్ (ఖా ఖుష్త్రబశ్రీ) అద్భుతమైన సెంచరితో రెచ్చిపోయాడు. రాజ్ కోట్ వేదికగా జరుగుతున్న ఈ మ్యాచులో టాస్ గెలిచిన న్యూజిలాండ్ జట్టు బౌలింగ్ ఎంచుకుంది. దీంతో మొదట బ్యాటింగ్ చేసిన భారత జట్టు మొదటి వికెట్ కు 70 పరుగుల భాగస్వామ్యాన్ని అందించింది. ఆ తర్వాత వెంట వెంటనే వికెట్లు కోల్పోగా ఐదో వికెట్ కు కేఎల్ రాహుల్, జడేజా కలిసి 73 పరుగుల బాగాస్వామ్యాన్ని నెలకొల్పారు. అనంతరం జడేజా 27 పరుగులకు అవుట్ కాగా నితీష్ కుమార్ రెడ్డితో కలిసి కేఎల్ రాహుల్ 53 పరుగుల భాగస్వామ్యం నెలకొల్పారు. ఈ క్రమంలో మొత్తం 92 బంతులను ఫేస్ చేసిన రాహుల్ 11 ఫోర్లు, 1 సిక్సర్ తో 112 పరుగులు చేసి, భారత్ భారీ స్కోర్ చేయడంలో కీలక పాత్ర పోషించాడు. భారత బ్యాటర్లలో రోహిత్ 25, గిల్ 56, కోహ్లీ 23, జడేజా 27, నితీష్ కుమార్ రెడ్డి 20 పరుగులతో రాణించారు. దీంతో భారత జట్టు నిర్ణీత 50 ఓవర్లలో 7 వికెట్లు కోల్పోయి 284 పరుగులు చేసింది. న్యూజిలాండ్ బౌలర్లలో క్రిష్టియన్ 3, జెమిసన్, జకర్రీ, లెనోక్స్, బాస్వెల్ ఒక్కో వికెట్ తీసుకున్నారు. ఈ మ్యాచులో న్యూజిలాండ్ విజయం సాధించాలంటే నిర్ణీత 50 ఓవర్లలో 285 పరుగులు చేయాల్సి ఉంది. మరి ఈ మ్యాచ్ లో ఏ జట్టు గెలుస్తుందో తెలియాలంటే మ్యాచ్ చివరి వరకు చూడాల్సిందే.

## చలికాలంలో బరువు పెరుగుతున్నారా?
## ఈ జాగ్రత్తలు తీసుకోవాలంటున్న నిపుణులు!

శరీరానికి ఎండ తగలకపోయినా బరువు పెరిగే అవకాశం ఉందట! – చిన్న చిన్న టిప్స్?తోనే పెద్ద మార్పును చూడొచ్చంటున్న ఎక్స్?పర్ట్స్?

చలి కాలంలో ఉదయం లేవడానికి మనసొప్పదు. దేహాన్ని బద్ధకం ఆవహిస్తుంది. దీనికి తోడు జలుబు, దగ్గు, కీళ్లు పట్టేయడం, చర్మం పొడిబారడం, శ్వాసకోశ సంబంధిత సమస్యలు వేధిస్తుంటాయి. అయితే, వీటితోపాటు ఈ సీజన్లో కొంతమంది బరువు పెరిగే అవకాశం కూడా ఉందంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో మన జీవనశైలిలో కొన్ని మార్పులు చేసుకుంటే బరువు అదుపులో ఉంటుందని చెబుతున్నారు. మరి, అదెలాగో ఇప్పుడు తెలుసుకుందాం!

### అదే కారణమా? :

ఈ కాలంలో చల్లటి వాతావరణం కారణంగా ఉదయాన్నే లేచి వ్యాయామం చేయడానికి శరీరం సహకరించదు. దీంతో ఫిట్‌నెస్ రొటీన్ అదుపు తప్పుతుందంటున్నారు నిపుణులు. ఇదిలాగే కొనసాగితే మన శరీరంలోకి చేరిన క్యాలరీలు కొవ్వుగా రూపాంతరం చెందుతాయని చెబుతున్నారు. ఫలితంగా, బరువు పెరుగుతామని తెలియజేస్తున్నారు. అందుకే, బరువును అదుపులో ఉంచుకోవాలంటే క్రమం తప్పకుండా వ్యాయామం చేయాలని సూచిస్తున్నారు. ఈ క్రమంలో మీ భాగస్వామి లేదా స్నేహితురాలిని మీతోపాటు కలిసి వ్యాయామం చేసేలా ప్రోత్సహించాలని పేర్కొంటున్నారు. తద్వారా వ్యాయామంపై ఆసక్తి పెరుగుతుందని సలహా ఇస్తున్నారు. ఆరోగ్యకరమైన బరువును నిర్వహించడానికి క్రమం తప్పకుండా వ్యాయామం చేయడం చాలా ముఖ్యమని అధ్యయనం పేర్కొంది.

### ఎండ తగలకపోయినా :

శీతాకాలంలో కొన్నిసార్లు శరీరానికి ఎండ తగలకపోవడం వల్ల 'సీజనల్ ఎఫెక్టివ్ డిజార్డర్ (౹ూఎఱ)' సమస్య తలెత్తే అవకాశం ఉందనిఅధ్యయనం పేర్కొంది. ఇదీ ఒక రకమైన డిప్రెషన్ లాంటిదంటున్నారు నిపుణులు. దీని కారణంగా ఆహారపు కోరికలు పెరగడం, ఫలితంగా మోతాదుకు మించి ఆహారం తీసుకుంటామని పేర్కొంటున్నారు. ఈ అలవాట్లు బరువు పెరిగేందుకు కారణమవుతాయని తెలియజేస్తున్నారు

## 'భారత్‌లో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడబోము' బంగ్లా మరోసారి స్పష్టం

టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌ల విషయంలో మారని బంగ్లాదేశ్ వైఖరి- భారత్‌లో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడబోమని పునరుద్ఘాటించిన బంగ్లాదేశ్ ఐసీసీతో జరిగిన తాజా సమావేశంలో తమ వైఖరిని స్పష్టం చేసిన బంగ్లాదేశ్



వచ్చే నెల భారత్‌లో జరిగే టీ-20 ప్రపంచ కప్పులో పాల్గొనడంపై బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు (దీజదీ) వైఖరి మారడం లేదు. భారత్‌లో మ్యాచ్‌లు ఆడబోమని మరోసారి తేల్చిచెప్పింది. ఐసీసీతో జరిగిన వీడియో కాన్ఫరెన్స్‌లో ఇదే విషయాన్ని స్పష్టం చేసినట్లు దీజదీ వెల్లడించింది. తాము ఆడే మ్యాచ్‌లను మరో దేశానికి తరలించాలన్న డిమాండ్‌ను పునఃపరిశీలించాలని బంగ్లాదేశ్‌ను ఐసీసీ కోరింది. భద్రతాపరమైన ఆందోళనలను మరోసారి ప్రస్తావిస్తూ ఈ విషయంలో తమ వైఖరి మారదని ఐసీసీకి చెప్పినట్లు దీజదీ తెలిపింది. తమ ఆటగాళ్ల భద్రతే తమకు ముఖ్యమని పేర్కొంది. టోర్నమెంట్ షెడ్యూల్ ఖరారు కావడం జట్లకు విమాన, హోటల్ గదుల టికెట్లు బుక్ చేయడంతో బీసీసీ తన వైఖరి పునఃపరిశీలించుకోవాలని ఐసీసీ విజ్ఞప్తి చేసింది. అయితే ఈ విషయంలో ఆమోదయోగ్యమైన పరిష్కారాల కోసం ఇరుపక్షాల చర్చలు కొనసాగుతాయని వెల్లడించింది. ఆటగాళ్ల భద్రతను కారణంగా చూపుతూ తమ మ్యాచ్‌లను మరో దేశానికి మార్చాలని కోరుతూ ఇప్పటికే పలుమార్లు ఐసీసీకి దీజదీ విజ్ఞప్తి చేసింది. ఐసీసీ ఆ విజ్ఞప్తులను తిరస్కరిస్తూ వస్తోంది. ఇదిలా ఉండగా, భారత్‌లో టీ20 ప్రపంచకప్ మ్యాచ్‌లు ఆడడంలో బంగ్లా ఆటగాళ్లకు భద్రత పరంగా ఏ ఇబ్బందీ ఉండదని ఐసీసీ ఓ నిర్ణయానికి వచ్చినట్లు సమాచారం. అయితే భారత్‌కు తమ ఆటగాళ్లను పంపలేమనడానికి బీసీబీ చెబుతున్న కారణాల పట్ల సంతృప్తి చెందలేదని తెలుస్తోంది. బంగ్లా ఆటగాళ్లకు భారత్‌లో ముప్పు వాటిల్లేందుకు ఆస్కారం పెద్దగా లేదని ఐసీసీ నివేదికలో తేలింది. ఇక ఫిబ్రవరి 7న ఆరంభమయ్యే టీ20 ప్రపంచకప్?నకు భారత్?తో పాటు శ్రీలంక ఆతిథ్యమిస్తోంది. షెడ్యూల్ ప్రకారం టీ20 ప్రపంచ కప్‌లో బంగ్లాదేశ్ ఈడెన్ గార్డెన్స్ వేదికగా ఫిబ్రవరి 7న వెస్టిండీస్, 9న ఇటలీ, 14న ఇంగ్లాండ్, 17న వాంఖడేలో నేపాల్‌తో మ్యాచ్‌లు ఆడాల్సి ఉంది. గతేడాది ఛాంపియన్స్? ట్రోఫీ కోసం టీమ్?ఇండియా తమ దేశానికి రానందుకు, ఈ టోర్నీ కోసం పాక్? జట్టు భారత్?లో పర్యటించడం లేదు. తన మ్యాచ్?లను శ్రీలంకలో ఆడబోతోంది. మరోవైపు, కొద్దిరోజులుగా భారత్?- బంగ్లా మధ్య దౌత్య సంబంధాలు దెబ్బతిన్నాయి. ఆ దేశంలో? హిందువులపై జరుగుతున్న దాడులు, ఈ క్రమంలో బంగ్లా పేసర్? ముస్తాఫిజుర్?ను ఐపీఎల్? జట్టు కోల్?కతా నైట్?రైడర్స్? వేలంలో ఎంచుకోవడంపై భారత అభిమానుల్లో తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. దీంతో బీసీసీఐ ఆదేశాల మేరకు కేకేఆర్? అతడిని విడుదల చేయడంతో, భారత్?లో? తమ ఆటగాళ్ల భద్రత మీద ఆందోళన వ్యక్తం చేస్తూ తమ మ్యాచ్?లను సైతం శ్రీలంకకు తరలించాలని బీసీబీ, ఐసీసీని కోరింది. కానీ, భారత్?లో పరిస్థితులు, బంగ్లా ఆటగాళ్ల భద్రతపై తమ ప్రతినిధులతో అధ్యయనం చేయించింది ఐసీసీ. ఈ నేపథ్యంలో ఆందోళన చెందాల్సిన అవసరం లేదని తేల్చి చెప్పింది. ఇదే విషయాన్ని బీసీబీకి స్పష్టం చేయనున్న నేపథ్యంలో బంగ్లా? జట్టు టీ20 ప్రపంచకప్? కోసం భారత్?కు రానున్నట్లు తెలుస్తోంది. టోర్నీని బహిష్కరిస్తే ఆ జట్టు మ్యాచ్?ల తాలూకు పాయింట్లు ప్రత్యర్థులకు వెళ్తాయి. అంతేకాదు ఐసీసీ క్రమశిక్షణ చర్యలు ఎదుర్కోవాల్సి వస్తుంది. అంతకుముందు, బంగ్లాదేశ్? పేసర్ ముస్తాఫిజుర్ రహమాన్?ను ఐపీఎల్? నుంచి తప్పించడంతో వివాదం ముదిరింది. భారత్ వేదికగా జరగనున్న టీ20 వరల్డ్?కప్ కోసం తమ జట్టును పంపేందుకు బంగ్లాదేశ్ క్రికెట్ బోర్డు నిరాకరించింది. తమ జట్టు మ్యాచ్?లను భారత్?లో కాకుండా శ్రీలంకకు షిఫ్ట్ చేయాలని ఐసీసీకి అధికారికంగా లేఖ రాసినట్లు బంగ్లా బోర్డు తెలిపినట్లు కథనాలు వెలువడ్డాయి. ఐపీఎల్ 2026 మినీ వేలంలో రికార్డు ధర రూ.9.2 కోట్లకు ముస్తాఫిజుర్?ను కేకేఆర్? దక్కించుకుంది. రెహమాన్ 2016లో ఐపీఎల్‌లోకి ఎంట్రీ ఇచ్చాడు. 60 మ్యాచ్‌లాడి 65 వికెట్లు తీశాడు. కాగా, బంగ్లాదేశ్‌లో హిందువులపై వరుస దాడులు జరుగుతున్న నేపథ్యంలో ఉద్రిక్త పరిస్థితులు నెలకొన్నాయి. ఈ క్రమంలోనే ఐపీఎల్‌లో బంగ్లాదేశ్ ఆటగాళ్లను తీసుకోవడంపై విమర్శలు వచ్చాయి. ఈ విషయంపై గురువారం బీసీసీఐ వర్గాలు స్పందించినట్లు వార్తలు వచ్చాయి.

## తరచూ కాళ్లలో "తిమ్మిర్లు" వస్తున్నాయా? మీ శరీరంలో ఏం జరుగుతుందో తెలుసా?

కాళ్లలో తిమ్మిర్లు రావడానికి అనేక కారణాలు – తీవ్రమైన కొద్దీ ప్రమాదకరమంటున్న నిపుణులు



ఎక్కువ సేపు ఒకే భంగిమలో కూర్చున్నప్పుడు లేదా పడుకున్నప్పుడు కాళ్లలో తిమ్మిర్లు రావటం లేదా కండరాలు పట్టేస్తుంటాయి. అలా జరిగినపుడు లేచి కాస్త అటుఇటు నడవగానే తిమ్మిర్ల బాధలు తొలగిపోతుంటాయి. అయితే, కొంతమందిలో కూర్చునే, పడుకునే భంగిమలతో నిమిత్తం లేకుండానే ఈ సమస్య వస్తుంటుంది. ఈ సమస్యను డీహైడ్రేషన్ లేదా అలసటగా భావించి నిర్లక్ష్యం చేస్తారు. కానీ, ఇది శరీరంలో ఉన్న తీవ్రమైన ఆరోగ్య సమస్యలకు సంకేతం కావచ్చంటున్నారు నిపుణులు. ఈ క్రమంలో ఎలాంటి ఆరోగ్య సమస్యల కారణంగా కాళ్లలో తిమ్మిర్లు వస్తాయో ఇప్పుడు తెలుసుకుందాం!

### పెరిఫెరల్ ఆర్టరీ డిసీజ్

నడుస్తున్నప్పుడు కాళ్లు పట్టేసి, ఆగగానే తగ్గిపోతుంటే అది రక్తనాళాల్లో అడ్డంకుల వల్ల వచ్చే ౹ాూణ కావచ్చు. ఈ సమస్య ఉన్నవారిలో కాళ్లలో తిమ్మిర్లు రావడం ఒక ప్రధాన లక్షణం. రక్తనాళాల్లో కొవ్వు నిల్వలు (ప్లేక్) పేరుకుపోవడం వల్ల కాళ్లకు రక్త ప్రసరణ తగ్గి, కండరాలకు తగినంత ఆక్సిజన్ అందకపోవడమే ప్రధాన కారణమని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఏ అధ్యయనం పేర్కొంది. దీనిని నిర్లక్ష్యం చేస్తే ప్రాణాపాయం లేదా కాలు తీసివేయాల్సిన పరిస్థితి రావచ్చు.

### సిరల లోపం :

ఈ సమస్య వల్ల కాళ్లు బరువుగా లేదా తిమ్మిర్లుగా అనిపించడం, నిలబడినప్పుడు తీవ్రమయ్యే నొప్పి వస్తుందని ఎవఎశ్రీఅఅవజూశ్రీబం అధ్యయనం పేర్కొంది. సిరల్లోని కవాటాలు సరిగ్గా పనిచేయనప్పుడు, రక్తం గుండెకు తిరిగి ప్రవహించలేక కాళ్లలోనే నిలిచిపోతుంది. దీనివల్ల రక్త ప్రసరణ మందగించి, నరాలపై ఒత్తిడి పెరగడం వల్ల తిమ్మిర్లు లేదా జలదరింపు అనుభూతి కలుగుతుందంటున్నారు నిపుణులు.

### ఎలక్ట్రోలైట్ సమస్యలు :

శరీరంలో ఎలక్ట్రోలైట్స్ సమతుల్యత దెబ్బతినడం వల్ల కాళ్లలో తిమ్మిర్లు, జలదరింపు, కండరాలు పట్టేయడం వంటి సమస్యలు వస్తాయంటున్నారు నిపుణులు. ముఖ్యంగా, మెగ్నీషియం, పొటాషియం లేదా క్యాల్షియం స్థాయిలు తగ్గినప్పుడు కండరాలు సరిగ్గా పనిచేయవని ఎవఎశ్రీఅఅవజూశ్రీబం అధ్యయనం పేర్కొంది. ముఖ్యంగా మూత్రవిసర్జన మందులు వాడేవారిలో ఇది కనిపిస్తుందట.

### నరాల సమస్యలు :

సయాటికా, న్యూరోపతి లేదా వెన్నెముకపై ఒత్తిడి వల్ల కూడా కాళ్లు పట్టేయవచ్చు. కండరాల నొప్పి కంటే మంట, తిమ్మిర్ల వంటి అనుభూతి కలిగితే అది నరాల సమస్య కావచ్చంటున్నారు నిపుణులు. ఎందుకంటే, నరాలు దెబ్బతిన్నప్పుడు లేదా వాటిపై ఒత్తిడి కలిగినప్పుడు మెదడుకు అందే సంకేతాలలో అంతరాయం కలిగి, తిమ్మిరి లేదా జలదరింపుగా అనిపిస్తుంది.

### మందుల ప్రభావం :

స్టాటిన్స్, ఆస్తమా మందులు, యాంటీ డిప్రెసెంట్స్ వంటి కొన్ని రకాల మందులు వాడటం వల్ల కూడా కాళ్లలో తిమ్మిర్లు రావచ్చు. కొత్త మందులు మొదలుపెట్టిన తర్వాత ఇలా జరిగితే డాక్టర్లను సంప్రదించాలని నిపుణులు సూచిస్తున్నారు. మితిమీరిన శ్రమ, తగినంత విశ్రాంతి లేకపోవడం: ఎక్కువ సేపు నిలబడి పనిచేయడం, కఠినమైన వ్యాయామాలు, సరైన నిద్ర లేకపోవడం వల్ల కండరాలు బిగుసుకుపోయి నొప్పి వస్తుందంటున్నారు నిపుణులు.

### ఇతర కారణాలు :

థైరాయిడ్ సమస్యలు, రక్తహీనత, విటమిన్ బి12, డి లోపం వల్ల కండరాలు త్వరగా అలసిపోయి తిమ్మిర్లు వస్తాయి. బి12 లోపం వల్ల పాదాల్లో సూదులతో పొడిచినట్లు తిమ్మిరిగా లేదా జలదరింపుగా అనిపిస్తుందని ఎశ్రీవజవశ్రీఖఅఎశ్రీఅఅఏ అధ్యయనం పేర్కొంది. ఇక్కడ మీకు అందించిన ఆరోగ్య సమాచారం, సూచనలు అన్నీ మీ అవగాహన కోసం మాత్రమే. శాస్త్ర పరిశోధనలు, అధ్యయనాలు, వైద్య, ఆరోగ్య నిపుణుల సూచనల ప్రకారమే మేము ఈ సమాచారాన్ని అందిస్తున్నాం. వీటిని పాటించే ముందు కచ్చితంగా మీ వ్యక్తిగత వైద్యుల సలహాలు తీసుకోవడమే మంచిది.

## సవాళ్లకు సిద్ధం

భారత చాంపియన్ రెజ్లర్ అంతిమ్ పంఘాల్ గురువారం మొదలయ్యే ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) సవాళ్లకు సిద్ధమని ప్రకటించింది. కొరకరాని విదేశీ రెజ్లర్లపై ఎప్పటి నుంచో దృష్టి సారించినట్లు చెప్పింది. మన రెజ్లర్లకు జాతీయ శిబిరాలు మెలకువలు నేర్పిస్తే... విదేశాల్లో శిక్షణ విదేశీ రెజ్లర్లను దీటుగా ఎదుర్కొనే స్థైర్యాన్నిస్తుందని చెప్పుకొచ్చింది.



**న్యూఢిల్లీ:**
రోజుల వ్యవధిలోనే మొదలయ్యే పీడబ్ల్యూఎల్ కోసం పక్కా ప్రణాళికలతో బరిలోకి దిగేందుకు సిద్ధమయ్యానని భారత స్టార్ మహిళా రెజ్లర్ అంతిమ్ పంఘాల్ తెలిపింది. 53 కేజీల కేటగిరీలో జూనియర్, సీనియర్ అంతర్జాతీయ స్థాయిల్లో ఇదివరకే నిరూపించుకున్న అంతిమ్ ఇప్పుడు కొత్త తరహా లీగ్ 'పట్టు'కు సై అంటోంది. 17 ఏళ్ల వయసులోనే 2022లో అండర్--20 ప్రపంచ చాంపియన్‌గా నిలిచిన ఆమె ఆ మరుసటి ఏడాది టైటిల్ నిలబెట్టుకుంది. ప్రపంచ ఛాంపియన్?షిప్ లో రెండు కాంస్యాలు నెగ్గిన ఆమె.. 2022 ఆసియా క్రీడల్లోనూ కాంస్య పతకంతో మెరిసింది. 21 ఏళ్ల ఈ స్టార్ రెజ్లర్ తనకు ఎదురయ్యే మింగుడు పడని విదేశీ రెజ్లర్లపై ఓ కన్నేసినట్లు చెప్పింది. జపాన్ దిగ్గజ రెజ్లర్ యుయ్ సుసాకి పోటీల వీడియోలను ఫోన్‌లో తరచూ చూస్తానని చెప్పుకొచ్చింది. తన కెరీర్‌లోనే ఓటమి ఎరుగని సుసాకిపై పారిస్ ఒలింపిక్స్‌లో భారత రెజ్లర్ వినేశ్ ఫొగాట్ సంచలన విజయం సాధించిన సంగతి తెలిసిందే. ఇలా మేటి రెజ్లర్లను ఓడించే సత్తా మనకుందని 2023లో కేంద్ర ప్రభుత్వం నుంచి 'అర్జున అవార్డు' అందుకున్న అంతిమ్ చెప్పుకొచ్చింది. బౌట్‌కు ముందు ఎన్నో ఆలోచనలు చుట్టూ తిరుగుతూనే ఉంటాయని, అయితే బౌట్ కోసం మ్యాట్ మీదిగి దిగగానే మైండ్ ఒక్కసారిగా 'పోరాటం'పైనే పడుతుందని, దీంతో... గెలుపోటముల ఆలోచనేది గుర్తుకురాదని, వంద శాతం కుస్తీపట్టడం గురించే ఆలోచిస్తానని అంతిమ్ వివరించింది. ప్రొ రెజ్లింగ్ లీగ్ (పీడబ్ల్యూఎల్) ఈ నెల 15 నుంచి నోయిడా ఇండోర్ స్టేడియంలో జరుగుతుంది. ఈ సందర్భంగా ఓ ఇంటర్వ్యూలో ఆమె తన మనోభావాలను ఇలా పంచుకుంది.

### అర కోటి... అస్సలు ఊహించలేదు!

'పీడబ్ల్యూఎల్ వేలంలో ఈ స్థాయి మొత్తం లభిస్తుందని అస్సలు ఊహించనేలేదు. నేనే కాదు... మా కుటుంబసభ్యులెవరూ ఇంత మొత్తం వస్తుందని అనుకోలేదు. నిజానికి నాకు సుమారు రూ. 30 లక్షలకు అటు ఇటుగా వస్తుందనే ఆశించాను. పెరిగినా దీనికి కాస్తే ఎక్కువ రావొచ్చని అనుకున్నా! కానీ ఏకంగా రూ. 50 లక్షలు దక్కుతాయని ఏమాత్రం ఊహించలేదు. వేలం జరుగుతుండగా నేను ఆలయానికి వెళ్లాను. యూపీ డామినేటర్స్ నన్ను అంత మొత్తానికి కొనుగోలు చేసిందని తెలియగానే దేవుడికి మనస్ఫూర్తిగా కృతజ్ఞతలు తెలిపాను. హరియాణాకు చెందిన నేను కెరీర్ ఆసాంతం ఈ రాష్ట్రానికే ప్రాతినిధ్యం వహిస్తున్నప్పటికీ ఎందుకనో ఈ లీగ్‌లో మాత్రం యూపీ తరఫునే ఆడాలని గట్టిగా అనుకున్నా'.

### మరింత పట్టుదలతో...

'సీనియర్ రెజ్లర్ వినేశ్ ఫొగాట్ మరింత పట్టుదలతో, రెట్టించిన ఉత్సాహంతో పునరాగమనం చేస్తుంది. ఆమె రిటైర్మెంట్‌ను పక్కనబెట్టడం శుభపరిణామం. నాకంటే ఆమె ఎంతో అనుభవజ్ఞురాలైన రెజ్లర్. ఆమె వస్తుందంటేనే చెమటోడ్చేందుకు సిద్ధమైందని అర్థం. ఏ ప్లేయర్ అయినా సరే పోరాడేతత్వం, మనోధైర్యం బలంగా ఉంటేనే పునరాగమనం చేస్తారు. మన వినేశ్ కూడా అంతే! ఇక నేను పోటీపడే 53 కేజీల కేటగిరీ నాకు మాత్రమే సొంతం కాదు. ఎవరైనా పోటీపడొచ్చు. ఏ కేటగిరీ సరైందో పోటీ పడే అథ్లెట్‌కే బాగా తెలుస్తుంది. అందులో ఎంతగా కష్టపడగలదో, ఏ రకంగా గెలుస్తుందో, దేనివల్ల ఓడిపోతోందో ఆ విభాగానికి చెందిన అథ్లెట్‌కే బాగా తెలుస్తుంది'.

### సీనియర్ స్థాయికి ఎదగగానే...

'జూనియర్ నుంచి సీనియర్ స్థాయి పోటీల్లో బరిలోకి దిగుతుంటే మన పరిణతి కూడా పెరుగుతుంది. జూనియర్స్‌లో ఒకట్రెండు పాయింట్లు ఓడితే నిరాశ ఆవహించేది. కానీ ఇప్పుడు పూర్తిగా అర్థం చేసుకోగలుగుతున్నా. ఒకట్రెండు పాయింట్లు కాదు... ఆడాల్సింది ఆరు నిమిషాలు. ఒకటి అర కోల్పోయినా ప్రత్యర్థి పట్టుపట్టేందుకు, పైచేయి సాధించేందుకు మన చేతిలో సమయమైతే ఉంటుంది. ఇప్పుడు నా ట్రెయినింగ్ కూడా మారింది. అంతేకాదు... మళ్లీ నేను కోచ్ సియరామ్ దహియాతో శిక్షణ తీసుకోవడం నన్ను మరింత మెరుగుపరిచింది. దహియా మార్గదర్శకంలో అనవసర ఒత్తిడి తగ్గించుకొని త్వరితగతిన పుంజుకోవడంపై ఎక్కువగా దృష్టి సారించాను. అదేపనిగా లేదంటే మితిమీరిన శిక్షణ కూడా తగదని కోచ్‌లు వారిస్తారు. మ్యాట్‌పై ఎప్పుడు కుస్తీ పట్టాలో... వద్దో మేము, కోచ్, ఫిజియో కలిసి నిర్ణయించుకుంటాం. అనుకూల వాతావరణాన్ని సృష్టించుకుంటాం'.

### విదేశీ శిక్షణ కీలకం

'జాతీయ శిబిరాలు రెజ్లర్లను దీటుగా సన్నద్ధపరుస్తున్నాయి. అలాగని విదేశాల్లో శిక్షణ అనవసరం అనుకుంటే పొరపాటు. అది కూడా రెజ్లర్లకు కీలకమైన వేదిక. మేమంతా కూడా సహచరులతో కుస్తీ పట్టడం ద్వారానే నేర్చుకున్నాం. అంటే మా మధ్య ఎలాంటి పోటీ ఉంటుందో, ఎవరి సత్తా ఎంటో మాకు బాగా తెలుసు. జాతీయ శిబిరాల్లో ఇదే జరుగుతుంది. కానీ విదేశీ రెజ్లర్లు మాలానే ఉంటారని అనుకోలేం. వారిలో వేగం ఎక్కువ. అలాంటి వారితో అడపాదడపా విదేశాల్లో శిక్షణ ఏర్పాటు చేస్తే ఈ అనుభవం అంతర్జాతీయ పోటీలకు బాగా ఉపయోగపడుతుంది'.

## మహిళల సాధికారత, సమాన హక్కుల కోసం ఐద్వా ముగ్గుల పోటీలు...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 14** :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని 23వ వార్డు రాఘవేంద్ర కాలనీలో ఐద్వా ఆధ్వర్యంలో ముగ్గుల పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. ఈ కార్యక్రమంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఐద్వా రాష్ట్ర సహాయ కార్యదర్శి కందికొండ గీత మాట్లాడుతూ, మన సంస్కృతి, సాంప్రదాయాలను కాపాడుకోవడమే కాకుండా మహిళల సాధికారతపై కేంద్రీకరించాల్సిన అవసరం ఉందని పేర్కొన్నారు.కందికొండ గీత మాట్లాడుతూ, "మహిళల్లో, పిల్లల్లో సృజనాత్మక శక్తి ఎంతో ఉంది. దీన్ని వెలికి తీయడానికి ఈ వంటి పోటీలూ కార్యక్రమాలూ ఒక భాగం. ఆడపిల్లల్ని పుట్టించండి, చదువండి, ఎదగనివ్వండి, బ్రతకనివ్వండి" అని చెప్పారు. అలాగే, ఆడపిల్లలపై జరుగుతున్న అన్యాయాలను వ్యతిరేకించాల్సిన అవసరాన్ని కూడా గుర్తు చేశారు. పేద, ఆర్థికంగా వెనుకబడిన వర్గాల వారికి ప్రభుత్వాల ద్వారా ఉచిత విద్య మరియు వైద్య సేవలు అందించాల్సిన అవసరం ఉందని గీత చెప్పారు.సమాన పనికి సమాన వేతనం మహిళలకు కూడా ఉండాలి. ఇంట్లో గృహిణిలు చేస్తున్న కష్టం గుర్తించబడాలి. మహిళల హక్కులు, చదువు, ఉద్యోగం, భూమిపై హక్కులు నిదానంగా అమలు చేయాలి" అని గీత గంభీరంగా అభ్యర్థించారు. ఇవ్వబడిన సూచనల్లో మహిళలను వంటింటికే పరిమితం చేయాలనే కుదుపు మనోవ్యవహారాన్ని మహిళలు ఐక్యంగా తిప్పికొట్టాలి అని గీత గుర్తుచేశారు.ఈ ముగ్గుల పోటీలను నిర్మల టీచర్ న్యాయ నిర్ణేతగా నిర్వహించారు. కార్యక్రమంలో సిఐటియు జిల్లా కార్యదర్శి ఆర్. శ్రీనివాసులు, కాలనీవాసులు అంజనమ్మ, నవనీత, స్వాతి, మల్లీశ్వరి, యామిని, ఉమా, ఉష, శ్రీదేవి తదితరులు పాల్గొన్నారు.







## సుందిళ్ల దేవస్థాన డైరెక్టర్ ను సన్మానించిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు...



రామగిరి/**ఆకాంక్ష జనవరి 14** :రామగిరి మండలం సెంటినరీ కాలనీకి చెందిన పురిగిరి క్షత్రియ పెరిక సంఘం రాష్ట్ర సహాయ కార్యదర్శి, ఆర్జీ -3 ఐఎన్టియుసి బ్రాంచ్ సెక్రటరీ నరేడ్ల శ్రీనివాసరావు ఇటీవల సుందిళ్లలోని శ్రీ లక్ష్మీనరసింహస్వామి దేవస్థానానికి డైరెక్టర్ గా నూతన పదవి బాధ్యతలు చేపట్టిన సందర్భంగా బుధవారం ఆయన నివాసంలో పురిగిరి క్షత్రియ పెరిక సంఘం నాయకులు, టౌన్ అధ్యక్షులు ఉగ్గే కుమార్ ఆధ్వర్యంలో శాలువాతో సత్కరించి ఘనంగా సన్మానం చేయడం జరిగింది. భవిష్యత్తులో మరెన్నో ఉన్నత పదవులు చేపట్టాలని రాజకీయంగా ఎదగాలని తోటి నాయకులు ఆకాంక్షిస్తూ అభినందించారు. ఈ కార్యక్రమంలో టౌన్ ప్రధాన కార్యదర్శి దొమ్మటి రవీందర్, ఉపాధ్యక్షులు దుండే రాజేందర్, మార్త సతీష్, నాయకులు బుద్దే ఉదయ్, కొట్టే భీమయ్య, చింతం మహేందర్, బుద్దే సదానందం, దురిశెట్టి మొగిలి, సందెల కుమారస్వామి, శ్రీరాముల రవీందర్, దుమ్మటి కిరణ్ కుమార్, చింతం కిరణ్ కుమార్, ఉగ్గే కొమురయ్య తదితరులు పాల్గొన్నారు.

## రామ్ సాగర్ గ్రామంలో సంక్రాంతి వాలీబాల్ పోటీలు...



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 14** :సంక్రాంతి వేడుకల సందర్భంగా రామ్ సాగర్ గ్రామంలో వాలీబాల్ పోటీలు ఘనంగా నిర్వహించబడ్డాయి. గ్రామ సర్పంచి గారి ఆధ్వర్యంలో జరిగే ఈ క్రీడా కార్యక్రమానికి రామ్ సాగర్ యువతతో పాటు పక్కనుండి వచ్చిన వివిధ గ్రామాల నుంచి రెండు జట్లు పాల్గొని ఉత్సాహపూర్వకంగా పోటీపడ్డాయి. రామ్ సాగర్ వాలీబాల్ స్టేడియంలో జరిగిన పోటీలలో వేరియన్ టీం విజేతగా నిలిచింది. అదే సమయంలో అంబేద్కర్ టీం రన్నర్ అప్ అవుతూ, అందరిని ఆకట్టే ప్రదర్శనను కనబరిచింది. ప్రతి మ్యాచ్‌లోని ఉత్సాహభరిత గేమ్, క్రీడాకారుల శ్రమ మరియు సమన్వయం ప్రేక్షకులను గర్వింపజేసింది.ఈ ఘన విజయాన్ని సాధించిన జట్లను రామ్ సాగర్ సర్పంచి గారు అభినందించారు. విజేతలకు సర్పంచి గారు బహుమతులు మరియు శుభాకాంక్షలు అందజేయడం జరిగింది. సర్పంచి గారు మాట్లాడుతూ, ఇలాంటి క్రీడా కార్యక్రమాలు గ్రామ యువతలో ఉత్సాహాన్ని పెంచడం, సమూహ స్ఫూర్తిని పెంపొందించడం లో సహాయపడతాయని తెలిపారు.

## శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయ 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఈనెల 19 నుంచి 23 వరకు...



నాగర్ కర్నూల్/ఆకాంక్ష జనవరి 14 :నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రం కొల్లాపూర్ చౌరస్తా సమీపంలోని శ్రీ జ్ఞాన సరస్వతి దేవాలయంలో ఈనెల 19వ తేదీ నుండి 23వ తేదీ వరకు 15వ వార్షిక బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహించనున్నట్లు దేవాలయ అధ్యక్షులు ఆకారపు విశ్వనాథం, ప్రధాన కార్యదర్శి ఎలిమే ఈశ్వరయ్యలు తెలిపారు. గత 14 సంవత్సరాలుగా ప్రతిరోజు గోపూజ, అమ్మవారి త్రికాల పూజలు కొనసాగుతున్నట్లు వారు తెలిపారు.వార్షిక బ్రహ్మోత్సవాల్లో భాగంగా ఈనెల 19న మహాభిషేకం, అఖండ దీపారాధన, గోపూజ, గణపతి పూజ, పుణ్యావాచనం, రక్షాబంధనం, పంచగవ్య ప్రాశనం, మండపారాధన, నవగ్రహ మండప అంకురార్పణ, గణపతి హోమం వంటి ప్రత్యేక కార్యక్రమాలు జరుగనున్నాయి.20వ తేదీన మంగళవారం సరస్వతి అమ్మవారికి మూలవిరాట్‌కు సామూహిక అభిషేకాలు, గోకల్యాణం, తులాభారం, "ఓం శ్రీ రక్ష" కోలాట బృందం ద్వారా సాంస్కృతిక కార్యక్రమాలు నిర్వహించనున్నారు. 21వ తేదీన బుధవారం పాఠశాల విద్యార్థులచే ఉత్సవ విగ్రహానికి సామూహిక అభిషేకాలు, శ్రీ గాయత్రి హోమం, దైవభక్తి మరియు దేశభక్తి పాటల కచేరీని నిర్వహిస్తారు.22వ తేదీన గురువారం శ్రీ గురు దత్తాత్రేయ హోమం, ఉదయం 9 గంటలకు చండి హోమం, సాయంత్రం 4 గంటలకు రథోత్సవం నిర్వహించబడనుంది. 23వ తేదీ మాఘ శుక్ల పంచమి సందర్భంగా అమ్మవారి జన్మదినోత్సవం, బాలగోమాతకు డోలారోహణం, ప్రత్యేక అక్షరాభ్యాసాలు మరియు ఇతర ప్రత్యేక కార్యక్రమాలు ఉండనున్నాయి. చిన్నారుల అక్షరాభ్యాసాల కోసం తల్లిదండ్రులు ముందుగా రిజర్వేషన్ చేసుకోవాలని సూచించారు.ఈ వార్షికోత్సవాలలో గణపతి హోమం, చండి హోమం, గాయత్రి హోమం, నవగ్రహ హోమం, గోకల్యాణం వంటి ప్రత్యేక కార్యక్రమాలలో పాల్గొనే భక్తులు, దంపతులు సాంప్రదాయ దుస్తులు ధరించాలని దేవాలయ అధికారులు కోరారు. వివరాల కోసం 6301083132, 9949031319 నంబర్లలో సంప్రదించవచ్చని వారు తెలిపారు. ప్రతిరోజు మధ్యాహ్నం 12 గంటలకు అమ్మవారికి పల్లకి సేవ, మరియు భక్తులకు ఉచిత నిత్య అన్నప్రసాదం కూడా అందించబడుతుందని వారు తెలిపారు. వారు ఈ ప్రాంత భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని అమ్మవారి కృపకు పాత్రులుగా అవ్వాలని ఆశించారు.

## నాగర్‌కర్నూలు జిల్లా కళా సేవకుడు రవిశంకర్...

### వైద్య సేవలతో పాటు కళామతల్లికి అంకితమైన జీవితం...







నాగర్‌కర్నూల్/**ఆకాంక్ష జనవరి 14** :నాగర్‌కర్నూలు జిల్లా లింగాల మండలానికి చెందిన డాక్టర్ రవి శంకర్ ప్రజాసేవ, కళాసేవ రెండింటినీ సమన్వయం చేస్తూ అరుదైన ఆదర్శంగా నిలుస్తున్నారు. డాక్టర్‌గా బాధ్యతాయుతమైన విధులు నిర్వహిస్తూనే, కళారంగంపై అపారమైన మక్కువతో కళామతల్లికి సేవలందించడం ఆయన ప్రత్యేకత. వైద్య వృత్తిలో పదోన్నతులు సాధిస్తున్నప్పటికీ, పేదల పట్ల చూపే మానవీయతను, సమాజం పట్ల ఉన్న బాధ్యతను ఎక్కడా మరచిపోని వ్యక్తిత్వం ఆయనది.లింగాల మండలంలోని తండాలో నిరుపేద కుటుంబంలో జన్మించిన రవి శంకర్, కష్టాలను ఎదుర్కొంటూ చదువును కొనసాగించి డాక్టర్‌గా ఎదగడం అనేక యువతకు స్ఫూర్తిదాయకం. ప్రస్తుతం సొంత జిల్లా నాగర్‌కర్నూలులోని ప్రభుత్వ జనరల్ ఆస్పత్రిలో సివిల్ సర్జన్ ఆర్‌ఎంఓగా విధులు నిర్వహిస్తూ ప్రజలకు నాణ్యమైన వైద్య సేవలు అందిస్తున్నారు. ప్రభుత్వ ఆస్పత్రుల్లో సేవలందించడం ద్వారా పేదలకు అండగా నిలవడమే తన లక్ష్యమని ఆయన పలుమార్లు స్పష్టం చేశారు. వైద్యుడిగా తన విధులను నిబద్ధతతో నిర్వర్తిస్తూనే, కళారంగంలోనూ తన ప్రత్యేక ముద్ర వేశారు. రాష్ట్రస్థాయిలో స్వరం మధురిమ కల్చరల్ అకాడమీలో ప్రదర్శనలు ఇస్తూ, తన గాత్రంతో ప్రేక్షకులను మంత్రముగ్ధులను చేశారు. ముఖ్యంగా ఘంటసాల గారి అమరగీతాలను భావోద్వేగంతో, స్వచ్ఛమైన శైలిలో పాడుతూ శ్రోతల మనసులను కదిలించారు. సాంస్కృతిక కార్యక్రమాల్లో చురుకైన భాగస్వామ్యంతో కళారంగానికి సేవలందిస్తున్నారు.సంఘసేవ పట్ల కూడా ఆయనకు అపారమైన నిబద్ధత ఉంది. విధుల మధ్యలో అవకాశం దొరికిన ప్రతిసారీ సంఘసేవ కార్యక్రమాల్లో పాల్గొనడం ఆయనకు నిత్యకృత్యంగా మారింది. డబ్బు ఆశించకుండా ఉచిత వైద్య సేవలు అందిస్తూ "పేదల డాక్టరుగా మంచి పేరు సంపాదించారు. భక్తి భావం, ఆప్యాయతతో పలకరించే స్వభావం, మృదువైన మాటతీరు ఆయనను ప్రజలకు మరింత చేరువ చేసింది. డాక్టర్‌గా సేవలు ప్రారంభించిన నాటి నుంచి ఇప్పటి వరకు ఉత్తమ అధికారిగా ప్రశంసలు అందుకుంటూ ప్రత్యేక గుర్తింపు పొందారు. గత ప్రభుత్వంలో హరీష్ రావు, నిరంజన్ రెడ్డి, పలువురు ఎమ్మెల్యేలు, అనేకమంది జిల్లా కలెక్టర్ల చేతుల మీదుగా అవార్డులు, ప్రశంసా పత్రాలు అందుకోవడం ఆయన సేవలకు నిదర్శనం. వైద్య సేవలతో పాటు కళాసేవను సమర్థంగా కొనసాగిస్తున్న అరుదైన వ్యక్తిగా గుర్తింపు తెచ్చుకున్నారు.కళామతల్లికి చేస్తున్న సేవలకు గుర్తింపుగా జాతీయ స్థాయిలో స్వరం మధురిమ కల్చరల్ సంస్థ ద్వారా గౌతమి స్వర్ణ నంది అవార్డుతో సత్కరించబడటం ఆయన జీవితంలో మరో మైలురాయి. ఈ అవార్డు ఆయన కళాప్రతిభకు, సమాజ సేవకు దక్కిన గౌరవంగా పలువురు అభిప్రాయ పడుతున్నారు.వైద్యుడిగా,కళాకారుడిగా, సంఘసేవకుడిగా మూడు రంగాల్లోనూ సమతూకంగా ముందుకు సాగుతున్న డాక్టర్ రవి శంకర్ జీవితం యువతకు ఆదర్శం. ప్రజల ఆరోగ్యం, సంస్కృతి, సామాజిక బాధ్యత అనే మూడు విలువలను ఒకే జీవితంలో ఆచరిస్తూ, నాగర్‌కర్నూలు జిల్లాకు గర్వకారణంగా నిలుస్తున్న కళా సేవకుడు రవిశంకర్ సేవలు మరింత విస్తరించాలని పలువురు ఆకాంక్షిస్తున్నారు.

## అవినీతి రహిత తెలంగాణ సాధ్యమేనా?

**2025 కాలంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గణాంకాలను పరిశీలిస్తే వ్యవస్థలో పేరుకుపోయిన ఈ కాలుష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది.**

**అవినీతి రహిత తెలంగాణ సాధ్యమేనా?**




అవినీతి సమాజాన్ని పట్టి పీడించే ఒక క్యాన్సర్ వ్యాధి లాంటిది. ప్రజాస్వామ్య మూలస్తంభాలను బలహీనపరిచే ఈ జాడ్యాన్ని నిర్మూలించడం కేవలం ప్రభుత్వ బాధ్యత మాత్రమే కాదు, అది ప్రతి పౌరుడి నైతిక కర్తవ్యం. తెలంగాణ రాష్ట్రం ఏర్పడిన తర్వాత పారదర్శక పాలన దిశగా అడుగులు వేస్తున్నప్పటికీ క్షేత్రస్థాయిలో అవినీతి ఇంకా వేళ్లూనుకునే ఉంది. 2025 కాలంలో తెలంగాణ అవినీతి నిరోధక శాఖ గణాంకాలను పరిశీలిస్తే వ్యవస్థలో పేరుకుపోయిన ఈ కాలుష్యం ఏ స్థాయిలో ఉందో అర్థమవుతుంది. చట్టపరమైన లొసుగులు, పరిపాలనా పరమైన జాప్యం వంటి అంశాలు ఈ జాడ్యానికి ఊతాన్నిస్తున్నాయి.

### చారిత్రక నేపథ్యం ఆధునిక సవాళ్లు

చరిత్రను పరిశీలిస్తే కౌటిల్యుడి అర్థశాస్త్రం కాలం నుండే అవినీతి ప్రస్తావన ఉంది. ఆధునిక కాలంలో అధికార వికేంద్రీకరణ జరిగినప్పటికీ అధికార దుర్వినియోగం అనేది ఒక ప్రధాన సమస్యగా మారింది. సంక్లిష్టమైన పరిపాలనా పద్ధతులు, జాప్యంతో కూడిన ఫైళ్ల కదలిక, పారదర్శకత లేని వ్యవస్థలే నేటి అవినీతికి ప్రధాన కారణాలుగా నిలుస్తున్నాయి. ప్రపంచీకరణ నేపథ్యంలో అవినీతి రూపం మారింది. ఇప్పుడు అది కేవలం నగదు రూపంలోనే కాకుండా క్లిష్టమైన డిజిటల్ లావాదేవీల రూపంలోకి రూపాంతరం చెందింది. దీనిని అరికట్టడానికి పాత పద్ధతులు సరిపోవు.

### తెలంగాణ ఏసీబీ నివేదిక 2025

ఇటీవల విడుదలైన 2025 రౌండ్-అప్ నివేదిక ప్రకారం తెలంగాణ ఏసీబీ 199 కేసులను నమోదు చేసి 273 మందిని అరెస్ట్ చేసింది. ఇందులో 157 ట్రాప్ కేసులు ఉండటం గమనార్హం. ఆదాయానికి మించిన 15, ఆస్తుల కేసుల్లో సుమారు 96 కోట్ల విలువైన ఆస్తులను వెలికితీశారు. ఈ గణాంకాలు ఒకవైపు ఏసీబీ చురుకుదనాన్ని సూచిస్తున్నా మరోవైపు వ్యవస్థలో లంచగొండితనం ఇంకా ఎంతగా వేళ్లూనుకొని ఉందో స్పష్టం చేస్తున్నాయి. సబ్ రిజిస్ట్రార్ కార్యాలయాలు, రవాణా శాఖ చెక్ పోస్టులు, సంక్షేమ హాస్టళ్లలో జరిగిన ఆకస్మిక తనిఖీలు క్షేత్రస్థాయిలో అవినీతి తీవ్రతను చాటిచెబుతున్నప్పటికి వ్యవస్థలోని నైతిక పతనాన్ని సూచిస్తోంది. స్వాధీనం చేసుకున్న సొమ్ములో గణనీయమైన మొత్తాన్ని బాధితులకు తిరిగి చెల్లించడం కొంత ఊరటనిచ్చే అంశం.

### చట్టపరమైన విశ్లేషణ

అవినీతి నిర్మూలనపై గతంలో ఏర్పాటైన సంతానం కమిటీ కేంద్ర విజిలెన్స్ కమిషన్ ఏర్పాటుకు దారితీసింది. రెండో పరిపాలనా సంస్కరణల కమిషన్ పరిపాలనలో నైతికత గురించి నొక్కి చెప్పింది. తెలంగాణ ప్రభుత్వం కూడా ఈ సిఫార్సుల మేరకు ప్రివెన్షన్ ఆఫ్ కరప్షన్ యాక్ట్-1988 ని కఠినంగా అమలు చేయాలి. ముఖ్యంగా సెక్షన్ 17ఏ కింద ప్రభుత్వ అధికారులపై విచారణకు ముందస్తు అనుమతి తప్పనిసరి అనే నిబంధనను దుర్వినియోగం కాకుండా చూడటం అవసరం. బినామీ ఆస్తుల చట్టం అమలులో ఏసీబీ శిక్షణలో బినామీ ఆస్తుల గుర్తింపుపై ప్రత్యేక దృష్టి సారించడం హర్షణీయం. దీనిని మరింత బలోపేతం చేయడం ద్వారా అవినీతిపరుల మూలాలను దెబ్బతీయవచ్చు.

### పర్యవేక్షణ వ్యవస్థ బలోపేతం

కేవలం దాడులు చేయడం మాత్రమే పరిష్కారం కాదు. ముందస్తు నిఘా అత్యవసరం. తెలంగాణలో ప్రవేశపెట్టిన క్యూఆర్ కోడ్ ఫిర్యాదు వ్యవస్థ, 1064 టోల్ ఫ్రీ నంబర్ అభినందనీయం. ఇది బాధితులకు దర్యాప్తు సంస్థకు మధ్య ఉన్న దూరాన్ని తగ్గిస్తుంది. ఆర్థిక లావాదేవీల డిజిటలైజేషన్ ద్వారా నిధుల మళ్లింపును సులభంగా గుర్తించవచ్చు. ఏసీబీ నివేదికలో పేర్కొన్న విధంగా అధికారులకు డిజిటల్ ఫుట్‌ప్రింట్ విశ్లేషణలో శిక్షణ ఇవ్వడం సరైన దిశలో వేసిన అడుగు. టెక్నాలజీని వాడుకోవడం ద్వారా మానవ ప్రమేయాన్ని తగ్గించి అవినీతి అవకాశాలను తుడిచిపెట్టవచ్చు. ప్రతి కార్యాలయంలో పారదర్శకతను పెంచే బోర్డులు, ఆన్‌లైన్ ట్రాకింగ్ సిస్టమ్స్ ఏర్పాటు చేయాలి.

### నిపుణుల అభిప్రాయం

అవినీతిని అంతం చేయడానికి మూడు అంచెల వ్యూహం అవసరం. మొదటగా శిక్షా స్మృతిని కఠినతరం చేయాలి. అవినీతి కేసుల్లో విచారణ కాలపరిమితిని నిర్ణయించడం ముఖ్యం. ఏళ్ల తరబడి విచారణ సాగడం వల్ల సాక్ష్యాలు బలహీనపడే అవకాశం ఉంది. రెండవది సంస్థాగత స్వయంప్రతిపత్తి, ఏసీబీకి లోకాయుక్తకు పూర్తిస్థాయి స్వయంప్రతిపత్తి కల్పించాలి. రాజకీయ జోక్యం లేని దర్యాప్తు మాత్రమే నిజమైన ఫలితాలను ఇస్తుంది. మూడవది బహుమతి శిక్షా విధానం. నిజాయితీగా పని చేసే అధికారులను ప్రోత్సహిస్తూ అవినీతిపరుల ఆస్తులను వెంటనే జప్తు చేసే ప్రక్రియ వేగవంతం కావాలి. తద్వారా తప్పుడు పనులు చేయడానికి అధికారులు భయపడే వాతావరణం కలుగుతుంది.

### సంస్కరణల ఆవశ్యకత

తెలంగాణలో అవినీతి నిర్మూలనకు కేవలం చట్టాలు సరిపోవు. పరిపాలనలో విప్లవాత్మక మార్పులు రావాలి. ప్రభుత్వ సేవలు ప్రజలకు నేరుగా చేరేలా ఐటీ వ్యవస్థలను బలోపేతం చేయాలి. దరఖాస్తుల స్థితిగతులను పౌరులే స్వయంగా చూసుకునే వీలుండాలి. అధికారులు నిర్ణీత సమయంలోగా ఫైళ్లను క్లియర్ చేయకపోతే జరిమానా విధించే చట్టాన్ని కఠినంగా అమలు చేయాలి. ఫిర్యాదుదారుల వివరాలను రహస్యంగా ఉంచడం ద్వారా భయం లేని సమాజాన్ని నిర్మించవచ్చు. వాట్సాప్, ఫేస్‌బుక్ వంటి సోషల్ మీడియా వేదికల ద్వారా ఏసీబీ ప్రజలకు అందుబాటులో ఉండటం ఒక సానుకూల పరిణామం. ఇది ప్రజలలో భరోసాను నింపుతుంది.

### సామాజిక స్పృహ

చట్టాలు ఎన్ని ఉన్నా ప్రజల్లో మార్పు రానంతవరకు అవినీతి అంతం కాదు. లంచం అడగడం నేరం, ఇవ్వడం కూడా నేరమే అనే అవగాహన ప్రతి పౌరుడిలో కలగాలి. తెలంగాణ ఏసీబీ నిర్వహిస్తున్న అవగాహన సదస్సులు, విద్యార్థులకు వ్యాసరచన పోటీలు నిర్వహించడం ద్వారా భవిష్యత్ తరాలను చైతన్యపరచడం మంచి పరిణామం. పారదర్శకమైన, జవాబుదారీతనంతో కూడిన తెలంగాణను నిర్మించడం మనందరి బాధ్యత. కేవలం ప్రభుత్వ యంత్రాంగంపైనే ఆధారపడకుండా సామాజిక విచారణ (సోషల్ ఆడిట్) వంటి పద్ధతులను ప్రోత్సహించాలి. ప్రతి పైసా ప్రజా శ్రేయస్సుకే ఖర్చు అయ్యేలా చూడటం మన నైతిక ధర్మం. మీరు ఎదుర్కొనే ప్రతి అవినీతి అభ్యర్థనపై గొంతు ఎత్తండి. ఏసీబీని సంప్రదించండి, చట్టబద్ధమైన సమాజాన్ని నిర్మించడంలో భాగస్వాములు కావండి. పారదర్శక పాలనతోనే బంగారు తెలంగాణ సాధ్యమవుతుంది.

## ఘనంగా భోగి వేడుకలు...



ఓదెల/**ఆకాంక్ష జనవరి 14** : ఓదెల మండలం హరిపురం గ్రామంలో భోగి పండుగను గ్రామ ప్రజలు ఘనంగా నిర్వహించారు. పెద్దపల్లి మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ గుండేటి ఐలయ్య యాదవ్ ఆధ్వర్యంలో గ్రామంలో భోగి మంటలు వేయగా, గ్రామస్థులు ఒకరికొకరు శుభాకాంక్షలు తెలియజేసుకున్నారు.భారతీయ సంస్కృతి సంప్రదాయాలను గౌరవిస్తూ భోగి మంటలు వేసిన గ్రామ ప్రజలు, అందరూ ఆయురారోగ్యాలతో, సుఖసంతోషాలతో, పాడిపంటలతో జీవించాలని ఆకాంక్షించారు.ఈ కార్యక్రమంలో హరిపురం గ్రామానికి చెందిన పెద్దలు, యువత, మహిళలు సహా గ్రామ ప్రజలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు

## భోగి పండుగకు పిల్లల ముఖాల్లో చిరునవ్వులూ పండ్లు, బిస్కెట్ల పంపిణీ..



బాపట్ల/**ఆకాంక్ష జనవరి 14** :భోగి పండుగ సందర్భంగా బాపట్ల పట్టణంలోని మత్స్యపురి కాలనీలో ఆనందోత్సాహాల మధ్య సేవా కార్యక్రమం నిర్వహించారు. సమాజ సేవకురాలు బండ్రెడ్డి రాజని పిల్లలకు పండ్లు, బిస్కెట్లు పంపిణీ చేసి భోగి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆమె భోగి పండుగ ప్రాముఖ్యతను, భోగి పండ్ల విశిష్టతను పిల్లలకు వివరించి, సంప్రదాయాలు తరతరాలకు చేరాల్సిన అవసరాన్ని తెలియజేశారు.అనంతరం కాలనీలో మహిళలు వేసిన సంక్రాంతి ముగ్గులను ఆమె పరిశీలించారు. ముగ్గులు ఎంతో అందంగా ఉన్నాయని ప్రశంసిస్తూ, ఇలాంటి సంప్రదాయ కళల ద్వారా మనలో సృజనాత్మకత, ఐక్యత పెరుగుతుందని పేర్కొన్నారు. ఈ కార్యక్రమం పండుగ వాతావరణాన్ని మరింత ఉత్సాహంగా మార్చింది.

## సంక్రాంతి సెలవులున్నా తిరుమలలో
# సాధారణంగానే భక్తుల రద్దీ...

73 వేల మందికి శ్రీవారి దర్శనం.. రూ.4.27 కోట్ల హుండీ ఆదాయం...



తిరుమల/ **ఆకాంక్ష జనవరి 14 :** సంక్రాంతి సెలవులున్నా శ్రీవారి ఆలయంలో సాధారణంగానే భక్తుల రద్దీ తిరుమలలో శ్రీవేంకటేశ్వరస్వామి దర్శనానికి భక్తుల రద్దీ సాధారణ స్థాయిలో కొనసాగుతోంది. ఉమ్మడి తెలుగు రాష్ట్రాల్లో సంక్రాంతి పండుగ సెలవులు ఉన్నప్పటికీ పండుగ దృష్ట్యా తిరుమలలో భక్తుల సంఖ్య కొంత మేర తగ్గినట్లు టీటీడీ అధికారులు తెలిపారు. దేశం నలుమూలల నుంచి వచ్చిన భక్తులు శ్రీవారి దర్శనం కోసం నాలుగు కంపార్టుమెంట్లలో వేచి ఉన్నారు. ఒక్కరోజే 73,014 మంది భక్తులు కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామిని దర్శించుకున్నారు. వీరిలో 19,639 మంది భక్తులు తలనీలాలు సమర్పించారు. భక్తులు సమర్పించిన హుండీ కానుకల ద్వారా టీటీడీకి రూ. 4.27 కోట్ల ఆదాయం లభించినట్లు అధికారులు వెల్లడించారు. ఈ సందర్భంగా టీటీడీ ధర్మకర్తల మండలి అధ్యక్షులు బీఆర్ నాయుడు, కార్యనిర్వహణాధికారి అనిల్‌కుమార్ సింఘాల్ శ్రీవారి భక్తులకు మకర సంక్రాంతి శుభాకాంక్షలు తెలిపారు. గ్రామాలు దేశానికి పట్టుగొమ్మలని, రైతన్నలు కనుమ పండుగ నాడు గోపూజ చేసి గోసంరక్షణకు మరింతగా కృషి చేయాలని వారు ఆకాంక్షించారు. దేవదేవుడైన శ్రీ వేంకటేశ్వరస్వామి కటాక్షాలతో ఈ పర్వదినాన్ని భక్తులందరూ ఆనందోత్సాహాల మధ్య జరుపుకోవాలని కోరారు.

## అల్వాల్‌లో ట్రూ వాల్యూ కార్ల షోరూంలో అగ్ని ప్రమాదం...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 14 :** హైదరాబాద్ లోని అల్వాల్‌లో బుధవారం ఉదయం తీవ్ర అగ్ని ప్రమాదం సంభవించింది. అల్వాల్ పరిధిలోని ట్రూ వాల్యూ కార్ల షోరూంలో ఒక్కసారిగా మంటలు చెలరేగి తీవ్ర కలకలం రేపాయి. షోరూంలో నుంచి భారీగా పొగలు ఎగసిపడటంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. సమాచారం అందుకున్న వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది ఘటనాస్థలికి చేరుకుని మంటలను అదుపు చేసే ప్రయత్నాలు చేపట్టారు. పలువురు అగ్నిమాపక సిబ్బంది సహాయంతో మంటలను నియంత్రణలోకి తీసుకొచ్చేందుకు ప్రయత్నిస్తున్నారు. అగ్నిప్రమాదం జరిగిన సమయంలో షోరూంలో ఉన్న వాహనాలకు ఎంత మేర నష్టం వాటిల్లిందన్న వివరాలు ఇంకా తెలియాల్సి ఉంది. ఈ అగ్ని ప్రమాదానికి గల కారణాలపై స్పష్టత రాలేదు. షార్ట్ సర్క్యూట్ కారణంగా మంటలు చెలరేగి ఉండొచ్చని ప్రాథమికంగా అనుమానిస్తున్నారు. ఘటనపై పోలీసులు, అగ్నిమాపక అధికారులు విచారణ ప్రారంభించారు. నష్టానికి సంబంధించిన పూర్తి వివరాలు అగ్నిమాపక శాఖ నివేదిక అనంతరం వెల్లడయ్యే అవకాశం ఉంది.

## శ్రీ రామాలయంలో ఘనంగా
# గోదా రంగనాథుల కళ్యాణోత్సవం....



ధర్మారం/**ఆకాంక్ష జనవరి 14 :** పెద్దపల్లి జిల్లా ధర్మారం మండల కేంద్రంలోని శ్రీ రామాలయంలో ధనుర్మాస ఉత్సవాలు భక్తుల జయజయధ్వానాల మధ్య వైభవంగా ముగిశాయి. ఈ ఉత్సవాలలో భాగంగా ఆలయ కమిటీ చైర్మన్ పద్మజ--జితేందర్ రావు ఆధ్వర్యంలో బుధవారం గోదా రంగనాథుల కళ్యాణోత్సవాన్ని సంప్రదాయబద్ధంగా నిర్వహించారు. నెల రోజుల పాటు కొనసాగిన ధనుర్మాస వ్రతంలో భాగంగా భక్తులు ప్రతిరోజూ ఉదయం ఆలయంలో విష్ణు పారాయణం నిర్వహించి భక్తిశ్రద్ధలతో పాల్గొన్నారు. ధనుర్మాస ఉత్సవాల చివరి రోజైన బుధవారం ఆలయానికి భక్తులు పెద్ద సంఖ్యలో తరలివచ్చి ప్రత్యేక పూజల్లో పాల్గొన్నారు. గోదారంగనాథుల కళ్యాణోత్సవం సందర్భంగా ఆలయం భక్తులతో కిటకిటలాడింది. ఈ సందర్భంగా ధనుర్మాసం విశిష్టత, గోదాదేవి మహత్యం, రంగనాథుడితో ఆమె కల్యాణం యొక్క ఆధ్యాత్మిక ప్రాముఖ్యతను ఆలయ కమిటీ చైర్మన్ పద్మజ--జితేందర్ రావు భక్తులకు వివరించారు. అనంతరం ఆలయ అర్చకులు శాస్త్రోక్తంగా మంగళ వాయిద్యాల నడుమ గోదా రంగనాథుల కళ్యాణతంతువును ఘనంగా నిర్వహించారు. పూల అలంకరణలు, దీపాల కాంతులతో ఆలయం ఆధ్యాత్మిక శోభను సంతరించుకుంది. ఈ కార్యక్రమంలో ఆలయ ధర్మకర్తలు, కమిటీ సభ్యులు, గ్రామస్తులు, భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కళ్యాణోత్సవాన్ని విజయవంతం చేశారు.

## ఎన్టీవీ రిపోర్టర్ల అర్ధరాత్రి అరెస్టులు ప్రజాస్వామ్యానికి ముప్పు...
### ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి...



నర్సాపూర్/**ఆకాంక్ష జనవరి 14 :** ఎన్టీవీ రిపోర్టర్లను మంగళవారం అర్ధరాత్రి అరెస్ట్ చేయడాన్ని ఎమ్మెల్యే సునీత లక్ష్మారెడ్డి తీవ్రంగా ఖండించారు. సంక్రాంతి పండుగ వేళ కుటుంబంతో కలిసి బయటికి వెళ్తున్న ఓ రిపోర్టర్‌ను, తన పనిని ముగించుకుని వెళ్తున్న మరో రిపోర్టర్‌ను అర్ధరాత్రి పూట అరెస్ట్ చేయాల్సిన అవసరం ఏమొచ్చిందని ఆమె ప్రశ్నించారు. కాంగ్రెస్ ప్రభుత్వం జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు పాల్పడుతున్నట్లు స్పష్టంగా కనిపిస్తోందని మండిపడ్డారు. మీడియాలో ఏదైనా కథనాలు వచ్చినప్పుడు వాటిపై పూర్తి స్థాయిలో విచారణ జరిపి, నోటీసులు ఇచ్చిన అనంతరం అవసరమైతే చట్టపరమైన చర్యలు తీసుకోవాలని ఆమె సూచించారు. కానీ ఎలాంటి నోటీసులు ఇవ్వకుండా నేరుగా అరెస్టులు చేయడం ఎంతవరకు సమంజసమని ప్రశ్నించారు. ఇది పత్రికా స్వేచ్ఛను హరించడమే కాక ప్రజాస్వామ్య విలువలను కుంగదీసే చర్యగా అభివర్ణించారు. ప్రభుత్వానికి అనుకూలంగా కథనాలు వస్తే వాటిని సానుకూలంగా స్వీకరించి, వ్యతిరేక కథనాలు వస్తే జర్నలిస్టులపై కక్ష సాధింపు చర్యలకు దిగడం సరికాదని ఆమె అన్నారు. పండుగ రోజుల్లో మూడు రోజుల సెలవులు ఉంటాయనే ఉద్దేశంతోనే ఈ అరెస్టులు చేశారన్న అనుమానం వ్యక్తం చేశారు. ఇది ఏమాత్రం ప్రజాస్వామ్య ప్రభుత్వానికి తగిన పద్ధతి కాదని ప్రభుత్వాన్ని హెచ్చరించారు. అరెస్ట్ చేసిన జర్నలిస్టులను వెంటనే విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో బీఆర్ఎస్ రాష్ట్ర నాయకులు సత్యంగౌడ్, బీఆర్ఎస్ నాయకులు ప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

# భర్త అప్పులు తీర్చేందుకు దొంగగా మారిన సాఫ్ట్‌వేర్ భార్య...

### భర్త కోసం చేసిన నేరం.. సీసీటీవీతో బయటపడిన చైన్ స్నాచింగ్ కేసు...
### సులువుగా డబ్బు సంపాదించాలని ప్రయత్నం..
### పోలీసుల వలలో చిక్కిన అనితా రెడ్డి...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 14 :** హైదరాబాద్ లో ఓ మహిళ చేసిన ప్రయత్నం చివరకు పోలీసుల వలలో చిక్కుకుంది. భర్త తన కోసం చేసిన అప్పులు తీర్చాలనే తాపత్రయంతో చైన్ స్నాచింగ్‌కు పాల్పడిన ఓ మహిళ, దొంగతనాల్లో అనుభవం లేకపోవడంతో అరగంటలోనే పట్టుబడింది. ఈ ఘటన నగరంలో చర్చనీయాంశంగా మారింది. వివరాల్లోకి వెళ్తే.. మేడ్చల్ జిల్లాకు చెందిన రాజేశ్ అనే యువకుడు వరంగల్‌కు చెందిన అనితా రెడ్డిని రెండేళ్ల క్రితం ప్రేమ వివాహం చేసుకున్నాడు. వివాహానికి ముందు సాఫ్ట్‌వేర్ ఉద్యోగిగా పనిచేసిన అనితా రెడ్డి ప్రస్తుతం ఉద్యోగం మానేసి ఇంట్లోనే ఉంటోంది. ఈ క్రమంలో భార్యను చూసుకోవడం కోసం భర్త సుమారు ఐదు లక్షల రూపాయల వరకు అప్పు చేశాడని, ఆ అప్పుల బాధతో తరచూ మానసికంగా కుంగిపోయేవాడని సమాచారం. భర్త పరిస్థితిని చూసి కలత చెందిన అనితా రెడ్డి, తన కోసమే చేసిన అప్పును తానే ఏదైనా చేసి తీర్చాలని నిర్ణయించుకుంది. తొందరగా డబ్బు సంపాదించాలనే ఆలోచనతో ఆమె దొంగతనాలకు పాల్పడాలని భావించింది. ఈ నేపథ్యంలో మియాపూర్ ప్రాంతంలో ఓ అపార్ట్‌మెంట్‌లో లిఫ్ట్‌లో వెళ్తున్న నల్ల కమల అనే మహిళను లక్ష్యంగా చేసుకుంది. లిఫ్ట్‌లో ఆమె మెడలోని బంగారు గొలుసును లాక్కునే ప్రయత్నం చేయగా, బాధితురాలు గట్టిగా కేకలు వేసింది. దీంతో భయపడిపోయిన అనితా రెడ్డి చేతికి అందిన అర తులం నల్లపూసల గొలుసుతో అక్కడి నుంచి పారిపోయింది. ఈ ఘటనపై బాధితురాలి ఫిర్యాదు మేరకు సనత్‌నగర్ పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు. ఘటన జరిగిన లిఫ్ట్ సమీపంలోని సీసీటీవీ ఫుటేజీని పరిశీలించిన పోలీసులు, నిందితురాలిని గుర్తించి అరగంటలోనే అదుపులోకి తీసుకున్నారు. విచారణలో ఆమె చేసిన పని వెనుక ఉన్న కారణాలను వెల్లడించడంతో పోలీసులు ఆశ్చర్యానికి గురయ్యారు. ప్రస్తుతం ఆమెను రిమాండ్‌కు తరలించేందుకు చర్యలు చేపట్టినట్లు పోలీసులు తెలిపారు.

# ఎన్టీవీ జర్నలిస్టుల అరెస్టులపై హరీశ్‌రావు ఆగ్రహం...

### ప్రజాస్వామ్యంపై దాడి కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్ర విమర్శలు...



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 14 :** ఎన్టీవీ జర్నలిస్టుల అక్రమ అరెస్టులను మాజీ మంత్రి, బీఆర్ఎస్ నేత హరీశ్‌రావు తీవ్రంగా ఖండించారు. పాలన చేతగాని ప్రభుత్వం పండగ పూట జర్నలిస్టులపై కక్ష్య సాధింపు చర్యలకు దిగడం సిగ్గుచేటు అని విమర్శించారు. తమ రాజకీయ వికృత క్రీడల్లో తెలంగాణ ఉద్యమకారులైన జర్నలిస్టులను బలి చేస్తున్నారా అని మండిపడ్డారు. ఇళ్లల్లోకి చొరబడి అర్ధరాత్రి వేళ జర్నలిస్టులను అరెస్టు చేయడం దారుణమని, వారు ఏమైనా తీవ్రవాదులా అంటూ హరీశ్‌రావు ఆగ్రహం వ్యక్తం చేశారు. జర్నలిస్టులపై వరుస అరెస్టులను తీవ్రంగా ఖండిస్తున్నామని తెలిపారు. ఇది ప్రజాస్వామ్యంపై రేవంత్ రెడ్డి ప్రభుత్వం చేస్తున్న ప్రత్యక్ష దాడి అని ఆరోపించారు. తెలంగాణ జర్నలిస్టుల ఆత్మగౌరవంపై పని గట్టుకొని కాంగ్రెస్ ప్రభుత్వం దాడికి పాల్పడుతోందని వ్యాఖ్యానించారు. మీడియా, డిజిటల్ మీడియాపై సిట్‌లతో ఎవరిని కాపాడుతున్నారు? ఎవరిని వేటాడుతున్నారు? అని ప్రశ్నించారు. స్వార్థ రాజకీయాల కోసం ప్రజాస్వామ్య హననానికి పాల్పడటం దుర్మార్గమని విమర్శించారు. "రేవంత్ రెడ్డి.. ఇదేనా నీ ప్రజాపాలన? ఇదేనా మీరు చెప్పిన ప్రజాస్వామ్య పునరుద్ధరణ?" అంటూ నిలదీశారు. అరెస్టు చేసిన జర్నలిస్టులను తక్షణం విడుదల చేయాలని డిమాండ్ చేశారు. ఇదిలా ఉండగా, ఎన్టీవీ ఇన్‌పుట్ ఎడిటర్ దొంతు రమేశ్, రిపోర్టర్లు పరిపూర్ణచారి, సుధీర్‌లను మంగళవారం రాత్రి పోలీసులు అరెస్టు చేశారు. కుటుంబంతో కలిసి విదేశాలకు వెళ్తుండగా దొంతు రమేశ్‌ను హైదరాబాద్ ఎయిర్‌పోర్టులో అదుపులోకి తీసుకోగా, మరో ఇద్దరు రిపోర్టర్లను కూడా పోలీసులు అరెస్టు చేశారు. మహిళా ఐఏఎస్, మంత్రి సంబంధిత వార్త వ్యవహారంలో ఎన్టీవీ న్యూస్ ఛానల్‌పై చర్యలకు సిద్ధమైన తెలంగాణ ప్రభుత్వం ఈ మేరకు జర్నలిస్టులపై కేసులు నమోదు చేసి అరెస్టులు చేసినట్లు సమాచారం. అయితే జర్నలిస్టులను అరెస్టు చేసిన విషయాన్ని అధికారికంగా బయటకు వెల్లడించకపోవడం పట్ల విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. అరెస్టయిన వారిని ఇవాళ మెజిస్ట్రేట్ ముందు హాజరుపరిచే అవకాశం ఉందని సమాచారం. జర్నలిస్టుల అరెస్టులు రాష్ట్రవ్యాప్తంగా తీవ్ర చర్చనీయాంశంగా మారాయి.

# విజ్ఞుడైన పరిపాలకుడు లేకపోతే సృజనాత్మకత అసాధ్యం...

### ప్రభుత్వంపై మధుసూదనాచారి తీవ్ర విమర్శలు....



హైదరాబాద్/**ఆకాంక్ష జనవరి 14 :** శాసన మండలిలో ప్రతిపక్ష నేత మధుసూదనాచారి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి నాయకత్వంలోని కాంగ్రెస్ ప్రభుత్వంపై తీవ్రస్థాయిలో విరుచుకు పడ్డారు. పరిపాలకుడు విజ్ఞుడై ఉండాలని, అప్పుడే సృజనాత్మక పాలన సాధ్యమవుతుందని వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డికి పరిపాలన చేతకావడం లేదని విమర్శిస్తూ, కేసీఆర్ ఆనవాళ్లు చెరిపేయాలంటే నీ జేజమ్మ వల్ల కూడా కాదని ఘాటు వ్యాఖ్యలు చేశారు. కేసీఆర్ ప్రవేశపెట్టిన పథకాలను అమలు చేసే సోయి కాంగ్రెస్ ప్రభుత్వానికి లేదని ఆరోపించారు. జిల్లాలను ఆగం చేస్తే తీవ్ర ప్రతిఘటన తప్పదని హెచ్చరించిన మధుసూదనాచారి, రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామని చెప్పి నిరుద్యోగులను మోసం చేశారని మండిపడ్డారు. రెండేళ్లు గడిచినా ఒక్క ఉద్యోగ నోటిఫికేషన్ కూడా విడుదల చేయలేదని అన్నారు. నిరుద్యోగుల పట్ల ప్రభుత్వం దుర్మార్గమైన వైఖరితో వ్యవహరిస్తోందని విమర్శించారు. నిరుద్యోగులకు సీఎం రేవంత్ రెడ్డి బహిరంగంగా క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. మాట ఇచ్చేటప్పుడు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి కనిపిస్తారని మాట నిలబెట్టుకోవాలని అడిగితే పోలీసులు ప్రత్యక్షమవుతారని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. సీఎం రేవంత్ రెడ్డిని మంత్రి తుమ్మల నాగేశ్వరరావు అతిగా పొగడ్తలతో ముంచెత్తుతున్నారని మధుసూదనాచారి విమర్శించారు. తుమ్మల రాజకీయ జీవితం ఎంత ఉన్నదో, రేవంత్ రెడ్డి జీవిత కాలం దాదాపు అంతే ఉంటుందని వ్యాఖ్యానిస్తూ, అయినప్పటికీ మంత్రులు సీఎం జపం చేయడంలో తడిసిముద్దవుతున్నారని అన్నారు. బేసిన్లు తెలియని ముఖ్యమంత్రిని బేసిన్లు తెలిసిన మంత్రి పొగడ్తలతో ముంచడం మంత్రులు తమ స్థాయిని తామే తగ్గించుకుంటున్నారనే నిదర్శనమని పేర్కొన్నారు. మంత్రులు సీఎం భజనకు అంకితమై పనిచేస్తున్నారని ఆరోపించారు. రెండేళ్ల పాలనలో ప్రజలకు ఇచ్చిన ఒక్క హామీ కూడా నెరవేర్చలేదని మధుసూదనాచారి విమర్శించారు. చేస్తామన్న మంచి పనులు ఒక్కటి చేసిన దాఖలాలు లేవని, చెప్పకుండా చేస్తున్న దుర్మార్గాలు మాత్రం ఎన్నో ఉన్నాయని అన్నారు. తెలంగాణ ఆత్మగౌరవానికి ప్రతీక బీఆర్ఎస్ అని స్పష్టం చేసిన ఆయన, తెలంగాణ ప్రయోజనాల కోసం నిరంతరం పోరాడేది బీఆర్ఎస్ మాత్రమేనని తేల్చిచెప్పారు.

## మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్లలో ఘోర రోడ్డు ప్రమాదం...
### సంక్రాంతి వేళ ఏపీకి వెళ్తున్న ఆర్టీసీ బస్సు ఢీ 20 మందికి గాయాలు..



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 14 :** సంక్రాంతి పండుగ వేళ ఏపీకి వెళుతున్న ఆర్టీసీ బస్సు ప్రమాదానికి గురై మహబూబ్‌నగర్ జిల్లా జడ్చర్ల మండలంలో తీవ్ర కలకలం రేగింది. జడ్చర్ల మండలం మాచారం గ్రామ సమీపంలోని జాతీయ రహదారిపై హైదరాబాద్ నుంచి పెబ్బేరు మీదుగా కర్నూలు వెళ్తున్న కొల్లాపూర్ డిపోకు చెందిన ఆర్టీసీ బస్సు, ముందు వెళుతున్న డీసీఎం వాహనాన్ని ఢీకొట్టింది. మంగళవారం అర్ధరాత్రి సుమారు 1.30 గంటల సమయంలో జరిగిన ఈ ప్రమాదంలో బస్సులో ప్రయాణిస్తున్న 20 మంది ప్రయాణికులు గాయపడ్డారు. ప్రమాదంలో బస్సు డ్రైవర్‌తో పాటు మరో నలుగురు తీవ్రంగా గాయపడగా, వారి పరిస్థితి విషమంగా ఉన్నట్లు సమాచారం. మిగిలిన ప్రయాణికులకు స్వల్ప గాయాలయ్యాయి. ఘటన సమాచారం అందుకున్న వెంటనే జడ్చర్ల పోలీసులు సంఘటనాస్థలికి చేరుకుని పరిస్థితిని సమీక్షించారు. గాయపడిన వారిని నాలుగు అంబులెన్స్‌ల ద్వారా మహబూబ్‌నగర్ ప్రభుత్వ జనరల్ ఆస్పత్రికి తరలించారు. బస్సు ప్రమాదం కారణంగా కర్నూలు వైపు జాతీయ రహదారిపై సుమారు మూడు కిలోమీటర్ల మేర ట్రాఫిక్ నిలిచి పోయింది. పోలీసులు క్రేన్‌ల సహాయంతో దెబ్బతిన్న వాహనాలను తొలగించి, అర్ధరాత్రి 2.30 గంటల సమయంలో ట్రాఫిక్‌ను పునరుద్ధరించారు. ప్రమాదానికి గల కారణాలపై పోలీసులు విచారణ చేపట్టారు.

## కాంగ్రెస్ పాలనలో కక్షసాధింపులు,
# ప్రతీకార చర్యలు నిత్యకృత్యం....
### బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్...



హన్మకొండ/**ఆకాంక్ష జనవరి 14 :** కాంగ్రెస్ ప్రభుత్వ పాలనలో కక్ష సాధింపులు, ప్రతీకార చర్యలు నిత్యకృత్యంగా మారాయని బీఆర్ఎస్ నేత దాస్యం వినయ్ భాస్కర్ తీవ్ర విమర్శలు చేశారు. ప్రభుత్వాన్ని ప్రశ్నించిన వారిపై అక్రమ కేసులు నమోదు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. ముఖ్యంగా జర్నలిస్టులపై తప్పుడు కేసులు పెట్టి ఇబ్బందులకు గురిచేస్తున్న తీరు ప్రజాస్వామ్యానికి విఘాతమని పేర్కొన్నారు. బీఆర్ఎస్ నాయకులపై కాంగ్రెస్ నాయకులు సోషల్ మీడియాలో తప్పుడు ప్రచారం సాగిస్తున్నారని, దుష్ప్రచారానికి పాల్పడుతున్న వారిపై ఎందుకు చర్యలు తీసుకోవడం లేదని వినయ్ భాస్కర్ ప్రశ్నించారు. అధికార పార్టీ నేతల ద్వంద్వ వైఖరిని ప్రజలు గమనిస్తున్నారని, ఇది ప్రజాస్వామ్య విలువలకు భిన్నమని విమర్శించారు. కాంగ్రెస్ ఎన్నికల సమయంలో ఇచ్చిన ఆరు గ్యారంటీల అమలుపై ప్రజలు నిలదీస్తుంటే, వాటి నుంచి దృష్టి మళ్లించేందుకే డైవర్షన్ పాలిటిక్స్‌కు ప్రభుత్వం తెరలేపిందని మండిపడ్డారు. నిరుద్యోగుల ధర్నాలు పెరుగుతున్న నేపథ్యంలో జిల్లాల విలీన ప్రక్రియ అంటూ కొత్త డ్రామాలకు కాంగ్రెస్ ప్రభుత్వం తెరలేపిందని ఆరోపించారు. కేసీఆర్ ముఖ్యమంత్రిగా ఉన్న కాలంలో నిరంతరం ప్రజా సంక్షేమానికి కృషి చేశారని వినయ్ భాస్కర్ గుర్తు చేశారు. తండాలను గ్రామ పంచాయతీలుగా మార్చిన ఘనత కేసీఆర్‌కే దక్కుతుందని కొనియాడారు. పేదలు, రైతులు, గిరిజనుల అభివృద్ధే లక్ష్యంగా కేసీఆర్ పాలన సాగిందని, ప్రజలు ఆ పాలనను ఇప్పటికీ గుర్తు చేసుకుంటున్నారని తెలిపారు. కాంగ్రెస్ ప్రభుత్వ వైఫల్యాలను ప్రజలు త్వరలోనే తగిన విధంగా ప్రశ్నిస్తారని ఆయన హెచ్చరించారు.

# రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలేమో॰
### వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ సెటైర్లు...



వికారాబాద్/**ఆకాంక్ష జనవరి 14 :** జర్నలిస్టుల అరెస్టులపై వికారాబాద్ మాజీ ఎమ్మెల్యే, బీఆర్ఎస్ నాయకుడు మెతుకు ఆనంద్ తీవ్రంగా మండిపడ్డారు. జర్నలిస్టులను అరెస్టు చేసి భయభ్రాంతులకు గురిచేస్తున్నారని ఆరోపించారు. హైదరాబాద్‌లోని తెలంగాణ భవన్‌లో ఆయన మీడియాతో మాట్లాడుతూ, రాష్ట్ర మంత్రి, మహిళా ఐఏఎస్ అధికారిపై ఓ వార్తా చానల్‌లో వచ్చిన కథనం నేపథ్యంలో చానళ్లు, డిజిటల్ మీడియా హ్యాండిళ్లపై దర్యాప్తు కోసం రేవంత్ ప్రభుత్వం సిట్ ఏర్పాటు చేయడాన్ని తీవ్రంగా విమర్శించారు. ఈవ్యవహారంలో సీరియల్స్‌లో చూపినట్టుగా ఎనిమిది మంది పోలీసులతో సిట్ ఏర్పాటు చేశారని ఎద్దేవా చేశారు. ఎప్పుడో సీఎం రేవంత్ రెడ్డిపై పోస్టు పెట్టిన కావలి వెంకటేశ్‌పైనా సిట్ వేసినట్టు తెలిపారు. కొడంగల్ మద్దూరుకు చెందిన వ్యక్తిని కూడా సిట్‌లో ఇరికించారని పేర్కొన్నారు. అసలు సిట్ అనే దానికి ఏమైనా విలువ ఉందా అని సీఎం రేవంత్ రెడ్డిని ప్రశ్నించారు. రేవంత్ భాషలో సిట్ అంటే కూర్చోవాలి, స్టాండ్ అంటే నిలబడాలేమోనని వ్యంగ్యంగా వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ నేత సంపత్ కుమార్ అనుచరులు తమవారిని బెదిరించారని, దీనిపై ఫిర్యాదు చేసినా పోలీసులు పట్టించుకోలేదని ఆవేదన వ్యక్తం చేశారు. కేటీఆర్‌పై మంత్రి కొండా సురేఖ అవాస్తవాలు ప్రచారం చేస్తే అప్పుడెందుకు సిట్ వేయలేదని ప్రశ్నించారు. అలాగే రేవంత్ రెడ్డి అర్ధరాత్రి బుల్లెట్‌పై వెళుతున్నారని మరో మంత్రి కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి వ్యాఖ్యానించిన విషయాన్ని గుర్తుచేశారు. ఆ వ్యాఖ్యలపై సిట్ వేయరా అని నిలదీశారు. ఆ రోజు ప్రెస్‌మీట్‌లో కోమటిరెడ్డికి ఏడుపొక్కటే తక్కువైందని వ్యాఖ్యానించిన మెతుకు ఆనంద్, 'ఇంత విషమిచ్చి చంపండని' కోమటిరెడ్డి ఆవేదన వ్యక్తం చేశారని అన్నారు. మరి ఈ మొత్తం వ్యవహారం వెనుక ఉన్న వారిపై సిట్ వేయరా అంటూ ప్రభుత్వాన్ని ప్రశ్నించారు.

# రైలు నుంచి జారిపడి ఆర్మీ సుబేదార్ మృతి...



వరంగల్/**ఆకాంక్ష జనవరి 14 :** రైలు ప్రయాణంలో ప్రమాదవశాత్తు జారిపడి భారత సైన్యంలో సుబేదార్‌గా విధులు నిర్వహిస్తున్న వ్యక్తి మృతి చెందిన విషాదకర ఘటన వరంగల్ జిల్లాలో చోటుచేసుకుంది. వరంగల్ జీఆర్పీ హెడ్ కానిస్టేబుల్ రవీందర్ రెడ్డి తెలిపిన వివరాల ప్రకారం, తమిళనాడు రాష్ట్రానికి చెందిన సంతోష్ కుమార్ (48) పంజాబ్ రాష్ట్రం అమృత్‌సర్‌లో ఇండియన్ ఆర్మీలో సుబేదార్‌గా సేవలందిస్తున్నారు. ఈ నెల 12వ తేదీన న్యూఢిల్లీ నుంచి చెన్నైకి వెళ్లే అండమాన్ ఎక్స్‌ప్రెస్ (ట్రైన్ నెం. 16032)లో ఆయన ప్రయాణిస్తున్నారు. అదే రోజు రాత్రి 10.40 గంటల సమయంలో రైలు కేసముద్రం--ఇంటికన్నె రైల్వే స్టేషన్ల మధ్యగా వెళుతుండగా సంతోష్ కుమార్ ప్రమాదవశాత్తు రైలు నుంచి కింద పడిపోయారు. ఈ ఘటనలో ఆయన అక్కడికక్కడే మృతి చెందినట్లు అధికారులు తెలిపారు. రైల్వే అధికారుల సమాచారం మేరకు వరంగల్ రైల్వే పోలీసులు ఘటన స్థలానికి చేరుకుని పరిశీలనలు చేపట్టారు. మృతుడి వద్ద లభించిన మొబైల్ ఫోన్ నంబర్ల ఆధారంగా కుటుంబ సభ్యులకు సమాచారం అందజేశారు. అనంతరం మృతదేహాన్ని వరంగల్ ఎంజీఎం దవాఖాన మార్చురీకి తరలించి కేసు నమోదు చేసి దర్యాప్తు కొనసాగిస్తున్నారు. ఈ ఘటన స్థానికంగా తీవ్ర విషాదాన్ని మిగిల్చింది.

## జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మినిస్టీయల్
# ఫోరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ...
### నూతన కమిటీ ప్రమాణ స్వీకారం...



నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 14 :** నాగర్ కర్నూల్ జిల్లా వైద్య ఆరోగ్యశాఖ మినిస్టీరియల్ ఫోరం 2026 క్యాలెండర్ ఆవిష్కరణ కార్యక్రమం జిల్లాలోని సమీకృత భవనంలో ఘనంగా జరిగింది. ఈ సందర్భంలో జిల్లా కలెక్టర్ బదావత్ సంతోష్, జిల్లా వైద్య ఆరోగ్యశాఖ అధికారి డాక్టర్ కే. రవికుమార్, మినిస్టీరియల్ ఫోరం జిల్లా అధ్యక్ష కార్యదర్శులు సుదర్శన్, విజేందర్ సంయుక్తంగా క్యాలెండర్ ఆవిష్కరణ చేశారు.క్యాలెండర్ ఆవిష్కరణ తర్వాత మినిస్టీరియల్ ఫోరం నూతన కమిటీ మంగళవారం జిల్లా వైద్య ఆరోగ్యశాఖ కార్యాలయంలో ప్రమాణ స్వీకారం నిర్వహించింది. నూతన కమిటీ రెండు సంవత్సరాల పాటు సంఘ కార్యకలాపాలు, ఉద్యోగుల సమస్యల పరిష్కార దిశగా పనిచేస్తుందన్నారు.ఈ కార్యక్రమంలో టిఎన్జీవో జిల్లా అధ్యక్షులు భావాండ్ల వెంకటేష్, కార్యదర్శి షర్ఫుద్దీన్, డిఎన్జీవో వివిధ యూనిట్ల అధ్యక్షులు, కార్యదర్శులు, ఫోరం కమిటీ సభ్యులు నదీమ్, భారత్, చెన్న కేశవ్, పి. కృష్ణయ్య, నాగయ్య, అవనిజా, భాగ్యలక్ష్మి, పార్వతమ్మ, కళ్యాణ్, జిల్లా ఫార్మసీ ఆఫీసర్ సురేష్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.కమిటీ సభ్యులు ఉద్యోగుల హక్కుల పరిరక్షణ, ఆరోగ్యశాఖలో సమగ్ర సేవా కార్యక్రమాల నిర్వహణకు కట్టుబడి పనిచేయాలని వాగ్దానం చేశారు.

## తపాస్ పల్లి గ్రామంలో భోగి
# సందర్భంగా ఘన ముగ్గుల పోటీలు...



కొమురవెల్లి/**ఆకాంక్ష జనవరి 14 :**కొమరవెల్లి మండలంలోని తపాస్ పల్లి గ్రామంలో ఈ రోజు భోగి పండుగను పురస్కరించుకొని గ్రామ ఆడపడుచుల కోసం ప్రత్యేక ముగ్గుల పోటీ ఘనంగా నిర్వహించబడింది. గత ఐదు సంవత్సరాలుగా ఈ కార్యక్రమాన్ని తపాస్ పల్లి ఇంధిరమ్మ కమిటీ అధ్యక్షులు ఈగ కనకరాజు ఆధ్వర్యంలో విజయవంతంగా జరుపుకుంటున్నారు.ఈసమయంలో ముగ్గుల పోటీలో ప్రతిభ కనబరిచిన మహిళలకు మొదటి బహుమతిగా 1000 రూపాయలు, రెండవ బహుమతిగా 500 రూపాయలు మరియు మూడవ బహుమతిగా 500 రూపాయలు ప్రదానం చేశారు. ఈ కార్యక్రమానికి తపాస్ పల్లి గ్రామస్తులు, మహిళలు, కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, వారం నెంబర్స్ గ్రామ పెద్దలు, ములుగు నరసింహులు, అంగన్వాడీ టీచర్, ఆశా వర్కర్లు మరియు అనేక గ్రామ మహిళలు పాల్గొని ఉత్సాహవంతంగా ఆనందం చేసుకున్నారు.ఇలాంటి పండుగ కార్యక్రమాలు గ్రామంలో సమాజ బంధాలను బలోపేతం చేస్తూ, సాంస్కృతిక చైతన్యాన్ని పెంపొందించడానికి కీలకంగా ఉంటాయని స్థానికులు పేర్కొన్నారు.

# వైభవంగా గోదామాత కల్యాణం...
### శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి ఆలయంలో...



మంథనిరూరల్/**ఆకాంక్ష జనవరి 14 :**మంథని పట్టణంలోని శ్రీ లక్ష్మీనారాయణ స్వామి దేవాలయంలో బుధవారం ఏకాదశి రోజున శ్రీ గోదా మాత కళ్యాణం ఘనంగా నిర్వహించారు. బ్రహ్మశ్రీ దుద్దిల్ల మారుతి శర్మ గోదాదేవి కళ్యాణ మహోత్సవాన్ని ఘనంగా జరిపించారు. ఎంతో పవిత్రమైన ధనుర్మాసంలో భగవంతుని సన్నిధిలో భజన కార్యక్రమం నిర్వహించడం ఎంతో శ్రేయస్కారం. అందులో భాగంగా స్థానిక శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో నెల రోజుల పాటు భజన కార్యక్రమం నిర్వహించారు. చివరి రోజున ఎక్కాహం ( స్థానిక అన్ని వాడలకు చెందిన భజనపరులు ) భజన కార్యక్రమంలో పాల్గొన్నారు. అనాదిగా శ్రీ లక్ష్మీ నారాయణ స్వామి దేవాలయంలో ధనుర్మాసాన్ని పురస్కరించుకొని ఈ కార్యక్రమాన్ని ఏర్పాటు చేస్తున్నట్లు కమిటీ నిర్వహన అచ్చులాపురం శ్రీనివాస్, తల్లం శ్రీనివాస్ శర్మ, నల్లగొండ శ్రీనివాస్, ఆలయ అర్చకులు వరప్రసాద్ తెలిపారు. ఈ సందర్భంగా చివరి రోజైన రోజున గోదాదేవి కల్యాణాన్ని అత్యంత వైభవంగా నిర్వహించారు. ఆలయంలో అన్నదాన కార్యక్రమం ఏర్పాటు చేశారు.

## అప్పాజిపల్లి లక్ష్మీనరసింహ స్వామి కళ్యాణ మహోత్సవం...





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 14 :** తిమ్మాజిపేట మండలం అప్పాజిపల్లి గ్రామంలోని గుట్టపై వెలసిన శ్రీ లక్ష్మీనరసింహ స్వామి దేవాలయంలో శనివారం అతి భక్తిశ్రద్ధతో స్వామి వారి కళ్యాణ మహోత్సవం ఘనంగా జరిగింది. ఈ కార్యక్రమంలో నాగర్‌కర్నూల్ నియోజకవర్గ ఎమ్మెల్యే దంపతులు డా. కూచుకుళ్ల సరిత–రాజేష్ రెడ్డి గారు పాల్గొని స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు నిర్వహించారు.కళ్యాణ మహోత్సవం సందర్భంగా ఆలయ అర్చకులు వేదమంత్రోచ్చారణల మధ్య స్వామి వారి కళ్యాణాన్ని ఘనంగా నిర్వర్తించారు. ఎమ్మెల్యే దంపతులు స్వామి వారిని దర్శించి ప్రత్యేక పూజలు చేయడం మాత్రమే కాకుండా, నియోజకవర్గ ప్రజలు ఆరోగ్యంగా, సుఖసంతోషాలతో జీవించాలనే భక్తి ప్రార్థనలకు కూడా పాల్పడ్డారు.ఆలయాన్ని రంగుల పుష్పాలతో సుందరంగా అలంకరించి, కళ్యాణ మహోత్సవం మరింత శోభాయమానంగా చేసింది. పరిసర గ్రామాల నుండి వందలాది భక్తులు తరలివచ్చి స్వామి వారి కళ్యాణాన్ని ప్రత్యక్షంగా దర్శించి, తీర్థప్రసాదాలను స్వీకరించారు.ఈ సందర్భంగా ఎమ్మెల్యే దంపతులు మాట్లాడుతూ, ఇలాంటి ఆధ్యాత్మిక కార్యక్రమాలు ప్రజల్లో భక్తి భావన, సామాజిక ఐక్యతను పెంపొందిస్తాయని అన్నారు. గ్రామీణ ప్రాంతాల దేవాలయాల అభివృద్ధికి అవసరమైన సహకారాన్ని ఎల్లప్పుడూ అందిస్తామని హామీ ఇచ్చారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ రమణ రావు, మండల్ నాయకులు, ఆలయ కమిటీ సభ్యులు, ప్రజాప్రతినిధులు, గ్రామ పెద్దలు, మహిళలు, యువకులు, స్థానిక భక్తులు పెద్ద సంఖ్యలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

# ప్రభుత్వ అద్దె వాహనదారుల సంక్షేమ సంఘం క్యాలెండర్ ఆవిష్కరణ....



నాగర్‌కర్నూల్ టౌన్/**ఆకాంక్ష జనవరి 14 :**నాగర్‌కర్నూల్ జిల్లా ప్రభుత్వ అద్దె వాహనదారుల సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో రూపొందించిన 2026 నూతన సంవత్సర క్యాలెండర్‌ను మంగళవారం నాగర్‌కర్నూల్ కలెక్టరేట్‌లో రాష్ట్ర ఎక్సైజ్, పర్యాటక, సాంస్కృతిక శాఖల మంత్రి జూపల్లి కృష్ణారావు ఆవిష్కరించారు. ఈ కార్యక్రమంలో జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్ పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం జిల్లా అధ్యక్షుడు అశోక్ మాట్లాడుతూ, ప్రభుత్వ అద్దె వాహనదారులు ఎదుర్కొంటున్న సమస్యలను మంత్రి దృష్టికి తీసుకువచ్చారు. ప్రస్తుతం నెలకు రూ.33,000గా ఉన్న ప్రభుత్వ అద్దెను పెరుగుతున్న డీజిల్ ధరలు, డ్రైవర్ జీతభత్యాలు,వాహనాల మెయింటెనెన్స్ ప్రభుత్వ పన్నుల నేపథ్యంలో రూ.45,000లకు పెంచాలని డిమాండ్ చేశారు. అలాగే నెలవారీ అద్దె చెల్లింపులు క్రమం తప్పకుండా జరగేలా చర్యలు తీసుకోవాలని కోరారు. డీఆర్డీఏ, శిశు సంక్షేమ శాఖలతో పాటు పలు ప్రభుత్వ శాఖల్లో సంవత్సరాలుగా అద్దె బిల్లులు పెండింగ్‌లో ఉన్నాయని, వాటిని వెంటనే చెల్లించాలని విజ్ఞప్తి చేశారు.అద్దె వాహనాల నిర్వహణ ఖర్చులు విపరీతంగా పెరిగినప్పటికీ ప్రస్తుతం చెల్లిస్తున్న అద్దె సరిపోవడం లేదని వివరించారు. దీనిపై మంత్రి జూపల్లి కృష్ణారావు సానుకూలంగా స్పందిస్తూ, ముఖ్యమంత్రితో చర్చించి ప్రభుత్వ అద్దె వాహనాల నెలవారీ అద్దెను పెంచేలా చర్యలు తీసుకుంటామని హామీ ఇచ్చారు. అలాగే బకాయిలు, నెలవారీ చెల్లింపులు క్రమం తప్పకుండా జరిగేలా సంబంధిత అధికారులకు ఆదేశాలు ఇస్తామని తెలిపారు.అనంతరం జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌ను కలిసి సంఘం సభ్యులు క్యాలెండర్‌ను అందజేశారు. ఈ సందర్భంగా జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో తప్పనిసరిగా ఎల్లో ప్లేట్ టాక్సీ వాహనాలనే వినియోగించేలా చర్యలు తీసుకోవాలని కలెక్టర్‌ను కోరారు. టాక్సీ వాహనాల ద్వారా ప్రభుత్వానికి పన్నుల రూపంలో ఆదాయం వస్తుందని, కొందరు అధికారులు తమ సొంత వాహనాలను వినియోగించడం వల్ల ప్రభుత్వానికి నష్టం వాటిల్లడమే



కాకుండా నిరుద్యోగ యువతకు ఉపాధి అవకాశాలు కోల్పోయే పరిస్థితి ఏర్పడుతోందని వివరించారు. అందువల్ల అన్ని మండల, జిల్లా కార్యాలయాల్లో ఎల్లో ప్లేట్ టాక్సీ వాహనాల వినియోగంపై సర్కులర్ జారీ చేయాలని కోరారు.దీనికి జిల్లా కలెక్టర్ సానుకూలంగా స్పందిస్తూ, జిల్లాలోని అన్ని ప్రభుత్వ కార్యాలయాల్లో టాక్సీ వాహనాల వినియోగం జరిగేలా అధికారులకు ఆదేశాలు జారీ చేస్తామని హామీ ఇచ్చారు.ఈ కార్యక్రమంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, జిల్లా కలెక్టర్ బాదావత్ సంతోష్‌లను సంఘం సభ్యులు శాలువాలతో సత్కరించారు. కార్యక్రమంలో సంఘం వైస్ ప్రెసిడెంట్ శంకర్, సెక్రటరీ శీను, ఎస్. బాల్‌రాజ్ గౌడ్, రామకృష్ణ, వినోద్, డి. రాములు, సంతోష్, బాల్రాజ్, కురుమయ్య, బాలు తదితరులు పాల్గొన్నారు.

# కాంగ్రెస్ పాలన ప్రజాపాలన కాదు.. ప్రతీకార పాలన...
### సిరికొండ మధుసూదనాచారి...



హన్మకొండ/**ఆకాంక్ష జనవరి 14 :**రాష్ట్రంలో కొనసాగుతున్న కాంగ్రెస్ ప్రభుత్వం ప్రజాపాలన కాదని, పూర్తిగా ప్రతీకార రాజకీయాలకే పరిమితమైందని శాసనమండలి ప్రతిపక్ష నేత సిరికొండ మధుసూదనాచారి తీవ్ర విమర్శలు గుప్పించారు.బుధవారం హన్మకొండలోని బీఆర్ఎస్ పార్టీ కార్యాలయంలో జిల్లా అధ్యక్షుడు దాస్యం వినయ్ భాస్కర్ అధ్యక్షతన నిర్వహించిన సమావేశంలో ఆయన మాట్లాడారు.మాజీ ముఖ్యమంత్రి కేసీఆర్ ఆనవాళ్లను చెరిపి వేయడం రేవంత్‌రెడ్డి జేజమ్మ తరం కూడా కాదని వ్యాఖ్యానించారు. పాలనా సౌలభ్యం, ప్రజల అవసరాల కోసమే కేసీఆర్ జిల్లాల విభజన చేశారని గుర్తుచేశారు. అలాంటి జిల్లాల వ్యవస్థను మార్చే దుర్మార్గ ప్రయత్నాలకు పాల్పడితే తీవ్ర పరిణామాలు తప్పవని హెచ్చరించారు.ప్రభుత్వం చేతనైతే ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీ ప్రకారం సాగు సాయాన్ని పెంచి రైతులకు అందించాలని డిమాండ్ చేశారు. ఏదో ఒక సాకుతో జిల్లాల పేరుతో మార్పులు చేస్తే బీఆర్ఎస్ పార్టీ ఊరుకునేది లేదని స్పష్టం చేశారు. ముఖ్యంగా భూపాలపల్లి జిల్లాలో ఎలాంటి మార్పులు చేసినా తీవ్రమైన పరిస్థితులు ఎదుర్కోవాల్సి వస్తుందని హెచ్చరించారు.తెలంగాణ ఆత్మగౌరవం, ప్రజల హక్కుల కోసం నిరంతరం పోరాడే పార్టీ బీఆర్ఎస్ మాత్రమేనని సిరికొండ మధుసూదనాచారి పేర్కొన్నారు. గత ప్రభుత్వాల కంటే ఎక్కువగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కల్పించాల్సిన బాధ్యత కాంగ్రెస్ ప్రభుత్వంపై ఉందన్నారు. అయితే అందుకు విరుద్ధంగా జిల్లాలు కుదిస్తాం, మారుస్తాం అంటూ బాధ్యతారాహిత ప్రకటనలు చేసి ప్రజల్లో గందరగోళం సృష్టించడం ద్వారా ఉపాధి అవకాశాలను దెబ్బతీయడం అత్యంత దుర్మార్గమని మండిపడ్డారు.ఈ సమావేశంలో ఏనుమాముల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్ చింతం సదానందం, కార్పొరేటర్లు సోదా కిరణ్, నాయకులు ఇమ్మడి రాజు, శోభన్, సల్వాజీ రవీందర్ రావు, పానుగంటి శ్రీధర్, ఎండీ గౌస్ ఖాన్, ఏలిషా, సౌరం రఘు, సంపతి రఘు, ఎస్కే మహిమూద్, తక్కళ్లపల్లి వినీల్ రావు, ఇమ్మడి స్నేహిత్, జేకే తదితరులు పాల్గొన్నారు.

# పబ్బతి హనుమాన్ దేవాలయంలో వైభవంగా గోదాదేవి కల్యాణం..





నాగర్ కర్నూల్/**ఆకాంక్ష జనవరి 14 :**నాగర్ కర్నూల్ జిల్లా కేంద్రంలోని ఓంనగర్ కాలనీలోని ప్రసిద్ధ శ్రీ పబ్బతి హనుమాన్ దేవాలయంలో గోదాదేవి కల్యాణం వైభవంగా నిర్వహించబడింది. ధనుర్మాసం ప్రత్యేక పూజల సందర్భంగా, వేదమూర్తులైన బ్రాహ్మణులచే శాస్త్రోక్తంగా గోదాదేవి కల్యాణం జరిగింది అని ఆలయ ప్రధాన అర్చకులు మాడభూషి అజయ్ కుమార్ శర్మన్ తెలిపారు.కార్యక్రమంలో, వేదమంత్రో చరణాల మధ్య విశ్వక్సేన ఆరాధన, వాసుదేవ పుణ్యా వచనం, మధుపర్కం, మంగళాష్టకాలు, కన్యాదానం, జీలకర బెల్లం, మహ సంకల్ప పఠనం, మాంగల్య ధారణ, తలంబ్రాలు వంటి విభిన్న వేదపద్ధతుల కార్యక్రమాలు నిర్వహించబడ్డాయి. పాల్గొన్న భక్త దంపతులకు గోదా మాత ఆశీర్వాదంతో శీఘ్ర కళ్యాణం మరియు కోరిన కోరికల నెరవేరుదనే ఆశీస్సులు అందించబడ్డాయి.కల్యాణంలో భాగంగా గోదా రంగనాయక స్వామికు సమర్పించిన తలంబ్రాలు భక్తులకు పంపిణీ చేయబడింది. అలాగే, రాఘవేంద్ర కాలనీకి చెందిన కోలాటం మహిళా సభ్యులు పాల్గొన్న భక్తులకు అన్నప్రసాదం పంపిణీ చేశారు.ఈ కార్యక్రమంలో ఆలయ అర్చకులు కందాడై శ్రీనివాస ఆచార్యులు, తిరుమల కిరణ్, వంగిపురం శ్రావణ్, గోపాలచార్యులు, చక్రవర్తి శ్రీనివాస చార్యులు, విజయ రాఘవాచార్యులు, సాయికీర్తన, సత్యలక్ష్మి, నంద కిషోర్, శరత్ కుమార్, అలాగే రాఘవేంద్ర కాలనీవాసులు, కోలాటం మహిళా సభ్యులు, భక్తులు, మహిళలు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.ఈ కార్యక్రమం దేవాలయ ప్రాంగణంలో భక్తులకు ఆధ్యాత్మిక అనుభూతిని కలిగించిన విశిష్ట వేడుకగా నిలిచింది.

## కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో భోగి మంటలు...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 14 :**గోదావరిఖని కిరాణా మర్చంట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో బుధవారం స్థానిక కళ్యాణ్ నగర్ లో భోగి మంటల కార్యక్రమం ఘనంగా నిర్వహించబడింది. భోగి పండుగ సందర్భంగా జరిగిన ఈ కార్యక్రమంలో ప్రాంతీయ కిరాణా వ్యాపారులు, మహిళలు, పిల్లలు సందడి చేశారు.కార్యక్రమంలో పాల్గొన్న వారు భోగి ఉత్సవ ఉద్దేశ్యం గురించి మాట్లాడుతూ, భోగి అంటే పాతదానిని వదిలి కొత్తది స్వీకరించడం, పాత పనికిరాని వస్తువులను భోగి మంటల్లో వేచి, కొత్త జీవన ప్రయాణానికి శ్రీకారం చుట్టడం అని వివరించారు. చలికాలం చివరి దశలో అగ్ని చుట్టూ చేరి వేడి పొందడం ఆరోగ్యానికి ఉపయోగకరమని, అలాగే సూర్యుడు ఉత్తరాయణంలోకి ప్రవేశించే ముందు రోజు కావడం వలన ప్రకృతికి కృతజ్ఞత తెలుపుకునే పండుగగా భోగి నిలుస్తుందని తెలిపారు.కార్యక్రమంలో చొక్కారపు వెంకటేశ్వర్లు, చిట్టిమల్ల కిషోర్, రేణిగుంట చందర్, నగునూరి సత్య ప్రసాద్, రావికంటి శశిధర్, గద్దం సత్యనారాయణ, రామిడి నవీన్, రవికంటి విజయ్ తదితరులు పాల్గొన్నారు. మహిళలు, పిల్లలు కూడా ఉత్సాహంగా పాల్గొని, భోగి మంటలను ఆస్వాదించారు.ఈ కార్యక్రమం ద్వారా భోగి పండుగ సాంప్రదాయానికి ప్రతిబింబం గా గోదావరిఖని ప్రజల్లో పండుగ ఉత్సాహాన్ని పెంచింది.

## మోసపూరిత కాంగ్రెస్ పాలనను
# చరమగీతంగా విన్నూతన నిరసన...



గోదావరిఖని/**ఆకాంక్ష జనవరి 14 :**రామగుండం మాజీ ఎమ్మెల్యే,పెద్దపల్లి జిల్లా బీ.ఆర్.ఎస్ పార్టీ జిల్లా అధ్యక్షులు కోరుకంటి చందర్ బుధవారం గోదావరిఖని ప్రధాన చౌరస్తా వద్ద బోగి పండుగ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ పాలనపై వినూత్న నిరసన కార్యక్రమం నిర్వహించారు .క్రియాశీల బీ.ఆర్.ఎస్ నాయకులతో కలిసి కోరుకంటి చందర్ ప్రకటించిన ఈ నిరసనలో, కాంగ్రెస్ పార్టీ అమలు కాని హామీలను ప్రజలకు ఇచ్చి మోసం చేస్తున్నందుకు చరమగీతం పాడాలన్నారు. భోగి మంటల్లో కాంగ్రెస్ పార్టీ 420 హామీ పత్రాలను కాల్చి, పార్టీ పాలనలో నేటి రైతు సమస్యలను,ప్రజల అసంతృప్తిని ప్రతీకాత్మకంగా వ్యక్తం చేశారు.ఈ సందర్భంగా కోరుకంటి చందర్ మాట్లాడుతూ, "కాంగ్రెస్ పార్టీని నమ్మి ఓటు వేసిన ప్రజలను నట్టేటా ముంచారు. కేసీఆర్ పదేళ్ల పాలనలో రైతుల జీవితాలను మెరుగుపరచేందుకు సంకల్పంతో పనిచేశారు. రైతుబంధు, రైతు బీమా, ఎరువుల సకాల పంపిణీ, 24 గంటల ఉచిత విద్యుత్ సేవల ద్వారా రైతుల జీవితాల్లో ఆనందం నింపారు. కానీ రెండు ప్రభుత్వాల కాంగ్రెస్ పాలనలో రైతు కన్నీళ్ళే మిగిలాయి. యూరియా కోసం దుకాణాల ముందుకు రోడ్లపై రోజుల తరబడి నిలిచే పరిస్థితి ఈ దుర్మార్గ కాంగ్రెస్ ప్రభుత్వం తెచ్చిందని విమర్శించారు.మోసపూరిత కాంగ్రెస్ పాలనను చరమగీతం పాడాలని అన్నారు.ఈ కార్యక్రమంలో బీ.ఆర్.ఎస్ పార్టీ నేతలు పాముకుంట్ల భాస్కర్, జనగామ కవిత సరోజిని, నారాయణదాసు మారుతి, దొమ్మేటి వాసు జక్కుల తిరుపతి, బుర్రి వెంకటేష్, నీరటీ శ్రీనివాస్, సంహచలం రత్నకర్, జిట్టవేన ప్రశాంత్, సట్టు శ్రీనివాస్, ఇరుగురాళ్ల శ్రావన్, చింటూ, కొడి రామకృష్ణ, భానుచందర్, ఆవునూరి వెంకటేష్, కనకరాజ్, పవన్ ప్రదీప్ పాల్గొన్నారు.

## ఉరుకొండ మండలంలో డప్పుల దరువుతో రాస్తారోకో....
### నిరసనలు 5వ రోజు కొనసాగింపు..



జడ్చర్ల/**ఆకాంక్ష జనవరి 14 :**జడ్చర్ల లోని ఉరుకొండ మండలంలో తీవ్రమైన నిరసన కార్యక్రమాలు జరిగింది. నాగర్ కర్నూలు జిల్లా ఓబీసీ అధ్యక్షులు వాగుల్దాస్ నిరంజన్ గౌడ్ ఆధ్వర్యంలో మండలంలో నిరసనలు 5వ రోజు కొనసాగించగా, కల్వకుర్తి రెవెన్యూ డివిజన్లో రాస్తారోకో కార్యక్రమం చేపట్టారు. ఈ సందర్భంగా కోదాడ జడ్చర్ల, హైవే రోడ్డుపక్కల ఉరుకొండ మండల జేఏసీ నాయకులు రిలే నిరాహార దీక్షలు నిర్వహించి, తమ ఆకాంక్షలు ప్రతిపాదించారు. కార్యక్రమంలో డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ కళాభవన్ చైర్మన్ పరిరక్షణ సమితి సింగిరెడ్డి పరమేశ్వర్ సంఘీభావం ప్రకటించారు. బహుజన శోభాయాత్ర ఉమ్మడి జిల్లా అధ్యక్షులు పాతూరు రమేష్, రంగారెడ్డి జిల్లా ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు అశోక్, ఉరుకొండ మండల భాజపా సీనియర్ నాయకులు తాడెం చిన్న వంటి నాయకులు పాల్గొన్నారు. కల్వకుర్తి జేఏసీ నాయకులు అయిలలు సదానంద గౌడ్, ఉరుకొండ మండల జడ్చర్ల జిల్లా అధ్యక్షులు ఆలకుంట వెంకటేష్, సమితి ఎమ్మార్పీఎస్ అధ్యక్షులు రాధాకృష్ణ బి. నరేందర్ గౌడ్, మాదారం బుడుమజ్జంగయ్య, వెంకటేష్ ముచ్చర్లపల్లి, అండేకర్ పవన్ కళ్యాణ్, డాన్ శివ ఉర్కొండ, అర్జునయ్య మధు షబ్బీర్, భాజపా సీనియర్ నాయకులు, కల్వకుర్తి టిఆర్ఎస్ నాయకులు నేరేడు మల్లేష్, శ్యాంసుందర్ రెడ్డి, అరవింద్ గౌడ్, ఓర్సు శివ పాల్గొని సంఘీభావం ప్రకటించారు.ఈ కార్యక్రమంలో డప్పు కళాకారులు రాములు, ఆంజనేయులు ఉరుకొండ పేట, బండారి శివుడు, రాజు నారం రెడ్డి, ఉరుకొండ మండల యువకులు, నాయకులు చురుకుగా పాల్గొని డప్పుల దరువుతో రాస్తారోకో చేసిన సంఘటనలు సంచలనం సృష్టించాయి.ఈ విధంగా ఉరుకొండ మండలంలో నిరసన కార్యక్రమాలు 5వ రోజు కూడా శాంతియుతంగా, సంఘీభావంతో కొనసాగుతున్నాయి, స్థానిక ప్రజల్లో కార్యకలాపాలపై గాఢమైన ఆసక్తి, భాగస్వామ్యం కనిపించిందని అధికారులు తెలిపారు.

## జాతీయస్థాయి విలువిద్య
## పోటీలకు కేజీవి బీ విద్యార్థిని శ్రావణి ఎంపిక...





రామగిరి/**ఆకాంక్ష జనవరి 14 :**రామగిరి మండలంలోని కేజీవి బీ ప్రథమ సంవత్సరం విద్యార్థిని శ్రావణి ఈనెల 14 నుండి 18 వరకు మణిపూర్ రాష్ట్రంలో నిర్వహించనున్న జాతీయస్థాయి విలువిద్య పోటీలకు ఎంపికయ్యారు . రాష్ట్రస్థాయిలో ఉత్తమ ప్రతిభను కనబరిచిన శ్రావణి, తన అద్భుత ప్రదర్శన కారణంగా జాతీయస్థాయిలో పోటీలు అందుకోవడం గౌరవకరమైన ఘటనా. ఆర్చరీ కోచ్ రేగళ్ల రవి మాట్లాడుతూ, శ్రావణి యొక్క కృషి, నిరంతర సాధనకు అభినందనలు తెలిపారు.కేజీ బీ పిటి మరియు ప్రిన్సిపల్ కూడా శ్రావణిని అభినందిస్తూ, ఆమె భవిష్యత్తులో మరిన్ని ఘన విజయాలను సాధించాలి అని ఆకాంక్షించారు. జాతీయ స్థాయి పోటీలలో శ్రావణి చూపించే ప్రదర్శనకు రామగిరి మండలం వాసులు కాంక్షలు తెలిపారు.

Printed, Published and Owned by PENAGONDA SATHISH,Printed at BUILDING NO: 1-17-18, SVN COLONY, SUNDAY PRINTING PRESS,Editor: PENAGONDA SATHISH,: H NO : 8-4-458, RAM NAGAR, GODAVARIKHANI, PEDDAPALLI, TELANGANA - 505209. RNI.No.TGTEL/25/A1964,Cell : 8333818121,Email: akankshanewsdaily@gmail.com